VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17. సంచిక 200] విజయవాడ 31—10—1967 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషను రేటు అక్టోబరు నెలలో మాత్రమే

	రెండు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికి	రు. [illegible]	...	రు. 45.[illegible]
6 నెలలకు	రు. 21.00	...	రు. [illegible].00
3 నెలలకు	రు. 11.00	...	రు. 1[illegible].00

ద. వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వానికి సహాయంగా థాయి ముష్కరులు

బాంకాక్, అక్టోబరు 30

దక్షిణవియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వానికి సహాయంగా థాయిలాండ్ ప్రభుత్వం 10,000 మంది ముష్కర సైనికులను పంపడానికి నిర్ణయించినట్లు థాయి ప్రధాని నేడు తెలియజేశారు.

సింగరేణి గని కార్మికోద్యమ విచ్ఛిత్తికి శ్రీ వేదుల యత్నం

విచ్ఛిన్నకుల కుట్రలను భగ్నం చేస్తూ కార్మికులు సమ్మె పోరాటాన్ని జయప్రదంగా కొనసాగిస్తున్నట్లు వార్త

హైదరాబాద్, అక్టోబరు 30

కేంద్రప్రభుత్వం సింగరేణి గనికార్మిక వివాదాన్ని ట్రిబ్యునల్ తీర్పునకు నివేదించిందన్న వార్తను అవకాశంగా తీసుకొని, గని కార్మికుల ఐక్యకార్యాచరణను విచ్ఛిన్నంచేసే నీచప్రయత్నంలో భాగంగా ఐ. ఎన్. టి. యు సి నాయకుడు శ్రీ వేదుల జగన్నాథరావు చేసిన ప్రకటన, కార్మికుల నెవరినీ తప్పుదారిన పట్టించ లేకపోయిందని, సింగరేణి గని కార్మికులంతా తమ కోర్కెలు సాధించబడేంతవరకు సమ్మె పోరాటాన్ని కొనసాగించాలనే దృఢతర దీక్షాసంకల్పులై వున్నారని తెలియవస్తున్నది.

సింగరేణి గని కార్మిక సమ్మె నేడు 0వ రోజున జయప్రదంగా అన్ని ప్రాంతాలలోనూ కొనసాగుతున్నది.

సింగరేణి గని కార్మిక సమ్మె సంయుక్త కార్యాచరణ సంఘంలో భాగస్వామియైన తాండూరుగని కార్మిక యూనియన్ కూడా సమ్మెలో పాల్గొంటూనే వున్నదని, ఆ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్ నాగయ్యారెడ్డి నేటి సాయంత్రం జరగనున్న సంయుక్త కార్యాచరణ సంఘ సమావేశానికి హాజరయ్యేందుకు కొత్తగూడెం వచ్చినట్లు తెలియవచ్చింది.

సింగరేణిగని కార్మిక వివాదాన్ని ట్రిబ్యునల్‌కు కేంద్ర ప్రభుత్వం పంపినట్లు వార్తలైతే వచ్చాయిగాని, ఆ మేరకు తమకు ఎలాంటి వర్తమానం అధికారయుతంగా రాలేదని సంయుక్త కార్యాచరణ కమిటీ తెల్పింది.

తమకుతామే నాయకులమని చెప్పుకుంటూ కార్మిక ఐక్యతను విచ్ఛిన్నంచేయ తలపెటిన ప్రబుద్ధుల కుతంత్రాలను భగ్నం చేసి న్యాయసమ్మతమైన సమ్మెపోరాటంలో దృఢదీక్షతో పాల్గొంటూ, కార్మిక ఐక్యతను సంరక్షిస్తున్న కార్మికులను సంయుక్త కార్యాచరణ సంఘం అభినందించింది.

జబల్పూర్ పబగం

తొలి వార్తలు

వివాదం అడ్జూడికేషన్‌కు నివేదన

కేంద్ర ప్రభుత్వ చర్య

హైదరాబాద్ అక్టోబరు 29

సింగరేణి గని కార్మిక వివాదాన్ని మధ్యవర్తితీర్పుకొరకు గాను భారత ప్రభుత్వం నేడు పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు పంపినట్లు నేడిక్కడకు అధికారయుతంగా సమాచారం అందింది.

పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం సమ్మె చట్టవ్యతిరేక మవుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

వేతన సంఘం సిఫారసులను అమలు జరపకుండా యాజమాన్యం ప్రదర్శిస్తున్న మొండివైఖరికి నిరసనగా 40 వేలమంది సింగరేణి గని కార్మికులు అక్టోబరు 20 నుండి సమ్మె చేస్తున్న విషయం పాఠకులకు విదితమే.

ఐ. ఎన్. టి. యు సి. సమ్మె విరమించినట్లు పి. టి. ఐ. కథనం

సమ్మె చట్టవ్యతిరేకమని ప్రకటించడాన్ని పురస్కరించుకొని తాము సమ్మె కొనసాగించబోమని ఐ. యన్. టి యు సి నాయకులు ప్రకటించినట్లు పి టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు. ఈ విషయాన్ని తాండూర్ బొగ్గుగని కార్మిక యూనియన్ అధ్యక్షులు శ్రీ నాగయ్యారెడ్డి ఐ. యన్. టి యు సి. నాయకుడు శ్రీ వేదుల జగన్నాథరావుకు తెలిపినట్లు భావించబడుతున్నది.

ఐ. ఎ. టి. యు సి. నిర్ణయం యేమైనా సమ్మె విరమించాలన్న ఐ. యన్. టి యు సి. నిర్ణయమే తుదినిర్ణయం" అని జగన్నాథరావు పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

కొత్తగూడెంలో 144వ సెక్షన్

శ్రీ వేదుల జగన్నాథరావు వైఖరిపై ఎ.పి.టి.యు.సి. కార్యదర్శి విమర్శ

హైదరాబాద్ అక్టోబరు 30

వేజ్‌బోర్డు నిర్ణయాల అమలుకోసం సమ్మె ప్రారంభించిన సింగరేణి గనుల కార్మికులు, మొక్కవోని ధైర్యంతో, తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ యస్ సత్యనారాయణరెడ్డి నేడిక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

సమ్మె చేస్తున్న కార్మికులు ప్రదర్శనలు జరపకుండా, పోలీసు అధికారులు కొత్తగూడెంలో 144వ సెక్షన్ విధించారని తెలిపారు.

తాండూరు గనికార్మికులు సమ్మె విరమించి నేటినుండి పనిలో చేరుతున్నారంటూ కార్మిక వర్గపోరాటలకు ద్రోహంచేయటం వృత్తిగాగల శ్రీ వేదుల జగన్నాథరావు విడుదల చేసిన పత్రికా ప్రకటనను గురించి రెడ్డి ప్రస్తావించి, గని కార్మికులతో ఎటువంటి సంబంధంలేని [illegible] జగన్నాథరావు, గత ఎది రోజులుగా ఎక్కడ వున్నారో తెలియనివ్యక్తి అకస్మాత్తుగా ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేయటంపట్ల నిరసన వ్యక్తంచేశారు.

పాలకవర్గానికి వెట్టి చేయటానికి అలవాటు పడ్డ వారినుండి ఇటువంటి ప్రకటన గాక ఏరోరకమయిన ప్రకటన ఎలా వస్తుందని అన్నారు. తాండూరు కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారని తెలిపారు.

కార్మికవర్గ విద్రోహులను ఖండించి, సింగరేణి గని కార్మికులంతా సమ్మెను కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు.

వివాదాన్ని ఎడ్జుడికేషన్ నిమిత్తం పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు పంపేటట్లు సమిష్టి కార్యాచరణ కమిటీకి ఎటువంటి వర్తమానం రాలేదని చెప్పారు.

నేను నిన్న కేంద్రప్రభుత్వ చీఫ్ లేబర్ కమిషనర్‌ను కలుసుకున్నాను. (నిన్న ఆయన హైదరాబాదులో వున్నారు) ప్రాంతీయ లేబర్ కమిషనర్‌తో మాట్లాడాను. ఎడ్జుడికేషన్ విషయమై తమకే సమాచారం రాలేదని వారు చెప్పారు" అని శ్రీరెడ్డి ప్రకటించారు.

[illegible] కొత్తగూడెంలో సమావేశమైన సమిష్టి కార్యాచరణ సమితి కూడా ఈ విషయమై తమకు ఎటువంటి వర్తమానం రాలేదని తెలిపింది.

సమ్మెను కొనసాగించాలని సమిష్టి కార్యాచరణ [illegible] కార్యాచరణ సమితి సభ్యులందరు [illegible] (ఎ.ఎస్.టి. యుసి నాయకులు నాగయ్యరెడ్డితో సహా) కార్యాచరణ సమితి సమావేశానికి హాజరయ్యారని [illegible]

నవంబరు 4 నుండి 6 వ తేదీ వరకు సింగరేణి గని కార్మికులందరూ [illegible] [illegible] కొనసాగుతుందని [illegible]

నవంబరు [illegible] [illegible]

(మిగతా 6వ పేజీలో)

వాతావరణం

కోస్తా జిల్లాల్లో జల్లులు పడే సూచన

[illegible], అక్టోబరు 30

నవంబరు 1వ తేది ఉదయంలోగా కోస్తా ఆంధ్ర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలోనూ, రాయలసీమలోనూ చెదురుమదురుగా జల్లులు పడే అవకాశాలున్నాయి. తెలంగాణాలో వాతావరణం పొడిగా వుంటుంది.

పంజాబ్‌లో పంటల భీమా

న్యూఢిల్లీ అక్టోబరు 30

ప్రయోగాత్మకంగా పంజాబ్‌లో పంటల భీమా కార్యక్రమాన్ని దశలవారీగా అమలుజరపటానికి ప్రభుత్వం పథకాన్ని రూపొందించింది.

మొదట 6 కేంద్రాలలో ఈ పథకాన్ని అమలు జరుపుతారు. తర్వాత 9 కేంద్రాల్లో, ఆ తర్వాత 12 కేంద్రాల్లో అమలు జరుపుతారు. ఒకొక్క కేంద్రం సమారమిడెంచాయితి సమితి ప్రాంత్రం అంత వుంటుంది

గమనిక

దీపావళి ప్రత్యేక సంచిక

1-11-67 బుధవారం 'విశాలాంధ్ర' ప్రత్యేక సంచిక దినపత్రికతో సహా 12 పేజీలకు తక్కువ గాకుండా వెలువడు తుంది వెల 20 పై మాత్రమే

పాఠకులు, ఏజెంట్లు గమనించ గోర్తాము

మేనేజరు,
విశాలాంధ్ర.

కార్మిక సంఘాల విచ్ఛిత్తికి మార్క్సిస్టుపార్టీ ఆదేశాలు

ఈ వరకే జారీచేయబడినట్లు శ్రీ సుందరయ్య వెల్లడి

ఎ. ఐ. టి. యు. సి. లో తమకు బలం లేనిమాట నిజమేనని ఒప్పుకోలు

కాలికట్, అక్టోబరు 29

అధిక బలమున్నచోట్ల పోటీ కార్మిక సంఘాలను ఏర్పాటుచేసి, ఎ. ఐ. టి యు సి. ని విచ్ఛిన్నం చేయవలసిందిగా తమపార్టీ ఇదివరకే పార్టీ కార్యకర్తలకు ఆదేశాలు పంపిందని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెల్లడించారు.

ఎ. ఐ. టి. యు. సి. లో కమ్యూనిస్టుపార్టీకి బలం ఎక్కువగావున్న దృష్ట్యా, ఎ. ఐ. టి. యు సి. ని చీల్చి పోటీ కార్మిక సంఘాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పుడు కాలికట్‌లో సమావేశమౌతున్న మార్క్సిస్టు పార్టీ కేంద్ర కమిటీ, అధికార పూర్వకంగా ఆదేశాలు జారీ చేయనున్నట్లు మార్క్సిస్టుపార్టీ అగ్రనాయకుల మాటలను బట్టితెలియవచ్చింది

ఎ. ఐ. టి. యు. సి తో పాటు కిసాన్ సభను కూడా చీల్చివేయాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించుకుంటున్నట్లు కాలికట్‌నుండి వచ్చిన వార్త తెల్పుతున్నది

ఎ.ఐ.టి యు సికి అనుబంధింపబడివున్న కార్మిక సంఘలలో, కమ్యూనిస్టుపార్టీ తమకు బలంలేనిచోట పోటీసంఘాలను ఏర్పాటుచేస్తున్నదని ఎ.ఐ.టి.యు.సి నాయకత్వంలోగల గణపతి [illegible] [illegible] కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుతం అనుబంధ కార్మికసంఘాలను కొన్నింటిని రద్దు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్‌లలోనూ, చివరకు కేరళలో కూడా ఈ పని చేశారని ఆయన ఆరోపించారు

ఏదేమైనప్పటికీ ప్రస్తుత సభ్యత్వ ప్రాతిపదికపై ఎ ఐ. టి యు సి. లో కమ్యూనిస్టుపార్టీకే ఎక్కువబలం ఉన్నదని శ్రీ సుందరయ్య పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ అంగీకరించారు

కిసాన్‌సభలో తమకు మెజారిటీ లేదని చెబుతూ కమ్యూనిస్టుపార్టీకి చెందిన కిసాన్ నాయకులు చూపించే సభ్యత్వాన్ని తాము అంగీకరించబోమని ఆయన అన్నారు.

సోవియట్ విప్లవ వార్షికోత్సవానికి భారత ప్రధాని

బొంబాయి, అక్టోబరు 30

సోవియట్ యూనియన్ 50వ విప్లవ వార్షికోత్సవాలలో పాల్గొనేందుకై సోవియట్ ప్రధాని కోసిగిన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాస్కో వెళ్ళనున్నారు ఆమె మాస్కోలో నవంబరు 6 నుండి 8వ తేదీ వరకు ఉంటారు.

ఆంధ్రలో వినోబ మహా కేంద్రాలు

హైదరాబాద్, అక్టోబరు 30

అంతర్జాతీయ వినోబ యాత్రికు [illegible] ఆంధ్రదేశంలో వినోబ [illegible] కేంద్రాల అభివృద్ధికి జరుగుతున్న [illegible]

[illegible]

సింహాచల ప్రభుత్వానికి ముప్పు

[illegible], అక్టోబరు 29

[illegible]

భారత - రష్యా

సాంస్కృతిక సంఘం ఆధ్వర్యాన గోష్ఠి

విజయవాడలో నవంబరు 1న ఏర్పాటు

విజయవాడ, అక్టోబరు 30

సోవియట్ యూనియన్ 50వ అక్టోబరు సోషలిస్టు విప్లవ వార్షికోత్సవ సందర్భంలో విజయవాడలో "[illegible]" జరుగుతుంది

సోవియట్ రష్యా సాహిత్యం, భారతీయ సాహిత్యంపై దాని ప్రభావం" అనేఅంశంపై జరిగే గోష్ఠిలో శ్రీయుతులు నార్ల వెంకటేశ్వరరావు, తుమ్మల వెంకటరామయ్య, మహీధర రామమోహనరావు వాళ్ళకుపుప్రసాదరావు ప్రభృతులు పాల్గొంటారు.

మాంటిస్సోరి స్కూలులో 1వ తేదీ ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

అమెరికన్‌కు నోబుల్ బహుమతి

స్టాక్‌హోమ్ అక్టోబరు 30

కార్నెల్ యూనివర్సిటీకి (న్యూయార్క్) చెందిన ప్రొఫెసర్ హన్స్ ఎ బితేకి స్వీడన్ శాస్త్రీయ వ్యవహారాల అకాడమీ 1967 సంవత్సరం భౌతిక శాస్త్రం నోబుల్ బహుమతిని యిచ్చింది

కార్మిక శాఖ పేరు మార్పు

'శ్రామిక శాఖగా' వ్యవహరించాలట!

హైదరాబాద్, అక్టోబరు 30

రాష్ట్ర కార్మికశాఖ, ప్రజా సంబంధాల శాఖల పేర్లను మార్చుతున్నట్లు సమాచారశాఖ మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

కార్మిక శాఖను "శ్రామికశాఖగా" ఇక పిలుస్తారని ప్రజా సంబంధాలశాఖను "జన సంబంధ శాఖ" గా వ్యవహరించుతారని అన్నారు.

మిగతాశాఖల పేర్లమార్పు విషయమై పరిశీలన జరుగుతున్నదని అన్నారు.

తనను యికమీదట "జనసంబంధ శ్రామిక మంత్రిగా" పిలవాల్సి వుంటుందని చెప్పారు.

సమాచార, ప్రజా సంబంధాల శాఖలో వున్న "డైరక్టర్" వగైరా ఉద్యోగాల పేర్లలో కూడా నవంబరు 1 నుండి మార్పు వస్తాయన్నారు. ఇకమీదట డైరక్టరును సంచాలకుడని, జాయింట్ డైరక్టరును సంయుక్త సంచాలకుడని వ్యవహరిస్తారని అన్నారు.

రు. 12 లక్షల ఖాదీ వస్త్రాల అమ్మకం

విజయవాడ అక్టోబరు 30

ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ వద్ద దిల్వానికి వున్న వాటిలో 12 లక్షల విలువగల వస్త్రాలను అక్టోబరు 29వ తేదీ లోగా 20 శాతం సబ్సిడీ ప్రాతిపదికపై అమ్మినట్లు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

ప్రణాళికా సంఘంతో వచ్చే నెలలో రాష్ట్ర ప్రభుత్వ చర్చలు

హైదరాబాద్, అక్టోబరు 30

1968-69 సంవత్సర ప్రణాళికా పథకాల గురించి ప్రణాళికా సంఘంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వచ్చే నెలలో చర్చలు జరపనున్నారని ఇక్కడ అధికారవర్గాలు తెలిపినవి.

పశ్చిమాసియా సమస్య

భారత్ ప్రతిపాదనపట్ల ఈజిప్టు సుముఖత

ఐరాసలోని తమ ప్రతినిధికి వర్తమానం: అమెరికా వైఖరికి అల్ అహ్రాం నిరసన

కైరో, అక్టోబరు 30

పశ్చిమాసియా సంక్షోభ పరిష్కారానికి భద్రతాసంఘంలో భారతదేశం చేసిన ప్రతిపాదన (సవరించిన రూపంలో)కు ఈజిప్టు సమ్మతిని తెలియజేయవలసినదిగా, కైరో ప్రభుత్వం ఐరాసలోని తమ ప్రతినిధికి వర్తమానం పంపింది.

ఈ ప్రతిపాదన మించి ఈజిప్టు యింకా కిందికి దిగేప్రసక్తి లేదని స్పష్టం చేసింది.

కైరో వైఖరిని ఈజిప్టు విదేశాంగశాఖ ఉప విదేశాంగ మంత్రి [illegible] ఈ రోజు తెలియజేశారు.

(ఇందుకు సంబంధించిన తొలి వార్త చివరపేజీలో చూడండి)

[illegible] ప్రతిపాదనకు [illegible] ఈజిప్టు సమ్మతించవచ్చని కైరోలోని విదేశీ పరిశీలకులు భావిస్తున్నారు

పశ్చిమాసియా సమస్య పరిష్కారం గాకుండా అమెరికా అవరోధం కల్గిస్తున్నదని అరబ్ పత్రికలు విమర్శించుతున్నాయి. తిరిగి పశ్చిమాసియాలో యుద్ధ ప్రజ్వలన తప్పదని హెచ్చరించుతున్నాయి.

భద్రతా సంఘంలో జరుగుతున్న చర్చలను గురించి అల్ అహ్రాం ఈరోజు వ్యాఖ్యానం చేస్తూ ఇంకా ఈ ప్రతిపాదనపై అమెరికా ఉద్దేశమేమిటో స్పష్టం గావలని వుందని పేర్కొన్నది. ఈ ప్రతిపాదనపై ఈ రోజు భద్రతా సంఘం సభ్యదేశాల మధ్య జరిగే చర్చలు కీలకమైనవని ఈ పత్రిక పేర్కొన్నది.

భారత ప్రతిపాదన ప్రకారం జూన్ పూర్వపు స్థానాలకు ఇజ్రాయిల్ సైన్యాలు వైదొలగాలి. పశ్చిమాసియాలోని పరస్పరం ఒకరి రాజకీయ స్వాతంత్ర్యాన్ని మరొకరు గౌరవించాలి.

పరాయి దేశ సైన్యాల ఉపసంహరణకు,

సమగ్రతకు ఏవిధ భంగం కల్గించరాదు.

భద్రతా సంఘం ముందున్న వివిధ ప్రతిపాదనలపట్ల ఈజిప్టు ప్రభుత్వం తన వైఖరిని వివరిస్తూ బ్రిటన్ విదేశాంగమంత్రి జార్జిబ్రౌన్‌కు నిన్న సందేశం పంపింది.

కెనడా రాయబార కార్యాలయం ద్వారా ఈ పత్రం అందచేయబడింది.

అమెరికా ఇప్పుడు నాల్గు అంశాలపై పట్టుబడుతున్నది. అవి యివి.

1. జూన్ యుద్ధంలో ఆక్రమించుకున్న భూభాగం నుంచి ఇజ్రాయిల్ వైదొలగకుండా అక్కడే వుంటుంది.

2. ఇజ్రాయిల్‌ను అరబ్ దేశాలు గుర్తించాలి. (ఖార్తూమ్ శిఖరాగ్ర సభలో అరబ్ రాజ్యాలు ఈ భావనను తిరస్కరించాయి)

3. సూయజ్ కాలువగుండా ఇజ్రాయిల్ నౌకల రాకపోకలకు ఎట్టి అవరోధం వుండరాదు.

(పాలస్తీనా సమస్యతో ముడిపడి వున్న సమస్య గనుక, పాలస్తీనా సమస్య పరిష్కారం కానిదే సూయజ్ కాలువగుండా ఇజ్రాయిల్ నౌకల ప్రయాణానికి ఈజిప్టు అంగీకరించదు.)

4. ఉథాంట్ తరఫున పశ్చిమాసియాకు వచ్చే వకీలు అరబ్-ఇజ్రాయిల్ వివాదంలో మధ్యవర్తిగా వ్యవహరించాలి.

అమెరికా అవలంబించుతున్న ఈవైఖరిని ఏ విధమైన పరిస్థితిలోనూ సమ్మతించవని అల్ అహ్రాం వ్రాసింది.

పద్మావతి
(పద్మశ్రీ భానుమతి)

నేను కాన్వెంటు గొప్ప కాలేజీలో చదివాను. చిన్నప్పటినుంచీ నాకు జీవితం అందంగా ఆనందంగా గడపాలని కోరిక... నా తండ్రి నన్ను ఒక ఉత్తమునికిచ్చి వివాహం చేశారు. కాని ఆయనకు నేను రెండో భార్యను. నాభర్త ముసలివ్యాడు. కాలేజి ప్రొఫెసరు. ఆయనకు కాలేజీ వదలితే లైబ్రరీ. లైబ్రరీ వదలితే కాలేజి తప్ప మరో గొడవలేదు. నాకు భర్తతోకూడా క్లబ్బులకు, డిన్నర్లకు పోవాలనివుండేది ఆయన రాకపోవడంవల్ల నిరాశ చెందాను. నా కలలు, నా ఆశలు నా సంతృప్తి చిత్రరూపమైనా చూడగలిగినది అనుకున్నదా జీవితం, అభివృద్ధి పొందని ఆమెను నేను పెద్దయింటి అబ్బాయికిచ్చి పెళ్ళిచేశా. ఎ. రమేష్ అనే ఓ జడ్జి కొడుకుతో చిత్రను స్వేచ్ఛగా తిరగనిచ్చాను. చివరకు నా బిడ్డను అతను మోసంచేశాడు. నా బిడ్డ బ్రతుకే నాశనంచేశాను మెరిసేదంతా బంగారమనుకొంటే అవుదా జీవితం ఆదర్శం వంటిది.

3—11—67 న [illegible]

వాసూ స్టూడియోస్ వారి

పుణ్యవతి

దర్శకత్వం: దాదా మిరాసీ

[illegible]

పద్మావతి

మహారాష్ట్రలో కాంగ్రెసు ప్రభుత్వస్వస్తికి నిర్ణయం

50 మంది ప్రతిపక్ష నాయకులచే కనీస కార్యక్రమం ఆమోదం

గుల్బర్గా, అక్టోబరు 30

మహారాష్ట్రలోని గుల్బర్గా, రాయచూరు, బీదరులకు చెందిన భిన్న సిద్ధాంతాలకు, రాజకీయ దృక్పథాలకు చెందిన సుమారు 50 మంది ప్రతిపక్ష నాయకులు, శాసనసభ్యులు నిన్న ఇక్కడ సమావేశమయారు. వారంతా కనీస కార్యక్రమంపై ఐక్యమై కాంగ్రెసును అధికారంనుండి కూల్చివేయాలని నిర్ణయించారు.

1969 జనవరి ఆఖరు వారంలో హైదరాబాద్ - కర్నాటక కాంగ్రెసేతర రాజకీయ మహాసభను గుల్బర్గాలో జరపాలని వారు ఏకగ్రీవంగా నిర్ణయించారు.

తుర్క్‌మెన్ ప్రతినిధివర్గం మద్రాసు రాక

ఇస్కస్ మహాసభలో పాల్గొనే నిమిత్తం

మద్రాసు అక్టోబరు 29

తమిళనాడు భారత సోవియట్ సాంస్కృతిక సంఘం ద్వితీయ మహాసభలో పాల్గొనే అవకాశం లభించినందుకు తమ కెంతో ఆనందంగా ఉందని తుర్క్‌మెనియా ప్రతినిధి వర్గ నాయకుడు ప్రొఫెసర్ ఇక్బొనయేవ్ మద్రాసులోని సోవియట్ సాంస్కృతిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ మహాసభలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానమంపిన తమిళనాడు ఇస్కస్‌కు తన హృదయపూర్వక అభినందనలు తెలిపారాయన.

తమిళనాడు భారత సోవియట్ సాంస్కృతిక సంఘ ద్వితీయ మహాసభ సందర్భంగా సోవియట్ భారత సాంస్కృతిక సంబంధాల సంఘం తుర్క్‌మెన్ శాఖ పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఇద్దరితో కూడిన ఒక తుర్క్‌మెన్ ప్రతినిధి వర్గం ఈనెల 25వ తేదీన మద్రాసు చేరుకున్నది.

తుర్క్‌మేనియన్ రిపబ్లిక్ పార్లమెంటు సభ్యులు ప్రొఫెసర్ ఇక్బొనయేవ్ ఈ ప్రతినిధివర్గం నాయకుడు. సోవియట్ భారత సాంస్కృతిక సంబంధాల సంఘం తుర్క్‌మెన్ శాఖ కార్యదర్శి యం. బైగల్డియేవ్ ఈ ప్రతినిధివర్గ సభ్యులు.

అంతకుముందు ప్రతినిధి వర్గాన్ని పత్రికా ప్రతినిధులకు పరిచయం చేస్తూ మద్రాసులోని సోవియట్ సాంస్కృతిక శాఖ కార్యాలయాధిపతి రొమాష్కిన్ ప్రతినిధివర్గం ఆగమన సందర్భాన్ని వివరించారు.

మద్రాసు తుర్క్‌మేనియా రిపబ్లిక్‌ల మధ్య ప్రతినిధివర్గాల మార్పిడివల్ల సాంస్కృతిక సంబంధాలు అభివృద్ధి కాగలవని వాటిని ఇంకా పటిష్టమొనర్చేందుకు తమిళనాడు ఇస్కస్‌కూడా తగిన చేయూత నివ్వటానికి ముందుకు రాగలదని ఆయన ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

విప్లవానంతరం తుర్క్‌మేనియా అభివృద్ధి

తరువాత ప్రొఫెసర్ ఖోదయేవ్ ప్రసంగిస్తూ విప్లవానికి పూర్వం తుర్క్‌మేనియా రిపబ్లిక్ చాలవెనుకబడిన ప్రాంతం ప్రజలకు పౌరహక్కులు లేకపోగా బానిసలుగా ఎంచబడేవారు. వెయ్యమందికి 7 గురు మాత్రమే విద్యావంతులుండేవారు. అని తెలిపారు.

1913 లో తుర్క్‌మెన్‌లో 58 పాఠశాలలు మాత్రమే వుండేవి. వాటిలో 6 వేల మంది మాత్రమే విద్యార్థుల కవకాశం ఉండేది. కాని అక్టోబరు సోషలిస్టు విప్లవానంతరం 1650 పాఠశాలలు వెలిశాయి. 50 వేలమంది విద్యార్థులకు ఇప్పుడు విద్యావకాశాలున్నాయి. స్త్రీ పురుషులకు సమాన హక్కులు లభించాయని తెలిపారు.

కాకినాడ తాలూకా కూలిదండు సన్నాహాలు

పలుచోట్ల బహిరంగసభలు సంతకాల సేకరణ

కాకినాడ, అక్టోబరు 30

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకాలో డిసెంబరు నెలలో శాసనసభకు బయలేరే కూలిదండు యాత్రకై అక్టోబరు 1 నుండి నాలుగు రోజులపాటు జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ దేవదానం నాయకత్వంక్రింద పలు ప్రాంతాలలో విశేష ప్రచారం సాగింది.

శీడిగ గంగనపల్లి, రామేశ్వరం, అచ్యుతాపురం, గురజనాపల్లి, చొల్లంగి, గొర్రిపూడి తిమ్మాపురం, గొల్లాం గ్రామాలలో అశేష ప్రజానీకం ఉత్సాహంతో ఈ ప్రచారంలో పాల్గొన్నారు. రామేశ్వరం, గంగనపల్లి, చొల్లంగి, గురజనాపల్లి, గొర్రెపూడి, తిమ్మాపురం గ్రామాలలో జరిగిన బహిరంగసభలలో వేలాది వ్యవసాయ కార్మికులు ఉత్సాహంతో పాల్గొన్నారు.

హైదరాబాదుకు సాగే కూలిదండు విషయం, వ్యవసాయ కార్మికుల కూలిరేటు హెచ్చింపును, బంజరుభూములు కౌలుదార్లకు ఎట్లా సాధ్యమో సాధనకై పోరాడే నిమిత్తం సంఘ నిర్మాణం సాగించాలని శ్రీయుతులు దేవదానం, నారాయణం సత్యనారాయణ, డా॥ హుస్సేన్‌లు ఉపన్యసించారు.

ప్రముఖ స్థానిక కమ్యూనిస్టు నాయకుల కృషిమూలంగా ఆయా ఏరియాలలో ఉత్సాహపూరితులైన వందలాది కూలీలు మహజరుపై సంతకాలు చేశారు.

మహజరు పిటీషన్‌పై సంతకాలసేకరణ విరివిగా సాగుతున్నది. గ్రామానికొక్కరు చొప్పున కూలిదండులో పాల్గొనేందుకు నిశ్చయించారు. ఈ తాలూకాలో వ్యవసాయ కార్మికోద్యమం దాదాపుగా మార్క్సిస్టుల చేతులలోనుంచి జారిపోయింది.

దాసరి హుస్సేన్ నాయకత్వంతో సంఘం ఏర్పడి ఈ ఉద్యమాన్ని అన్ని ప్రాంతాలలో విస్తరింపచేసేందుకు కృషి జరుగుతోంది.

ఈ కృషిని చూసి కాంగ్రెసు పార్టీ నాయకులు కూడా కూలిరేట్లు పెంచి ప్రజానీకాన్ని ఆకర్షించ ప్రయత్నాలు చేస్తున్నారు. కాని మార్క్సిస్టులు మాత్రం అంతర్గతసంక్షోభంలో పడి సతమతమౌతూ ఈ ఉద్యమాన్ని ఇంచుమించు విరమించినట్లు తెలుస్తోంది. (వి.వి.)

ప్రధానికి నల్ల జెండాలతో స్వాగతం!

సంపూర్ణ మహారాష్ట్ర సమితి నిర్ణయం

బొంబాయి, అక్టోబరు 29

మహారాష్ట్ర, మైసూర్ రాష్ట్రాల సరిహద్దు సమస్యపై మహాజన్ కమిషన్ నివేదికను వ్యతిరేకంగా రేపు ఇక్కడకు రానున్న ఇందిరాగాంధికి నల్లజెండాలతో స్వాగతం ఇవ్వాలని సంపూర్ణ మహారాష్ట్ర సమితి నిర్ణయించింది.

నివేదిక వెలువడిన తదనంతరం ఆ నివేదిక ప్రతులను అమరవీరుల శిలాఫలకం వద్ద తగులబెడతామని సమితి నాయకుడు శ్రీ అప్పా పాండే తెలియజేశారు.

జనవరిలో ఇక్కడ జరుగబోయే కాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులను అడ్డగిస్తామనికూడా ఆయన తెలియజేశారు.

పరిభ్రమిస్తున్న సోవియట్ అంతరిక్ష నౌక

లండన్, అక్టోబరు 29

ముగ్గురు అంతరిక్ష యాత్రికులకు ప్రయాణం చేయగలిగినంత పెద్ద సోవియట్ అంతరిక్ష నౌక ఒకటి భూమిచుట్టూ పరిభ్రమిస్తున్నదని లండన్ వార్తాపత్రిక 'ఈవినింగ్ స్టాండర్డ్' ఈరోజు ప్రకటించింది

మార్క్సిస్టుపార్టీకి రామచంద్రపురం ముఖ్యసభ్యుని రాజీనామా

విజయవాడ, అక్టోబరు 30

తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా మార్క్సిస్టుపార్టీ సెక్రటేరియట్ సభ్యులు శ్రీ జగతా సుబ్బారావు తాలూకా సెక్రటేరియట్ పదవికి సాధారణ సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ ఈ దిగువ ప్రకటన గావిస్తున్నారు:

"కామ్రేడ్స్, నేను 1946 లో కమ్యూనిస్టుపార్టీలో చేరి శక్తికొలది ప్రజాసేవ నాచరించాను. తదుపరి పార్టీ చీలిపోయిన తర్వాత మార్క్సిస్టుపార్టీలో చేరి ఇంతకాలం పనిచేశాను కాని ఈ తాలూకాలో మార్క్సిస్టుపార్టీ అవకాశవాదుల చేతుల్లో చిక్కుకొని ప్రజా సమస్యలను విస్మరించటంవల్లనూ, నేను చేసిన నిర్మాణయుక్తమైన సూచనలను కనీసం ఆలకించే మాత్రమైనా దూరదృష్టి ఇక్కడి నాయకత్వానికి లేనందువలనను అసంతృప్తిచెంది మార్క్సిస్టు పార్టీలో ఉండి ప్రజాసేవ చేయుటకు వీలుకానందున నేను మార్క్సిస్టుపార్టీ తాలూకా సెక్రటేరియట్ పదవికి, సాధారణ సభ్యత్వానికి రాజీనామా ఇస్తూ ప్రకటన చేయుచున్నాను

నెరవేరని రైల్వేల రవాణా లక్ష్యం

ఆదాయం కూడా గణనీయంగా పడిపోయిందని మంత్రి వెల్లడి

బెంగుళూరు, అక్టోబరు 29

ఈ సంవత్సరం 8½ మిలియన్ల టన్నుల సరుకులను రవాణా చేయాలని లక్ష్యం పెట్టుకున్న రైల్వేలు, లక్ష్యాన్ని సాధించలేవని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ సి. ఎమ్. పునాచా నేడిక్కడ ప్రకటించారు

ఆర్థిక, పారిశ్రామిక రంగంలో ఏర్పడిన మందకొడితనం కారణంగా ఈ సంవత్సరం రైల్వే ఆదాయాలు పడిపోయాయని కూడా శ్రీ పునాచా తెలియజేశారు.

ప్రయాణికుల రవాణా పెరిగిందని, అయితే దీనివల్ల రైల్వేల మొత్తం ఆదాయంలో పెద్దగా మార్పులు రావని శ్రీ పునాచా తెలియజేశారు.

ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి అభినందనలు

హెచ్.ఎం.టి. ఉద్యోగులకు

హైదరాబాద్. అక్టోబరు 30

హైదరాబాదులోని హెచ్. ఎం. టి. ఎంప్లాయీస్ యూనియన్ సహకారసంఘ డైరెక్టర్ల బోర్డు సభ్యులుగా [illegible] సంఘం నిలబెట్టిన అభ్యర్థులను నిన్న జరిగిన ఎన్నికలలో అత్యధిక సంఖ్యాక వోట్లతో గెలిపించినందుకు ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి, హెచ్.ఎం.టి. వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, హెచ్. ఎం. టి ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి హెచ్. ఎం. టి. ఉద్యోగులకు, కార్మికులకు అభినందనలు తెలియజేశారు.

హెచ్. ఎం. టి. కార్మికుల, ఉద్యోగుల సంఘాల తరపున నిలబెట్టిన సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఎ. పి. టి. యు. సి. సంఘానికి తగిన సమాధానం ఇచ్చారనికూడా ఆయన తెలియజేశారు.

శ్రీయుతులు వీర్రాజు గౌరవ కార్యదర్శి అబ్దుల్ యూసుఫ్ ఉపాధ్యక్షుడు, గోవింద్, సి. యస్. కోదండరాం, . వెంకటేశ్వరరావు, మీనారావులను డైరెక్టర్లుగాను ఎన్నుకున్నారు. వీరంతా కార్మికుల, ఉద్యోగుల సంఘాల ప్రతినిధులే.

కేంద్రం రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలలో పూర్తి మార్పు అవసరం

శ్రీ సుందరయ్య ప్రసంగం

కలకత్తా అక్టోబరు 29

కేంద్రం రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలలో పూర్తి మార్పు తీసికొని రావాలని, లేకపోతే కాంగ్రెసేతర ప్రభుత్వాలు ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, కేరళలోని ఐక్యసంఘటన ప్రభుత్వాల మనుగడే దుర్లభమని మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య నేటిరాత్రి ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ అన్నారు.

ఆదాయపు పన్ను, సిస్తు మొదలైన వాటి ద్వారా రాష్ట్రాలనుండి కేంద్రం వసూలయ్యే ధనంలో 75 శాతం మొత్తాలను రాష్ట్రాలకు తిరిగి కేటాయించాలని ఆయన సూచించారు. అప్పుడు మాత్రమే రాష్ట్రాలు ఆర్థిక ఇబ్బందులను అధిగమించగలవని ఆయన అన్నారు.

దేశ రక్షణవ్యయాన్ని తగ్గించాలని ఆయన కోరారు. రక్షణ పేరుతో ప్రతియేటా అధిక మొత్తాల్లో డబ్బును ఖర్చు పెడుతున్నారని ఆయన అన్నారు

స్వార్థపర వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు మాత్రమే సాయుధ బలగాలను కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తున్నదని ఆయన అన్నారు. ప్రజల అభ్యర్థనల అణచివేతకే సాయుధ బలగాలను ఉపయోగిస్తున్నారని ఆయన చెప్పారు.

ప్రభుత్వ ఆర్థిక, ఆహార విధానాలను ఆయన తన ప్రసంగంలో విమర్శించారు.

బహిరంగసభకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది. ఊరేగింపుకు శ్రీయుతులు సుందరయ్య, జ్యోతిబాసు, నంబూద్రిపాద్ ప్రభృతులు నాయకత్వం వహించారు

మార్క్సిస్టులపై ఉగ్రవాదుల 'తీర్పు'

కాలికట్, అక్టోబరు 29

మార్క్సిస్టుపార్టీలోని ఉగ్రవాదులు, నేడిక్కడ మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశ సందర్భంగా 20 పేజీల కరపత్రాన్నొకదానిని విడుదల చేశారు.

వర్తమానయుగపు మార్క్సిజమ్-లెనినిజం- సారాంశమే 'మావో భావనా పరంపర' అని, మార్క్సిజమ్-లెనినిజమే 'మావో భావన పరంపర'గా పరిణతి చెందిందని ఆ కరపత్రంలో వారు పేర్కొన్నారు.

మార్క్సిస్టు పార్టీలోని 'రివిజనిజం' ఆ పార్టీని తీవ్రసంక్షోభంలోకి నెట్టివేసిందని ప్రకటించారు.

ఎదురైన సమావేశంలో మార్క్సిస్టుపార్టీ ఆమోదించిన సిద్ధాంత పత్రానికి సమాధానంగా అంటూ ఉగ్రవాదులు ఈ కరపత్రాన్ని విడుదల చేశారు.

ఆ కరపత్రంలో మార్క్సిస్టులను ఉద్దేశించి ఇలా పేర్కొన్నారు.

"సోవియట్ కమ్యూనిస్టులు పూర్తిగా అప్రతిష్ఠపాలైనందున వారి పక్షాన మీరు బహిరంగంగా చేరలేరు. పైగా దాంగే మురా సోవియట్ పక్షాన ముందరకే చేరి ఆ స్థానాన్ని ఆక్రమించుకొని వున్నది. మీరు చైనా వ్యతిరేకతను బాగా జీర్ణించుకొని వున్నందున చైనా పాతను మీరు అంగీకరించలేరు. మీ ఆట కట్టింది మీరు ఒక ఇరుకుటంలో చిక్కుకున్నారు [illegible] మీ బతుకు బతకలేరు.

భారత విప్లవోద్యమాన్ని ఆసియా - ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల విప్లవోద్యమాల నుండి వేరు పరచి, దానిని విప్లవ తీవ్ర ఘాతుకులచే సర్వ నాశనం చేయించేందుకే 'స్వతంత్ర పంథా' అనే నినాదాన్ని మార్క్సిస్టు పార్టీ ఇచ్చిందని కరపత్రంలో పేర్కొన్నారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, సోషలిజం నిర్మాతలో జనక స్థానాన్ని మార్క్స్, ఏంగెల్స్ లెనిన్, స్టాలిన్ల తర్వాత స్థానాన్ని సంపాదించుకోవాలని తాపత్రయపడుతున్నారని ఆ కరపత్రంలో రాశారు

మార్క్సిస్టు పార్టీ తన్ను [illegible] పార్లమెంటరీ మార్గంలోనే [illegible] నాశనమైపోగలదని ఉగ్రవాదులు తమ కరపత్రంలో జోస్యం చెప్పారు.

రాష్ట్ర మహిళా రచయితల సభ

వరంగల్, అక్టోబరు 21

వరంగల్‌లో నవంబరు 3 నుండి 5 వ తేదీవరకు ఆంధ్రప్రదేశ్ మహిళా రచయితల సదస్సు జరుగుతుంది

ఈ సందర్భంలో శ్రీ కాళోజి నారాయణరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ మహిళా సదస్సునకు ఆహ్వాన సంఘం ఎన్నికలు జరిగాయి.

ఆహ్వాన సంఘం 31 మందితో ఏర్పాటు చేశారు శ్రీమతి వి. శ్యామలాదేవి అధ్యక్షులు; శ్రీమతి కస్తూరిదేవి, శ్రీమతి పి. శ్యామలాదేవి ఉపాధ్యక్షులుగాను, శ్రీమతి కనకరత్నమ్మ కార్యదర్శిగాను, శ్రీమతి రమణమ్మ సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆంధ్ర సారస్వత పరిషత్తునుండి డా. రామానుజరావు శ్రీమతి నాయని కృష్ణకుమారి ఈ సమావేశమునకు హాజరైనారు

అత్యవసర స్థితిపై సమీక్ష వాయిదా

జబల్‌పూర్, అక్టోబరు 29

అత్యవసర పరిస్థితిపై లోగడ భావించినట్లు నవంబరులో కాక, డిసెంబరులో కేంద్ర ప్రభుత్వం సమీక్షించవచ్చునన్నట్లు అధికార పూర్వకంగా తెలుస్తోంది.

ఇందువల్ల షేక్ అబ్దుల్లా విడుదలకు అభ్యంతరం కలగక పోవచ్చునని కూడా భావింపబడుతోంది. నవంబరునెల మధ్యలో అబ్దుల్లా విడుదలచేయబడ నున్నట్లు విశ్వసనీయవర్గాలద్వారా తెలియవస్తోంది.

కాశ్మీరు రాజకీయపక్షాలలో తలదూర్చకుండా అక్కడి మతతత్వ శక్తులను శాంతింపజేయటానికి కొంతకాలంవరకు కాశ్మీరుకు దూరంగావుండి కృషిచెయ్య వలసిందిగా అబ్దుల్లాను సలహా యివ్వగలరని యిక్కడ భావింపబడుతోంది.

వస్సాం, అక్టోబర్ 30

మలేషియా కామన్వెల్తు ప్రతినిధివర్గ నాయకుడు సయ్యద్ అహ్మద్ షహబుద్దీన్ నేడు ఇక్కడ అంతర్జాతీయంగా రబ్బరు ధర పడిపోకుండా చూడాలని కామన్వెల్తు దేశాలను కోరారు.

వియత్నాంలో

అమెరికా స్థావరంపై వియత్‌కాంగ్ పతాక ప్రతిష్ఠాపన

అమెరికన్ సైన్యం గిజగిజ

సైగాన్, అక్టోబరు 29

కాంబోడియా సరిహద్దులకు 75 మైళ్ళ దూరంలో అమెరికా సలహాదారు స్థావరంపై 1200 మంది వియత్నాం విముక్తిదళంకు చెందిన వియత్‌కాంగ్ వీరులు దాడిచేసి చిన్నాభిన్నంచేసి వియత్‌కాంగ్ పతాకాన్ని ప్రతిష్ఠించారు.

అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హెచ్ హంఫ్రీ రాక సందర్భంగా ఆప్రాంతంలో బ్రహ్మాండమైన కట్టుదిట్టాలేర్పరచి అమెరికా అదనపు బలగాలను సంసిద్ధపరచింది. కాని వియత్నాం విముక్తి దళాల వీరోచిత చర్యలను వారే పరంగాను ఆపలేకపోతున్నారు.

ఈ స్థావరానికి చేరువలోనున్న అమెరికా ప్రత్యేక సైనిక దళాల శిబిరంపైనా దక్షిణ వియత్నాం సైనికుల శిక్షణా శిబిరంపైనాకూడా జాతీయ విముక్తిదళాలు కాల్పులు జరిపాయి. ఈ సందర్భంగా ఇద్దరు అమెరికా సైనికులు మరణించారు 10 మంది గాయపడ్డారు. 14 మంది దక్షిణ వియత్నాం సైనికులు మరణించారు. 37 మంది క్షతగాత్రులయ్యారు.

హర్యానా సంయుక్త దళ్ మరో సభ్యుని రాజీనామా

న్యూఢిల్లీ, అక్టోబరు 30

హర్యానా సంయుక్తదళ్‌నుండి శ్రీ గయాలాల్ (పాల్వాల్ శాసనసభ్యుడు) రాజీనామా యిచ్చారు. గయాలాల్ రాజీనామాతో సంయుక్తదళ్ సభ్యుల సంఖ్య 19కి తగ్గిపోయింది.

హర్యానా నాయకుడు [illegible] గయాలాల్ రాజీనామా యిచ్చినట్లు నేడిక్కడ ప్రకటించారు.

వ్యవసాయం పట్ల బ్యాంకులచిన్నచూపు

శ్రీ నాయక్ విమర్శ

జబల్‌పూర్, అక్టోబరు 30

దేశంలోని బ్యాంకులనుండి పారిశ్రామిక వేత్తలు పెద్దపెట్టున రుణాలను పొందుతుండగా వ్యవసాయదారులు అవసరమైన ఆర్థిక సహాయాన్ని బ్యాంకులు ఇవ్వటంలేదని వ్యవసాయ ఉత్పత్తి విషయమై నిన్న ఎ. ఐ. సి. సి. తీర్మానం ప్రతిపాదిస్తూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి విమర్శించారు.

(ఈ వార్తను అందిన మేరకు నిన్న యిచ్చాం సం॥).

ఏ దేశం ఎరువులు అయినప్పటికీ అవి సకాలంలో సరియైన ధరలకు రైతులకు అందాలన్నారు.

పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి ఎంత అవసరమో వ్యవసాయానికి నీరు అంత అవసరం. కేవలం ప్రకృతిపైనే రైతు ఆధారపడటం రైతులకుగాని దేశానికిగాని శ్రేయస్కరం కాదు. సకాలంలో అవసరమైన నీటిని పొందేందుకు రైతులు అవసరమైన సౌకర్యాలను, ఆర్థిక సహాయాన్ని కలుగజేయాలన్నారు.

వ్యవసాయదారులు పండించిన ధాన్యానికి సరియైన ధర ఇవ్వాలని. తక్కువ ధరలకు అమ్మే [illegible] అని అన్నారు. సరసమైన ధర ఇవ్వటమేకాక [illegible] చెప్పారు.

శ్రీ నాయక్ తన ప్రసంగాన్ని ముగిస్తూ వ్యవసాయరంగం మాత్రమే దేశ ప్రతిష్ఠను నిలుపగలదని చెప్పారు.

సూర్యాపేట తాలూకా యువజన సదస్సు

వియత్నాం ప్రజలపట్ల సంఘీభావ ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 31

అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతున్న వియత్నాం ప్రజలపట్ల సంఘీభావాన్ని వ్యక్తం చేస్తూ, సూర్యాపేట తాలూకా యువజన సదస్సు నిన్న తీర్మానించింది.

తాలూకాలోని వివిధ గ్రామాలనుండి, సూర్యాపేట పట్టణంనుండి 100 మందికిపైగా ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

శ్రీ వెంకులు అధ్యక్షతన జరిగిన సదస్సును రాష్ట్ర యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు ప్రారంభిస్తూ యువజన సంఘ నిర్మాణానికి సూర్యాపేట తాలూకా యువజనులు చూపుతున్న శ్రద్ధాసక్తుల్ని కొనియాడారు. యువజన సమాఖ్య లక్ష్యాలను, కార్యక్రమాన్ని గురించి వివరించారు.

రాష్ట్ర సమాఖ్య కార్యదర్శి శ్రీ కే. ప్రతాపరెడ్డి, మాట్లాడుతూ జాతీయ విముక్తి పోరాటంలో యువకుల పాత్రను జ్ఞప్తిచేసి, సమాజంలో నేటికీ వేళ్ళూనివున్న కుల, మత పక్షపాతాలను, సాంఘిక దురాచారాల నిర్మూలనకై పాటుపడటం ప్రస్తుత తరం యువకుల కర్తవ్యమని ఉద్బోధించారు.

శ్రీ వి. ధర్మభిక్షం మాట్లాడుతూ యువకులపై జాతి భవిష్యత్ ఆధారపడివుందని. ఈ వాస్తవాన్ని గుర్తించి జాతి సంక్షేమానికి యువకులు పాటుపడాలని కోరారు.

శ్రీ వెంకులు అధ్యక్షులుగా శ్రీ డి. లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులుగా, శ్రీ వి. బుచ్చిరాములు ప్రధాన కార్యదర్శిగా, శ్రీయుతులు అంజయ్య, యస్. వెంకయ్య కార్యదర్శులుగా శ్రీ వి. నరసయ్య కోశాధికారిగా మరో 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సూర్యాపేటలో క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక థియేటర్‌ను నిర్మించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని, మున్సిపాలిటీని సదస్సు కోరింది.

కొత్తగూడెంలో 144 ఎ సెక్షన్

(1 వ పేజీ తరువాయి)

భావ ప్రదర్శనలు సభలు జరుగుతాయి

నవంబరు 1 నుండి ట్రేడ్‌యూనియన్ నాయకులు కొత్తగూడెం, బెల్లంపల్లి రామగుండం ప్రాంతాలకు వెళ్ళి సమ్మె చేస్తున్న కార్మికులపట్ల తమ సంఘీభావాన్ని తెలిపి వస్తారు.

సార్వత్రిక సమ్మెతోసహా పెద్దఎత్తున సంఘీభావ ఉద్యమం నడిపే విషయమై ఆలోచించటానికి నవంబరు 12న కొత్తగూడెంలో అన్ని కార్మిక సంఘాల సదస్సు జరుగుతుందని ఆయన ప్రకటించారు.

సంఘీభావ ఉద్యమంలో రాష్ట్ర కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొనాలని శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెంలో 144 ఎ సెక్షన్ విధించడం పట్ల తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేస్తూ "ఇది దెబ్బగొట్టే చర్య" అని ఖండించారు. కాంగ్రెసు ప్రభుత్వ దుష్ట చర్యను సర్వులు ఖండించాలని కోరారు.

కొత్తగూడెంకు శ్రీ మఖ్దూం పయనం

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, శాసనమండలి సభ్యులు శ్రీ మఖ్దూం మొహియుద్దీన్, ఈ రోజు రాత్రి కొత్తగూడెం బయలుదేరి వెళుతున్నారు.

ఎ. ఐ. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి హెచ్ యమ్ యస్ నాయకులు శ్రీ యస్. వి. గిరి ప్రభృతులు 2 వ తేదీ ఉదయానికి రామగుండం చేరుకుంటారు. ఆ దేరోజు సాయంత్రం వారు బెల్లంపల్లి వెళ్తారు. 3న కొత్తగూడెం చేరుకుంటారు.

4 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు. ఆ రోజు హైదరాబాద్‌లోని సింగరేణి గనుల కేంద్ర కార్యాలయం ముందు నిరాహారదీక్ష ప్రారంభిస్తారు.

కాశ్మీర్ రాజమాత అంతిమ యాత్ర

జమ్మూ అక్టోబరు 21

నేడు ఇక్కడ రాజమాత శవపూరేగింపులో దాదాపు 50 వేలమందికిపైగా ప్రజలు పాల్గొన్నారు.

శవ దహనం [illegible] నడిచాయి.

రష్యన్ భాష అధ్యయన సంస్థ ఎన్నికలు

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో

హైదరాబాద్ అక్టోబరు 29

1967-68 రష్యన్ భాషా సంస్థ కార్యవర్గ ఎన్నికలు నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్సు కళాశాలలో జరిగాయి

విశ్వవిద్యాలయం రష్యన్ భాషాశాఖ అధిపతి, ప్రొఫెసర్ వి. బుడె ఛైర్మన్‌గాను. శ్రీమతి ఎల్. నెమ్యోనోవా, రష్యన్ శాఖ ప్రొఫెసర్, వైస్ ఛైర్మన్‌గాను, శ్రీ వి. సి. ఖన్నా ప్రధాన సలహాదారుగా ఎన్నికైనారు.

విద్యార్థులలో శ్రీవిజయరామన అధ్యక్షులు. శ్రీ ఇ. రామారెడ్డి ఉపాధ్యక్షులు శ్రీ వి. కె. వి. ప్రసాద్ ప్రధాన కార్యదర్శి, శ్రీహరి సహాయ కార్యదర్శి శ్రీ జి. కిశోర్, కోశాధికారి శ్రీమతి ఎన్మదాసాలేకర్ సహాయ కార్యదర్శి, శ్రీమతి శశిముకిరాజ్ సాంస్కృతిక కార్యదర్శి, శ్రీ సుబ్బారెడ్డి సహాయ సాంస్కృతిక కార్యదర్శి. మహిళా ప్రతినిధిగా శ్రీమతి దుర్గా ఎన్నికైనారు.

ఉత్తరప్రదేశ్ ఎస్.ఎస్.పి. ఛైర్మన్

ముక్కోణపు పోటీలో శ్రీ అర్జున్‌సింగ్ గెల్పు

ఆగ్రా, అక్టోబరు 30

ఉత్తరప్రదేశ్ సంయుక్త సోషలిస్టు పార్టీ ఛైర్మన్‌గా శ్రీ అర్జున్‌సింగ్ బహదూరియా రాత్రి ఎన్నికయినారు.

ముగ్గురి మధ్య జరిగిన పోటీలో ఈయన గెలుపొందారు

శ్రీ అర్జున్‌సింగ్‌కు 410 ఓట్లు రాగా ఈయనతో పోటీచేసిన శ్రీ బ్రిజరాజ్‌సింగ్‌కు 348, శ్రీ కేసరిలాల్ కురేల్‌కు 55 ఓట్లు లభించాయి.

రాష్ట్రపార్టీ కార్యదర్శిగా శ్రీ రామ్‌నరేష్ ఎన్నికయినారు.

ఛైర్మన్‌ను, కార్యదర్శిని, కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్న అనంతరం ఈ రోజు ఉదయంతో మహాసభ ముగిసింది.

శిస్తు రిమిషన్ విషయంలో జనసంఘ్‌తోనూ, రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, పార్టీ నాయకత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని మహాసభ ఆమోదించింది.

కాకినాడలో అగ్నిప్రమాదం

25 ఇండ్లు దగ్ధం : ప్రభుత్వ సహాయానికై విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 21

అక్టోబరు 27వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు కాకినాడ పేరాజుపేటలో అగ్ని ప్రమాదం జరిగి 25 ఇండ్లు కాలిపోయినవి. అందరు శుక్రవారం సంతలో ఉండిపోవటం మూలంగా సామానులన్నీ దగ్ధమై పోయినవి.

ఇవన్నీ పేదలవి వారంతా నిస్సహాయస్థితిలో వున్నారు. పునరావాసం నిమిత్తమై ప్రభుత్వం తగు సహాయం చేయాలని అగ్ని బాధితులు కోరుతున్నారు

కౌన్సిలర్ శ్రీ జయప్రకాష్ తదితరులు అగ్ని బాధితులకు తాత్కాలిక భోజనాది సౌకర్యాలు కల్గింప చేశారు. (వి. వి)

కాకినాడ మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ

కమ్యూనిస్టుల ఎన్నిక

కాకినాడ అక్టోబరు 30

ఇక్కడ జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నికల పోటీలలో శ్రీయుతులు గౌస్ మొహిద్దీన్ [illegible] వీరరాఘవాచారి కస్తూరి సుబ్బారావు డాక్టర్ కె. రామచంద్రరావు, డాక్టరు [illegible], కోటిపల్లి సత్యనారాయణ రావు. జ్యోతుల అప్పారావులు ఎన్నికైనారు. వీరిలో చివరియిద్దరుతప్ప మిగిలినవారంతా కమ్యూనిస్టులచే బలపర్చబడినవారు స్వతంత్రులు.

ఏకైక మార్క్సిస్టు కౌన్సిలరు శ్రీమతి మంగళగిరి చినసోమమ్మ [illegible] కమిటీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు ఓటు చేశారు.

నిజామాబాద్ జిల్లాలోని బోధన్ పేట అగ్ని ప్రమాదం కారణంగా 10 గృహాలు దగ్ధమైనాయి.

'విశాలాంధ్ర' మాసోత్సవం

నవంబరు 10 వ తేదీవరకు పొడిగింపు

నేటికి పెరుగుదల 2645

28, 29, 30 తేదీలలో

ఏజన్సీల ప్రతుల పెంపుదల

జగ్గయ్యపేట	25	అమ్మనబ్రోలు	4
పెడన	5	కడప	20
సిద్దిపేట	20	తాడిపత్రి	14
వినుకొండ	10	వైరా	5
వీరంకి లాకు	4	బందరు	15
విజయనగరం	10	చిలుకూరు	4
ఇబ్రహీంపట్నం	3	అంబాజీపేట	5
[illegible]	20	తాడేపల్లిగూడెం	10
జి. కొండూరు	2	నెల్లూరు	3
విస్సన్నపేట	1	కొజ	11
పెదవడ్లపూడి	5	హుజూర్‌నగర్	4
ప్రొద్దుటూరు	32		232

క్రొత్త ఏజన్సీలు

[illegible] పేట	10	చింతపల్లి	5
బుచ్చిరెడ్డి పాలెం	10	చింతలపాలెం	6
ఎల్లేపల్లి	5		
			36

చందాలు

కృష్ణా	26	కడప	6
గుంటూరు	8	నెల్లూరు	28
కరీంనగర్	2	తూ॥ గోదావరి	3
నల్గొండ	2	ఖమ్మం	1
మెదక్	2	విశాఖపట్నం	1
అనంతపురం	4	విజయవాడ	1
ప. గోదావరి	1	రాష్ట్రేతర ప్రాంతాలు	4
			89

తాడిపత్రి తాలూకాలో 10 చందాలను - అందులో 5 సం॥ చందాలు 5 ఆరు నెలల చందాలు. తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ వెంగమనాయుడు వసూలు చేర్పించి, డబ్బు పంపించారు.

• • •

ఆలేరు (నల్గొండ) లో 15 చందాలు వసూలుచేసి పంపించి 20 ప్రతులతో నూతన ఏజన్సీ ఏర్పాటు చేశారు.

• • •

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా సింగరాయకొండలో 23 వ తేదీన శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి. కూనంనేని రాముడు. శ్రీ బొజ్జా దశరథరెడ్డిగార్లు కలసి ఒక్క పూటలో 22 మంది చందాదార్లను చేర్పించి, కొత్త ఏజన్సీ ఏర్పాటు చేశారు.

• • •

కందుకూరులో యింతవరకు 10 ప్రతులతో ఏజన్సీ ప్రారంభించింది. ప్రస్తుతం 35 ప్రతులను పెంచారు. కామ్రేడ్ దశరథరెడ్డి ప్రత్యేక కృషి వల్ల యీ ఏజన్సీ యింత అభివృద్ధి చెందింది.

• • •

ఉలవపాడు (కందుకూరు తాలూకా) ఏజన్సీకి మరొక 3 చందాలను అదనంగా తెప్పించుకొంటున్నారు.

• • •

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు ఒక్కరోజులో 34 చందాలను అదనంగా చేర్పించారు.

• • •

తణుకుతాలూకా వేలివెన్నులో తాలూకా సమితి కార్యదర్శి శ్రీ సుబ్బరాజు గారు తదితర మిత్రులు తిరిగి, 10 చందాలు చేర్పించి, 15 ప్రతులతో ఏజన్సీని ప్రారంభించారు.

• • •

తణుకుతాలూకా తూర్పు విప్పర్రు. పెరవలి గ్రామాలలో శ్రీ వంకా సత్యనారాయణ, మిర్యాల వెంకటస్వామిగార్లు [illegible] చందాలు చేర్పించారు.

• • •

తణుకు పట్టణంలో శ్రీయుతులు చింతలపాటి దండ్రరావు శ్రీ సరాజు గార్లు 40 చందాలు చేర్పించారు.

• • •

మంగళగిరి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యకర్తలు 5 సంవత్సర చందాలు, 2 అర్ధసంవత్సర చందాలు చేర్పించారు. ఇంకా కృషిసాగించుచున్నారు.

• • •

కడపజిల్లా బద్వేలుతాలూకా నుండి శ్రీ కె. తిరుపతిరెడ్డి 3 చందాలు చేర్పించారు.

• • •

నెల్లూరుటౌన్‌లో కామ్రేడ్ [illegible] రామకోటయ్య, యితర కార్యకర్తలు గత మూడురోజులుగా 27 చందాలను చేర్పించారు.

ముఖ్య గమనిక

మాసోత్సవ కార్యక్రమం అనేక కారణాలవల్ల కొంచెం ఆలస్యంగా ప్రారంభించినాం. అనేక ప్రాంతాలలో వచ్చిన వార్తలను బట్టి స్థానిక కమిటీలకు అందనందున, పైగా పట్టణాలలో నెలారంభంలో ఉద్యోగులకు కార్మికులకు జీతాలు రావటంవల్ల హెచ్చు చందాలు చేర్పించుటకు అవకాశం వుంటుందని. అందుచేత యీ సర్క్యులేషన్ పెంపుదల ఉద్యమాన్ని మరొక 10 రోజులు పెంచి కన్సెషన్ సౌకర్యాలు అన్వయింప పొడిగించాలని అనేక ప్రాంతాల నుండి పార్టీ కార్యకర్తలు, ముఖ్యంగా వ్రాస్తున్నందున నవంబరు 10 వ తేదీవరకు పొడిగించబడుచున్నది. ఉద్యమంలో వెనుకబడిన ప్రాంతాలు ముఖ్యంగా ఇంకా ప్రారంభించని ప్రాంతాలలోని పార్టీ కమిటీలు ప్రత్యేకం శ్రద్ధ వహించి తమ తమ కోటాలను యీ పదిరోజుల్లో పూర్తిచేయుటకు ప్రత్యేక కృషి చేయగలరని ఆశిస్తున్నాం. జిల్లాలవారీగా నెలాఖరువరకు మాకు చేరిన చందాలు, ఏజన్సీల ప్రతుల పెంపుదలను నవంబరు 3 వ తేదీ పత్రికలో ప్రకటించగలం.

—జనరల్ మేనేజరు

రేడియో

బుధవారం నవంబరు 1
శక 1889 కార్తిక 10

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై)

ఉదయం 6.00 వందేమాతరం. శుభోదయం. ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 బజారుధరలు: 6.55 విరామ సంగీతం; 7.00 తె. వా: 7.15 హైదరాబాద్ వలె; 7.45 హిందీ పాఠము: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 హైదరాబాద్ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.00 కార్మికుల కార్యక్రమం: 1.00 హై. రిలే: 1.30 ఆం. వా: 1.40 హిం. వా. 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 హై. రిలే: 3.15 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు: 5.35 లలిత సంగీతం; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందము: 6.25 ప్రకటించబడును: 6.30 పంట సీమలు: 7.00 తె. వా: 7.15 తెలుగు బాట: 7.30 అంతర్జాతీయ వినోద యాత్రా సంవత్సరము. 7.40 ఈ నెల పాట 7.45 లలిత సంగీతం: 8.00 'యువజన'-నాటిక. 8.30 చిత్రతరంగిణి: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి రిలే: 9.30 జాతీయ కార్యక్రమాలు. ప్రసంగము: 9.45 'దీపావళి'- సంగీత రూపకము నుండి పాటలు: 10.00 మీనలోచనీ - పాశమోచనీ సంగీత రూపకము (దీక్షితర్ కృతుల నాదరంగా): 10.30 ఆం. వా. 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళధ్వని - కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా: 6.45 సూక్తి ముక్తావళి: 6.50 వాద్య గోష్ఠి: 7.00 తె.వా. 7.15 నేతి శ్రీరామ శర్మ - గాత్రం: 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 పి. ఎస్. ఫొటీకర్ - వయొలిన్: 9.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం 12.00 కార్మికుల కార్యక్రమం: 1.00 మహిళా సమాజం - స్త్రీల కార్యక్రమము: 1.30 ఆం. వా: 1.40 [illegible]: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - 'పాండవ వనవాసం' - సంక్షిప్త శబ్ద చిత్రం: 3.15 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం: 5.50 పద్య పఠనం; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా. 6.15 ప్రాం. వా - ఉర్దూ: (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 వ్యావసాయిక విషయాలు: 7.00 తె. వా: 7.15 తెలుగు బాట, 7.30 భారత దర్పణం: 7.35 చిత్రతము: 7.45 కాలచక్రం - జరుగుతున్న సంఘటనలు - ప్రసంగము: 7.55 విరామ సంగీతం: 8.00 నాటిక - వి. రిలే: 8.30 త్యాగరాజ కీర్తనలు - బృందగానం: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే: 9.30 జాతీయ కార్యక్రమాలు: 9.45 నేతి శ్రీరామ శర్మ - గాత్రం: 10.00 వి. రిలే: 10.30 ఆం. వా. 10.35 హిం. వా: 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం 2.00 చిత్రలహ్ నే: 2.10 ఉ. వా: 2.20 సుగం సంగీత్; 2.30 తుమ్రీ: 2.50 విరామసంగీతం; 3.00 ప్రసారసమాప్తి

రాత్రి 8.00 కన్నడ కార్యక్రమం; 8.15 మరాఠీ శ్రోతలకు: 8.30 వయొలిన్: 9.00 ఘజల్: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.27 వందేమాతరం, మంగళగానం: 6.30 నేటి కార్యక్రమ వివరణ: 6.40 ఆం. వా: 6.45 సంగీతామృతం: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి. 7.30 పామాలై: 8.00 ఆం. వా. 8.15 సమాప్తి.

మధ్యాహ్నం. 11.55 ప్రాంతీయ శెయిదిగళ్ 1.00 ఆంగ్లమున: 1.30 ఆం. వా 1.40 [illegible] 1.50 తె. వా: 2.10 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలో సై)
[సా॥ 5.30 నుండి 6 05 వరకు]
60.98 మీటర్ల [illegible])

సాయంత్రము 5.30 ఆంగ్లం: 6.00 ఆం వా: 6.05 ప్రాంతీయ శెయిదిగళ్ 6.30 రూపరాగం. వాచిక: 7.00 తె. వా: 7.15 సంగీత మంజరి 7.30 చిత్ర గానం; 8.00 అంజలి: 8.45 వాద్య సంగీతం: 9.00 ఆం. వా. 9.15 ఢిల్లీ నుండి రిలే. 9.30 జాతీయ కార్యక్రమము 9.45 వాద్య సంగీతము. 10.30 ఆం. వా 10.35 వాతావరణ సూచన. జన గణ మన ప్రసార సమాప్తి.

గన్నవరంలో ట్యూబెక్టమీ ఆపరేషన్ల కేంద్రం నిర్వహణతీరు

శ్రీ డి. రాఘవేంద్రరావు

[ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ (కుటుంబ నియంత్రణ) డిప్యూటీ డైరెక్టరు] వ్యాసం ఆధారంతో.

కుటుంబ నియంత్రణ అంటే అర్థం కుటుంబంలోని బిడ్డల సంఖ్యను అదుపులో పెట్టడం మాత్రమే కాదు. కుటుంబంలోని బిడ్డల సంరక్షణ కూడా ప్రధానమైనదని అర్థం. అందుచేత ఈ పథకం పూర్తిగా కుటుంబ సంక్షేమ పథకం.

దేశంలో రోజురోజుకు జనాభా పెరుగుతున్నది. హర్యానా రాష్ట్ర జనాభా యెంతో ప్రతి యేడాది అంత జనాభా దేశంలో పెరుగుతున్నది. కుటుంబంలో బిడ్డల సంఖ్య పెరగడం వలన తల్లుల ఆరోగ్యం చెడిపోతున్నది. పేద వర్గాలకు ఆహార సమస్య తాండవిస్తున్నది.

ఈ పరిస్థితుల దృష్ట్యా సంతాన నిరోధానికి లూప్ ధారణ. ఓరల్ కాంట్రాసెప్టివ్ తాత్కాలిక పద్ధతులను, మహిళలకు సాల్పింజెక్టమీ, పురుషులకు వేసక్టమీ ఆపరేషన్ లాంటి శాశ్వత పద్ధతులను వినియోగించడం జరుగుతున్నది. సంతాన వ్యవధి కొరకు తాత్కాలిక పద్ధతులను వినియోగించవచ్చును. 3 గురు బిడ్డలను కలిగిన కుటుంబాలు శాశ్వతమైన ఆపరేషన్‌ను చేయించుకొనడం మంచిది. మహిళలకు సాల్పింజెక్టమీ, పురుషులు వేసక్టమీ ఆపరేషన్ చేయించుకొనడం శాశ్వత సంతాన నిరోధక పద్ధతి.

ట్యూబెక్టమీ, వేసక్టమీ పద్ధతులు

ప్రతి 30 రోజులకు స్త్రీ అండాశయంలోని అండం బయటకు వస్తుంది. అండాశయం గొట్టంలోని మధ్యభాగంలో ఎక్కడో ఒక చోట ఈ అండం పెరుగుతుంది. పెరుగుదల అనంతరం అది గర్భాశయంలోనికి ప్రయాణించి అక్కడ అది వృద్ధి అయి రవుతుంది. స్త్రీ పురుష సంగమ కాలంలో ఉత్పత్తి అయ్యే వీర్యంతో అండం పెరుగుతుంది. ఈ అండం గర్భాశయంలోనికి వెళ్ళడాన్ని నిరోధిస్తే అండంవద్దకు వీర్యం చేరుకోలేదు. అప్పుడు గర్భం రావడం అనే సమస్య ఉత్పత్తికాదు. అప్పుడు ఆ అండం పెరుగుటలేక మృతి చెందుతుంది. ఈ విధానాన్నే ట్యూబెక్టమీ అని పిలుస్తుంటారు.

ట్యూబెక్టమీకై పేర్లు నమోదు చేయించుకుంటున్న మహిళలు



అధునాతన పరికరాలసాయంతో రోగులకు డాక్టర్లు మత్తు ఇస్తున్న దృశ్యం

పురుష అంగంలోనికి వీర్యాన్ని గొనిపోయే నాళాన్ని కత్తిరించడంవలన పురుషునిలోని వీర్య ప్రవాహాన్ని నిరోధించడం మరొక పద్ధతి. ఈనాళాన్ని వాస్ డిఫెరెన్స్ అంటారు. పురుషునిలోని నాళాన్ని అర అంగుళానికి పైగా కత్తిరించడం వలన సంతాన నిరోధం జరుగుతుంది. దీనినే వేసక్టమీ ఆపరేషన్ అంటారు.

ఈ రెండు పద్ధతులుగాక మరే యితర పద్ధతులుకూడ శాశ్వతమైనవి కావు. ఈ దేశంలో అనేక ఆరోగ్య కారణాల వలన 3 గురు బిడ్డలు జన్మించిన అనంతరం ఆపరేషన్ చేయించుకొనడం ఉత్తమమైన పద్ధతి.

ఈ ఆపరేషన్లను గురించి వ్యాపించిన భయభ్రాంతులు కేవలం అసమంజసమైనవి. ఆధారరహితమైనవి.

మన రాష్ట్రంలో కృష్ణ, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో అధికసంఖ్యలో ఈ ఆపరేషన్లు సాగినవని చెప్పవచ్చు. అయితే ఎక్కువ ఆపరేషన్లు ప్రైవేటు డాక్టర్లు చేయడం వలన ఆపరేషన్ల సంఖ్య లభ్యం కాలేదు. ప్రభుత్వ ఆస్పత్రులలోకూడా కొన్ని ట్యూబెక్టమీ ఆపరేషను జరిగాయి. అయితే అందులో ఎక్కువ భాగం ప్రసవించిన తక్షణమే జరిగాయి.

రోగులకు శరీరమంతా స్తంభించిపోయే రీతిగా మత్తుమందు యిచ్చి ఒక అనుభవజ్ఞుడైన సర్జన్ ట్యూబెక్టమీ ఆపరేషన్‌ను తేలికగా, కొద్ది నిముషాలలోనే చేయవచ్చునని పేర్కొనవలసి ఉంటుంది.

ఆపరేషన్ సాల్పింక్స్ పథకం కింద గన్నవరం కేంద్రంలో ట్యూబెక్టమీ ఆపరేషన్ విధానంలో పై పద్ధతి అనుసరించబడుతున్నది.

గన్నవరం పంచాయితీ సమితి ప్రాంతంలో ట్యూబెక్టమీ ఆపరేషన్లు చేయించుకొనడానికి 2000 కు పైగా మహిళలకు తమ పేర్లను నమోదుచేయించుకొన్నారు. అందులో 90 శాతం కార్మిక వర్గానికి చెందినవారు. దీనినిబట్టి కుటుంబ నియంత్రణ వాంఛ ప్రజానీకంలో ఎంతగా వున్నదో కన్పిస్తున్నది. అయితే సరైన సౌకర్యాలు లేక ఆపరేషన్లు చేయించుకొనే అదృష్టం ఈ పేద మహిళలకు కలుగలేదు. గన్నవరం ప్రాంతానికి చెందని వారుకూడ ఆపరేషన్లు చేయించుకోవాలని ప్రతిరోజూ వస్తున్నారు. తమ పేర్లను నమోదు చేయించుకొనడానికి వరుసలలో నిలబడుతున్నారు.

శ్రీ రాయుడు ఆదర్శకృషి

ఈ కేంద్రానికి యింత ప్రాశస్త్యం రావడానికి కారణం గన్నవరం పంచాయితీ సమితి అధ్యక్షులు డా॥ ఎన్. యల్. రాయుడు నాయకత్వం, ఆదర్శ కృషి. ఆయన అనేక రంగాలలో ఆయనకు ఆయనేసాటి. ప్రజా వైద్యులు. వ్యవసాయ రంగంలో అనేక పరిశోధనా కార్యక్రమాలు నిర్వహించి ప్రథమ స్థానాలను ఆయన దేశంలో అందుకున్నారు. విస్తృత సేవకుడు. ఆయనకృషిఫలితనే ప్రస్తుతం గన్నవరం కుటుంబ నియంత్రణ కేంద్రం నడుస్తున్నది.

కొద్ది వ్యవధిలోనే ఈ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలోని బోధనా ఆస్పత్రుల నుంచి నిపుణులు వచ్చేశారు. ఈ నిపుణులు రోజుకు 100 ఆపరేషన్లు చేశారు. ఒక్కొక్క ఆపరేషన్‌కు 6 నుంచి 8 నిముషాల వ్యవధి పట్టింది. 100 ఆపరేషన్లను 4 గంటల కాలంలోనే పూర్తిచేయడం జరిగింది.

ఆపరేషన్ చేసిన 12 గంటల తరువాత రోగులు నడవగలుగుతున్నారు. 48 గంటల తరువాత మామూలు ఆహారం భుజించగలుగుతున్నారు. తరువాత వీరు తమ మామూలు పనులను చేసుకోవడానికి శక్తివంతులవుతారు.

ప్రతిరోజూ పెద్దసంఖ్యలో మహిళలు వచ్చి రోగులు ఆపరేషన్ అనంతరం నడవగలగడాన్ని గమనిస్తున్నారు. ఈ కేంద్రం ఇలా కొనసాగితే ఈ సమితిలో జననరేటు 25 శాతం కన్నా తగ్గుతుంది.

రోగుల సంక్షేమం దృష్ట్యా అధిక సంఖ్యలో వారి బంధు మిత్రులు వచ్చి అన్ని వేళలలో సందర్శించవచ్చునని విజ్ఞప్తి చేస్తున్నాను. మధ్యాహ్నం 1 గంట. సాయంత్రం 2 గంటల సేపు వచ్చి సందర్శించ వచ్చునని విజ్ఞప్తి చేస్తున్నాను.

కేంద్రనిర్వహణలో ప్రధాన పాత్రధారులు

కేంద్రం పూర్తి నిర్వహణ, ఆపరేషన్ల కార్యక్రమం వైద్య, ఆరోగ్యశాఖ (కుటుంబ నియంత్రణ) డిప్యూటీ డైరెక్టరు శ్రీ డి. రాఘవేంద్రరావు పర్యవేక్షణ క్రింద సాగుతున్నది. ఈ కేంద్రం అధికార బాధ్యతలను మేజర్ యస్. యన్ రావు, కర్నూలు వైద్య కళాశాల ఎన్వైటాలజీ ప్రొఫెసర్, కేంద్రం కార్యాలయాలకు పరిపాలనా బాధ్యతలను శ్రీ బి వి. జగన్నాథం (ఉస్మానియా వైద్య కళాశాలకు చెందిన వైద్య శాస్త్రాల సంస్థ కార్యదర్శి) లైజాన్ ఆఫీసరుగా డా. అనుసన రావు (కృష్ణాజిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి). పారిశుద్ధ్య అధికారిగా డా రాధాకృష్ణ మూర్తి. ముఖ్య ఎనెస్థెటిస్ట్ డా. జేమ్స్‌పాల్ (ఆంధ్ర వైద్య కళాశాలలో ఎనెస్థీషియా అడిషనల్ (ప్రొఫెసరు). శస్త్ర వైద్యులబృందం అధిపతిగా డా సి.వి రామమూర్తి (కాకతీయ వైద్య కళాశాల గైనకాలజీ (ప్రొఫెసరు). ప్రైవేటు డాక్టర్ల బృందానికి నాయకులుగా విజయవాడలో ప్రఖ్యాతి వహించిన డా. ఏన్నమనేని వెంకటేశ్వరరావు. నర్సింగ్ సిబ్బంది అధిపతిగా శ్రీమతి యమ్. కామ్యూల్, ఫీల్డుసిబ్బంది అధిపతిగా డా ఉ. వెంకటేశ్వరరావు (కృష్ణాజిల్లా కుటుంబ నియంత్రణ అధికారి). స్టెరిలైజేషన్ అధిపతిగా శ్రీ రఘునాథవర్మ (కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో సెంట్రల్ స్టెరిలైజేషన్‌శాఖ స్టాఫ్ నర్సు) ఈ కేంద్రంలో తమ బాధ్యతలను నిర్వహించుకున్నారు.

ఆపరేషన్లకు మహిళలను ఎన్నిక చేసిన విధానం

ఈ కేంద్రాన్ని ప్రారంభించక పూర్వమే పంచాయితీ సమితికిచెందిన గ్రామసేవకులు, గ్రామీణ వైద్య ప్రాక్టీషనర్లు, గ్రామాలలోని మహిళా మండలుల కార్యకర్తలు పలు గ్రామాలకు వెళ్ళి 3గురు, ఆ పైన బిడ్డలు కలిగిన మహిళలను కలుసుకొని కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యతను వివరించారు.

గ్రామాలలోని పాఠశాలలో, పంచాయితీ భవనాలలో, డిస్పెన్సరీలలో మహిళల సమావేశాలు జరిపారు.

ఒక లేడీ డాక్టరు, ఒక డాక్టరు, ఒక ఆగ్జిలరీ నర్సుతో కూడిన 5 బృందాలు రోగులను పరీక్షించి కేసులను పూర్తిచేసి ఆపరేషన్లను వారి పేర్లను నమోదుచేశారు. ఆపరేషన్ జరిగే రోజువరకు వారికి కొన్ని మందులు, ఇంజక్షన్లు యిచ్చారు. వారిని ఈ కేంద్రంలో చేర్చుకొనడానికి అనంతరం 2 వ సారి అనుభవజ్ఞులైన లేడీ డాక్టరు పరీక్ష చేశారు. తరువాత వారిని ఆపరేషన్‌కు సిద్ధం చేయడం జరిగింది. ఆ తదనంతరం మూడవ పర్యాయం పరీక్ష చేయటం జరుగుతుంది.

ఆపరేషన్

ఆపరేషన్‌కు అరగంట ముందుగా రోగికి ఒక ఇంజక్షన్ ఇచ్చి ఆమెకున్న భయాన్ని నిర్మూలిస్తారు. ఆమెను ఆపరేషన్ థియేటరుకు తీసుకువెళ్ళి ఆపరేషన్ బల్లపై ఉంచుతారు.

మత్తు మందు

రోగికిఒకఇంజక్షన్‌ద్వారా రక్తంలోకి 0.25 గ్రాముల పెంటోథాల్ సోడియం ఎక్కిస్తారు. తర్వాత ఫ్లాక్సెడిల్ [illegible] రక్త ప్రవాహం లోనికి పంపుతారు. ఆ తరువాత [illegible] సెకండ్లలో రోగి శరీరం స్తంభించిపోతుంది.

రోగి నోటిగుండా ఒక గొట్టాన్ని హృదయంలోనికి పంపించి, నైట్రస్ ఆక్సైడ్, ఆక్సిజన్ మిశ్రమాన్ని ఊపిరితిత్తులలోనికి పంపిస్తారు. అప్పుడు రోగి పూర్తి మత్తుగా ఉంటారు. తరువాత రోగి పొత్తికడుపువద్ద ఆపరేషను మొదలుపెట్టి చేస్తారు. దిగువ గర్భాశయంలోని సంతానాన్ని నిరోధించే నాళాలను కత్తిరించివేస్తారు.

ఈ రకంగా ఇప్పటికి ఈ కేంద్రంలో జరిగిన ఆపరేషన్లు విజయవంతమయ్యాయి. ఆపరేషన్ చేసిన అనంతరం చర్మాన్ని కుట్టడం పూర్తయిన తక్షణమే రోగి స్పృహలోకి రావడంజరుగుతుంది.

శస్త్రవైద్యులు

శ్రీయుతులు డా॥ సి. రామమూర్తి, (శస్త్రవైద్యుల బృందం అధిపతి), డా. కె. రోశయ్య యం యస్. (ఖమ్మంజిల్లా కేంద్ర ఆస్పత్రి సర్జన్), డా॥ కృష్ణారావు, యం. యస్. (గుంటూరు వైద్య కళాశాలలో సర్జరీ అసిస్టెంటు ప్రొఫెసరు), డా. ప్రసాద్‌బాబు, యం. యస్, సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసరు (విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి). డా. పద్మావతి, యం. డి, డి. జి. ఓ. (ఉస్మానియా వైద్యకళాశాలలో అబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీ అసిస్టెంట్ (ప్రొఫెసరు). డా. అన్నపూర్ణ, ఎం. డి, డి. జి. ఓ. (ఉస్మానియా వైద్య కళాశాలలో అబ్‌స్టెట్రిక్స్, గైనకాలజీ అసిస్టెంటు (ప్రొఫెసరు) ఈ కేంద్రంలో శస్త్ర వైద్యులుగా పనిచేస్తున్నారు.

ఈ కేంద్రంలో ముఖ్యమైన బాధ్యతలు నిర్వహించడానికి ఎనెస్థెటిస్ట్‌లు శ్రీయుతులు డా. జేమ్స్‌పాల్ యం. డి. డి. ఎ (ఆంధ్ర వైద్య కళాశాలలో ఎనెస్థీషియా అడిషనల్ (ప్రొఫెసరు), డా రూపేంద్రలాల్. యం.డి., డి. ఏ. (ఉస్మానియా వైద్య కళాశాల ఎనెస్థీషియా అసిస్టెంటు ప్రొఫెసరు) డా॥ యస్. అయ్యంగార్, యం. డి. డి. ఎ. గుంటూరు వైద్య కళాశాల ఎనెస్థీషియా అసిస్టెంటు (ప్రొఫెసరు), డా॥ డి. విజయ కుమార్, యం డి. డి. ఎ. (ఎనెస్థీషియా అసిస్టెంటు (ప్రొఫెసరు, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి. హైదరాబాదు) డా॥ పక్కిరిరెడ్డి, యం. డి. డి. ఎ. (ఉస్మానియా వైద్య కళాశాల ఎనెస్థీషియా అసిస్టెంటు (ప్రొఫెసరు) డా. ఎ. ని. నరసింహం ఎ. ఎ. (ఉస్మానియా వైద్య కళాశాల ఎనెస్థీషియా అసిస్టెంటు (ప్రొఫెసరు). డా. సి. నాం డి. ఎ. (ఆంధ్ర వైద్య కళాశాల ఎనెస్థీషియా అసిస్టెంటు ప్రొఫెసరు). డా. ఎ సత్యనారాయణ మూర్తి డి. ఎ. (గుంటూరు) వైద్య కళాశాల ఎనెస్థీషియా అసిస్టెంటు (ప్రొఫెసరు) యిక్కడకు విచ్చేశారు.

ఆపరేషన్ అనంతరం రోగులకు నర్సుల సేవ

కొండపి బ్లాక్‌లో కుటుంబ నియంత్రణ

కందుకూరు, అక్టోబరు 24

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా కొండపి బ్లాక్‌లో ఈనెల 19 న 48 మందికి కుటుంబనియంత్రణ శస్త్ర చికిత్స జరిగింది. ఒక్క పెదూరు గ్రామంనుండే 18 మంది పురుషులు వాసెక్టమీ ఆపరేషన్లు చేయించుకున్నారు.

సాలూరు సమితిలో 750 కుటుంబనియంత్రణ ఆపరేషన్లు

సాలూరు, అక్టోబరు 17

శ్రీ కాకుళం సాలూరులో ఈ రోజు 281 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరగాయి. సమితి ప్రెసిడెంట్ శ్రీ సత్యానంద్ బి.డి.ఒ. శ్రీ రామయ్య 750 ఆపరేషన్లు చేయించుటకు ప్రయత్నం చేయుచున్నారు. డా. రాం సుబ్బారావు పర్యవేక్షణలో ఈ క్యాంపు నడుచుచున్నది.

సైనిక కోర్టులలో ఈజిప్టు మాజీ సైనిక అధికార్ల విచారణ

కైరో, అక్టోబరు 28

గత అరబ్ - ఇజ్రాయిల్ యుద్ధంలో ఈజిప్టు ఓటమికి కారకులుగా పేర్కొనబడుతున్న విమానశాఖ సైనికాధికారులను త్వరలో సైనిక కోర్టులలో విచారించనున్నట్లు "అల్ అహ్రామ్" పత్రిక తెలియజేసింది.

పశ్చిమాసియా యుద్ధంలో ఈజిప్టు వైమానిక బలగాల కమాండరు మార్షల్ మహమ్మద్ సిద్ధికీ, అతని అసిస్టెంట్లను ఇద్దరిని, విమాన శాఖకు చెందిన ఇంకా పెక్కుమంది అధికారులను యుద్ధం ముగిసిన తర్వాత కొద్ది రోజులకే అరెస్టు చేశారు.

ఒక ప్రత్యేక సంఘం ఈ సైనికాధికారుల చర్యలకు సంబంధించి రెండుమాసాల పాటు దర్యాప్తు జరిపి, తయారుచేసిన నివేదికను ప్రధాన సైనికాధికారికి అందచేసిందని, ఆయన ఆ నివేదిక ప్రతి నొకదానిని సైనిక కోర్టుల డైరెక్టరుకు అందజేశారని 'అల్ అహ్రామ్' పత్రిక వెల్లడించింది.

పశ్చిమాసియా సమస్యపై ఐ. రా. సలో చర్చ

ఐ రా స అక్టోబరు 28

భద్రతా సంఘం, శాశ్వత సభ్యులు కాని 10 దేశాల సమావేశం పశ్చిమాసియా సమస్యా పరిష్కారానికి ఒక నూతన పథకాన్ని రూపొందించటంలో విఫలమైంది. వచ్చే వారంలోనే ఈ సమస్యను ఐ. రా. స. సర్వసభ్యసమావేశంలో చర్చిస్తారని ఐ. రా. స. వర్గాలు కార్యదర్శి నిడిక్కన చెప్పాయి.

ఇరాన్‌లో ఖైదీలకు శిక్షల తగ్గింపు

రాజు పట్టాభిషేకసందర్భంగా

టెహరాన్ అక్టోబరు 28

ఇరాన్ రాజు పట్టాభిషిక్తుడైన సందర్భంలో తనను 1965 లో హత్యచేయ యత్నించిన 4గురు విద్యార్థులను నేడు విడుదల చేయించారు.

ఈ సందర్భంలో 700 మందిని ఇరాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది.

అప్పుడు మరణశిక్షపడిన 14 మందికి వేసిన మరణశిక్షను తగ్గించి జీవిత ఖైదీ శిక్షను ఇరాన్ రాజు విధించారు. శిక్షలు పొందినవారిలో చాలామందికి శిక్షలు తగ్గింపబడినవి.

సరళమైన షరతులపై పేదదేశాలకు ధనసహాయం

ఐ రా స ఆర్థిక కమిటీలో ఆరు దేశాల తీర్మానం

న్యూయార్కు, అక్టోబరు 28

పేద దేశాల అభివృద్ధికి, సరళమైన షరతులపై సహాయం చేయవలసిందిగా పారిశ్రామిక, సంపన్న దేశాలకు ఐక్యరాజ్యసమితి విజ్ఞప్తి చేయాలని కోరుతూ ఆరు దేశాలు నేడు ఒకతీర్మానాన్ని ప్రతిపాదించాయి.

ఐ రా స లోని ఆర్థిక కమిటీకి యీ తీర్మానం ముసాయిదా అందజేయబడింది.

నైగర్, నైజీరియా, పాకిస్థాన్, సూడాన్, సిరియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్‌లు యీ తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

దీర్ఘకాలిక వాయిదాల చెల్లింపుపైన తక్కువవడ్డీ రేట్లపైనా రుణాలిచ్చి పేద దేశాల పైరుణ భారాన్ని తగ్గించేందుకు సంపన్న దేశాలు సహాయపడాలని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనకు నిరసన

ఇంఫాల్, అక్టోబరు 28

మణిపూర్‌లో ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని రద్దుపరచి రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టినందుకు ఐక్యసంఘటన మంత్రివర్గ నాయకుడు శ్రీ కొంతంతాంబౌసింగ్ తీవ్రంగా విమర్శించారు.

శ్రీ తాంబౌసింగ్ అధ్యక్షతన నేడిక్కడ బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది.

మణిపూర్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని వెంటనే పునరుద్ధరించాలని మహాసభ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

"రాష్ట్రపతిపాలన మాకు ఒద్దు" అంటూ నినాదాలు యిస్తూ సభకు ముందు సుమారు ఒక మైలు పొడవున ఊరేగింపు జరిగింది. చీఫ్ కమిషనర్ శ్రీ బలేశ్వర్ ప్రసాద్‌నివాసం వద్దఊరేగింపుకారులు పెద్దపెట్టున నినాదాలు యిచ్చారు.

నేడు జరగవలసిన హర్తాళ్‌ను ఆపుచేసి, నవంబరు 1 న మణిపూర్ అంతటా బంద్ జరపడానికి సన్నాహాలు చేస్తున్నారు.

బీహారుకు కొత్తగవర్నర్ నియామకం

ముఖ్యమంత్రి మౌనం

దౌలత్‌గంజ్, అక్టోబరు 27

బీహార్ గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ స్థానే శ్రీ నిత్యానంద కనుంగోను నియమించడం పై వ్యాఖ్యానించడానికి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్‌సిన్హా నేడు నిరాకరించారు.

దౌలత్‌గంజ్ విమానాశ్రయంలో పత్రికలవారితో ప్రసంగిస్తూ యిలా అన్నారు.

ప్రస్తుత గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగారినే గవర్నర్‌గా కొనసాగించాలని మా మంత్రివర్గం సిఫార్సుచేసింది.

నూతన గవర్నర్ నియామకాన్ని మీ మంత్రివర్గం వ్యతిరేకిస్తుందా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రస్తుతం "నేనేమీ చెప్పలేను" అని అన్నారు.

జాన్‌స్టీన్‌బెక్ ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరమని వైద్యుల ప్రకటన

న్యూయార్కు, అక్టోబరు 27

నోబెల్ ప్రైజు గ్రహీత ప్రఖ్యాత నవలా రచయిత జాన్ స్టీన్ బెక్ ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదని నేడొక వైద్యాలయ ప్రతినిధి తెలిపారు. ఆయన వయసు 65 సంవత్సరాలు.

ఆయనకు శస్త్ర చికిత్స జరిగిన అనంతరం ఆరోగ్య పరిస్థితి బాగానేఉన్నదని ప్రతినిధి చెప్పారు.

శంకర్స్ చిత్రలేఖనం పోటీ విజేతలు

న్యూఢిల్లీ, అక్టోబరు 27

1966 శంకర్ అంతర్జాతీయ బాలల వర్ణచిత్రణ పోటీలో హంగేరీకి చెందిన బాలిక రోడ్నా రావోక్ (14) రాష్ట్రపతి బంగారు పతకాన్ని, ఉపరాష్ట్రపతి బంగారు పతకాన్ని బిల్‌హోనెస్ అనే 12 ఏళ్ళ న్యూజిలాండ్ బాల పొందారు.

80 దేశాల బాలలు పాల్గొన్న ఈ పోటీకి 1 లక్ష 10 వేల ఎంట్రీలు వచ్చాయి.

వారిలో 430 మందికి బహుమతులు 397 వర్ణ చిత్రణకు, 33 సాహితీ ఎంపికైన వాటికి లభించాయి. ఈ సంవత్సరం డిసెంబరులో బహుమతులు అందచేస్తారు.

* * *

గత బుధవారంనాడు ఆఫ్రికా సముద్ర తీరంలో మునిగిపోయిన ఇటలీ నౌకనుండి రక్షింపబడిన 36 మంది నావికులు ఈ రోజు కేప్‌టౌన్ చేరుకున్నారు. వీరిని ఒక ఇండోనేషియా నౌక రక్షించింది.

చెరకు రైతులను దోచి మిల్లు యజమాన్లకు కట్టబెట్టే విధానం

ప్రభుత్వ అక్రమ చర్యలపై కృష్ణాజిల్లా రైతుసంఘం అధ్యక్షుని తీవ్ర ఖండన

విజయవాడ అక్టోబరు 28

చెరకు ఉత్పత్తిదార్లపై అక్రమ పెనాల్టీలు విధించడం ద్వారా రైతాంగంపై యుద్ధం ప్రకటించి రైతును అన్ని విధాలుగా దోచుకొనేందుకు మిల్లు యజమానులకు స్వేచ్ఛ కల్పిస్తున్న ప్రభుత్వ విధానాలను నిశితంగా ఖండిస్తూ కృష్ణాజిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు

ఆ ప్రకటనలో ఇలా వుంది:

"పంచదార మిల్లు యజమానులు చెరకు రైతులను అనేక సంవత్సరాలుగా దోచుకుంటున్నారు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బోనసును యివ్వ నిరాకరించిన మిల్లు యజమానులపై ఎట్టి చర్యలు తీసుకోలేదు.

చెరకు ధరను వెంటనే చెల్లించని మిల్లు యజమానులను ప్రభుత్వం ప్రతిమాలటంతో కాలం వెళ్ళబుచ్చుతున్నది.

చెరకు సెస్సు కట్టని మిల్లు యజమానులను బుజ్జగించుచున్నది.

గతంలో అదనపు చెరకును మిల్లు తినుకొని రైతులకు రక్షణ కలిగించమని రైతు సంఘాలు కోరినా ప్రభుత్వం అనేక సౌకర్యాలు కలిగించిన మిల్లు యజమానుల దయా దాక్షిణ్యాలపై ఆధారపడటం జరిగింది.

ఇలా అనేక సంవత్సరాలుగా మిల్లు యజమానులు చెరకు ఉత్పత్తి దారులపై దాడి చేస్తూవుంటే మౌనం వహించిన ప్రభుత్వం నేడు రైతులపై పంచదార ఉత్పత్తి పేరుతో యుద్ధం ప్రకటించింది.

ప్రభుత్వం తనకు అధికారం లేకపోయినా బెల్లం ఎగుమతిపై ఆర్డినెన్సు ప్రకటించింది. అది చెల్లదని భావించగానే జిల్లాలకు పరిమితి నియమించుచూ ఆర్డినెన్సు ప్రకటించింది.

దీనితో సంతృప్తిచెందక. చెరకు మిల్లుకుతోలని రైతులపై పెనాల్టీ రూ 5/- నుండి రూ 50/ లకు పెంచుతామని ప్రభుత్వం తరపున మంత్రి శ్రీ పి.వి. రాజు ప్రకటించటం రైతులపై యుద్ధం ప్రకటించడం కాదా?

చెరకు ఉత్పత్తిదారుల మొర ఆలకించని ప్రభుత్వం మిల్లు యజమానుల తరపున వకాల్తా పుచ్చుకొని రూ 50.లు పెనాల్టీ విధించుతామని బెదిరించుచున్నది.

ప్రభుత్వం 40% పంచదారను మిల్లు యజమానుల స్వేచ్ఛగా అమ్ముకుంటానికి నవంబరునుండి సౌకర్యాల కలిగించుతామని ప్రకటించింది. మిల్లు యజమానులకు పంచదార స్వేచ్ఛగా అమ్ముకొనుటకు సౌకర్యం కలిగించిన ప్రభుత్వం చెరకు ఉత్పత్తిదారులకు స్వేచ్ఛయివ్వకూడదా? చెరకు ధర, పంచదార ధర నిర్ణయాలు రెండు మిల్లు యజమానులకే దఖలుపర్చి అటు ఉత్పత్తిదారులను ఇటు వినియోగదారులను మిల్లు యజమానుల దయాదాక్షిణ్యాలకు వదిలిపెట్టటం మా ప్రభుత్వానికి మిల్లు యజమానుల పైయున్న ప్రేమాభిమానాలు స్పష్టమౌతున్నాయి.

గత 3 సంవత్సరాలు ప్రభుత్వ అపక్రమ వ్యవహారములవలన పంచదార ఉత్పత్తి దెబ్బతిన్నది.

నేటికైనా ప్రభుత్వం రైతులపైదాడికి స్వస్తిచెప్పి చెరకు ఉత్పత్తిదారులకు న్యాయమైన ధరను, బోనస్సును వెంటనే మిల్లు యజమానులచే చెల్లించుటకు సత్వర చర్యలు కనీసం చట్టం నిర్దేశించిన మేరకైనా తీసుకుని రైతాంగానికి న్యాయం కలిగించాలి. ప్రభుత్వం ప్రకటించిన ఆర్డినెన్సులను ఉపసంహరించి, రైతాంగంపై దాడిని ఎలిపి మిల్లు యజమానులపై చట్టాన్ని అమలుజరిపించుటకు పూనుకుంటేనే పంచదార ఉత్పత్తి పెరుగుతుంది. పరిశ్రమ అభివృద్ధిచెందుతుంది,

కావ నేటికైనా ప్రభుత్వం తన రైతాంగ వ్యతిరేక ధోరణికి స్వస్తి చెప్పుతుందా?"

బిజాపూర్ రవాణా సిబ్బంది సంఘీభావం

బెంగుళూరు రవాణా సిబ్బందిపట్ల

బిజాపూర్, అక్టోబరు 28

బిజాపూర్ డివిజన్‌కు చెందిన రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు నేడు తమ బోనసు తీసుకోవడం వాయిదా వేశారు.

సమ్మె చేస్తున్న బెంగుళూరు రవాణా సంస్థ ఉద్యోగుల పట్ల సంఘీభావం వ్యక్తం చేస్తూ యీ చర్య గైకొన్నట్లు తెలియవచ్చింది.

సోవియట్ చే జపాన్ జాలరుల విడుదల

టోక్యో, అక్టోబరు 27

అక్రమంగా సోవియట్ జలప్రాంతంలో ప్రవేశించిన జపాన్ జాలర్లను తమ ఆధీనం నుండి నేడు సోవియట్ ప్రభుత్వం విడుదల చేసింది

గత సెప్టెంబరు చివరివారంలో యీ జాలరులు ఒక నౌకతోసహా దక్షిణ పసిఫిక్ సముద్రంలో సోవియట్ అధికారుల చే నిర్బంధింప బడ్డారని జపాన్ విదేశాంగ మంత్రి తెలియజేశారు.

బ్రిటన్‌లో గర్భస్రావాలకు అనుమతి

లండన్, అక్టోబరు 27

100 సంవత్సరాలనుండి అమలులో ఉన్న గర్భస్రావణ చట్టాన్ని గత బుధవారం బ్రిటన్ పార్లమెంటు సడలించింది దీనికి ఎలిజబెత్‌రాణి ఆమోదముద్రకూడా లభించింది.

ఈ సడలింపు చట్టం పార్లమెంటులో తీవ్ర వాగ్యుద్ధాలకు గురి అయ్యింది. వచ్చే ఏప్రిల్ నుండి ఈ సడలింపు చట్టం అమలులోకి రానున్నట్టు ఆరోగ్య మంత్రి తెలిపారు.

అంతవరకు ఆసుపత్రులలో గర్భస్రావాన్ని అమలులో పెట్టుటకు తగు ఏర్పాట్లు చేయబడుతాయి.

బ్రిటన్‌కు ఉమ్మడి మార్కెట్ కమిషన్ అధ్యక్షుని మద్దతు

బ్రస్సెల్స్, అక్టోబరు 28

ఉమ్మడి మార్కెట్‌లో తాను ప్రవేశించే విషయమై, ఆరు దేశాల బృందంతో సంప్రదింపులు ప్రారంభించే ముందుగా బ్రిటన్, తన ఆర్థిక సమస్యలను పరిష్కరించుకోవాలని ఫ్రాన్సు చేసిన వాదనను, గతరాత్రి ఒక సభలో మాట్లాడుతూ ఉమ్మడిమార్కెట్ కమిషన్ అధ్యక్షుడు తీవ్రంగా తిరస్కరించారు.

బ్రిటన్ మంత్రులతో ఎల్. ఎన్. మిశ్రా చర్చలు

లండన్, అక్టోబరు 28

భారతదేశ కార్మిక పునరావాస శాఖ సహాయ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడిక్కడ బ్రిటన్ ఆర్థిక శాఖ, కామన్వెల్తు వ్యవహారాల శాఖ, కార్మికశాఖ మంత్రులతో చర్చలు జరిపారు.

బ్రిటన్‌లోని కార్మిక విధానం - ధరలు తదితర సమస్యలను వారు చర్చించారు.

గనులలో భద్రత, ఉత్పత్తి, ఎగుమతుల పారిశ్రామిక సంబంధాలు మొదలైన అనేక ప్రశ్నలపై ఉభయులు పరస్పర అభిప్రాయాలను తెల్పుకున్నారు.

కరీంనగర్ మున్సిపల్ కార్మిక సమ్మె పరిష్కారం

కరీంనగర్, అక్టోబరు 24

కరీంనగరం మున్సిపల్ కార్మికుల సమ్మె గురించి ఈనెల 20న లేబర్ ఆఫీసు' సంప్రదింపుల సమావేశం జరిగింది.

మున్సిపల్ స్పెషల్ ఆఫీసరు, కార్మిక సంఘం తరపున శ్రీ బి. సిద్దం చర్చలలో పాల్గొన్నారు.

కార్మికుల విషయంలో జరుగుతున్న లోపాలను సవరిస్తానని, కార్మికులకు వెంటనే బట్టలు, నూనె, సబ్బులు, తుండుగుడ్డలు తదితర అలవెన్సులు ఇచ్చే ఏర్పాటు చేస్తానని, కార్మికులకు అవసరమైన పరికరాలు తదితర సౌకర్యాలు కల్పిస్తానని హామీ మున్సిపల్ ఆఫీసరు యిచ్చిన మీదట సమ్మె విరమణకు అంగీకారం కుదిరింది. కార్మికుల చేత అధికారుల ఇండ్లలో వెట్టి చేయించుకొనే పద్ధతిని సైతం మానడానికి అంగీకరించారు.

(వి. వి.)

రమణక్కపేటలో పబ్లిక్‌కాల్ ఆఫీసు ఏర్పాటుకు డిమాండ్

రెడ్డిగూడెం, అక్టోబరు 28

కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలో నూజివీడుకు 12 మైళ్ళలోవున్న ప్రముఖ వ్యాపార కేంద్రం రమణక్కపేటలో పబ్లిక్ కాల్‌ఆఫీస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీ జె. రాఘవేంద్రరావు ఒక ప్రకటన చేశారు.

రమణక్కపేట పలు కార్యకలాపాలకు కేంద్రము. పరిసర గ్రామాలకు ముఖ్యమైన వాణిజ్య కేంద్రమని. ఇలాంటి కేంద్రానికి పబ్లిక్ టెలిఫోన్ సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజలకు,వ్యాపారులకుచాలా ఇబ్బందిగా వుందని ఆయన తెలిపారు.

మిర్చి, పొగాకు, వేరుశనగ మున్నగు వాణిజ్యపంటలకు ఇది కేంద్రమని. ప్రతిరోజు మద్రాసు హోస్పేట, బెంగుళూరు నగరాలకు సరుకు లారీల్లో పెద్ద ఎత్తున ఎగుమతిఅవుతుంటుంది,ఇలాంటి పరిస్థితిలో మార్కెట్ ధరలు తెలియక బ్రోకర్లు అడిగినరేటుకే సరుకును విడుదలచేయటం వల్ల రైతాంగం నష్టపడుతున్నదనితెలిపారు.

1962నుండి ఈ కేంద్రానికి టెలిఫోను సౌకర్యం ఏర్పాటుచేయమని కోరుతున్నప్పటికి, తపాలాశాఖ ప్రభుత్వానికి నష్టం రానిదే ఏర్పాటు చేయాలని కోరింది. దీనికి [illegible] రమణక్కపేట సర్పంచ్ [illegible] రెండు సంవత్సరములవరకు [illegible] ఆఫీసరు [illegible] పోవాన్ని ఆయన తన ప్రకటనలో విమర్శించారు.

విశాలాంధ్ర

ఎక్కడి గొంగళి అక్కడే!

జబల్పూర్ అ. భా. కాంగ్రెసు కమిటీ సమావేశంలో కాంగ్రెస్ అధినేతలు తమ దివాళాకోరు రాజకీయాలను మరొకసారి నిరూపించుకున్నారు తమకున్న మురా తగవులు ఎలాంటివైనా ప్రజలను మోసపుచ్చడంలో మాత్రం తామంతా ఒక తాటిపై నిలబడతామని ప్రదర్శించుకున్నారు

క్రిందటి సమావేశంలో ప్రయివేట్ బ్యాంకులపై సోషల్ కంట్రోల్ అమలు జరిపేందుకు మూడు నెలల వ్యవధిని కోరిన ఆర్థిక మంత్రి మురార్జీ ఈ సారి ఆరు నెలల గడువు కోరారు బ్యాంకుల జాతీయ కరణకు సుముఖుడనని చాటుకొన్న కాంగ్రెసు అధ్యక్షుడు నోరు మెదపలేదు

జనరల్ ఇన్సూరెన్సు జాతీయకరణ విషయం ఇంకా పరిశీలించాలనీ ప్రస్తుతానికి సాధ్యంకాదనీ వాయిదా వేశారు. మాజీ సంస్థానాధీశుల భరణాల రద్దు విషయం వారితో సంప్రదించాలని హోంమంత్రికి సలహాయిచ్చారు. పట్టణాలలో ఆస్తులకు పరిమితి విధింపు. భూసంస్కరణలు వగైరా రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయాలని ఆర్థికమంత్రి కప్పదాటు వేశారు

జబల్పూరు సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజు నాడార్. ప్రధాన మంత్రి ఇందిరాగాంధి తామా దశసూత్ర పథకానికి అనుకూలరమని తిరిగి ప్రకటించారు. కాని పథకంలోని కార్యక్రమాన్నంతటికీ తిలోదకాలిచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతుంటే వారికి ఎలాంటి అభ్యంతరం కన్పించలేదు

ఆహారంలో స్వయం సమృద్ధిని 1970–71 నాటికి సాధించాలనే తీర్మానాన్ని, మత కల్లోలాలను తదితర విచ్ఛిన్న ధోరణులను అణచివేయాలని మరో తీర్మానాన్ని చేయడంతో జబల్పూరు సమావేశం ముగిసింది

ఆహార స్వయం సమృద్ధిని సాధించాలన్న లక్ష్యం ఇరవై సంవత్సరాలుగా చెబుతున్నదే; ఎందువల్ల దీన్ని సాధించలేకపోయామన్న ఆత్మ విమర్శనా దృష్టి ఇంత కాలం ప్రభుత్వాధినేతలుగా వుంటున్న కాంగ్రెసు నాయకత్వానికి లేనపుడు ఆ తీర్మానానికి విలువ శూన్యం.

అలాగే మతకల్లోల తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ యస్ కె. పాటిల్ ఉపన్యాసంలోగాని, చర్చలలో కాని ఈషణ్మాత్రం నిజాయితీ కన్పించదు తీర్మాన ప్రతిపాదకుడైన పాటిల్ స్వయంగా బొంబాయిలో శివసేనలాంటి సంస్థను ప్రోత్సహించాడు. దక్షిణాది పౌరులపై దౌర్జన్యాలు జరుపుతుంటే కాంగ్రెసు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉపేక్ష వహించింది.

ఈ మధ్య మతకల్లోలాలు జరిగిన రాంచీనగరంలో కాంగ్రెసు వాదులు జనసంఘీయులతో కలసి దారుణ హింసాకాండకు పూనుకున్నారు. అలాంటి అక్రమ చర్యల్లో పాల్గొన్న తమ పార్టీ వారిని మందలించకుండా కాంగ్రెసు నాయకత్వం తాము జాతీయ సమైక్యతను, మత సామరస్యాన్ని కోరుతున్నామని చెప్పే మాటలకు. చేసే తీర్మానాలకు ఎలాంటి విలువ వుండదు

ఇంతకీ జబల్పూరు సమావేశంలో కాంగ్రెసు నాయకత్వం సాధించిన ఫలితాలు ఏమిటి? అంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్న చందంగా తయారయింది బ్యాంకుల జాతీయకరణకు నాయకత్వాన్ని ఒప్పించవచ్చని ఆశలు పెట్టుకున్న ప్రజాస్వామ్యవాదులు ఇక ముందైనా వాస్తవాన్ని గుర్తించ వలసి వుంటుంది.

దేవరకొండ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

తాలూకాలోని శాఖామహాసభల డిమాండ్

దేవరకొండ, అక్టోబరు 29

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలని తాలూకాలోని కమ్యూనిస్టుశాఖల మహాసభలు డిమాండ్ చేశాయి

అక్టోబరు 20 వ తేదీనుండి 22 వ తేదీ వరకు ఎర్మటపల్లి, ఎరగుంటపల్లి, వావినకొల్లు, బొద్దుపల్లి, బ్రాహ్మణపల్లి కందుకూర్ తదితర గ్రామ పార్టీ శాఖల మహాసభలు జరిగాయి

జిల్లా పార్టీ నాయకులు శ్రీయుతులు వల్లా పర్వతరెడ్డి, వి. నారాయణరావు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. రామశర్మ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పి. కృష్ణారెడ్డి ఈ మహాసభలలో పాల్గొని రాజకీయ నివేదిక యిచ్చారు.

వర్మిటపల్లిశాఖ కార్యదర్శిగా శ్రీ పి. కృష్ణారెడ్డిని, య్యారగుంటపల్లిశాఖ కార్యదర్శిగా శ్రీ వై వెంకట్రామరెడ్డి వావినకొల్లు శాఖాకార్యదర్శిగా శ్రీ డి. నారాయణరావు కందుకూర్‌శాఖ కార్యదర్శిగా శ్రీ బి రామశర్మ ఆయా గ్రామ శాఖల మహాసభలలో ఎన్నికయ్యారు

అక్టోబరు 20 వ తేదీన ఎర్మిటపల్లి, 21వ తేదీన య్యారగుంటపల్లి, 22వ తేదీన కందుకూర్ గ్రామాలలో ఊరేగింపులు బహిరంగ సభలు జరిగాయి పై సభలలో 3 వేలమంది ప్రజలు పాల్గొన్నారు.

ఈ బహిరంగ సభలలో జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వల్లా పర్వతరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి రామశర్మ, తాలూకా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ పి కృష్ణారెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల గురించి ప్రసంగించారు

కరువు పరిస్థితి

దేవరకొండ తాలూకాలో ఈయేడాది సక్రమంగా వర్షాలు పడనందున ప్రధాన ఆహార పంటలైన సజ్జ జొన్న మాడిపోయినవి. కొన్ని గ్రామాలలో చొప్ప పీకి పశువులకు వేశారు. కనీసం విత్తనాలకు సరిపడాకూడ ధాన్యం రాలుబడి కాలేదు బావులలో నీరు లేనందున బావుల క్రింద పైర్లు చెరువులలో నీరులేనందున వరి వరి పండలేదు మంచినీటి బావులలో కూడ నీరు లేదు.

ఒకవైపున కరువు పరిస్థితులు యిలా తాండవిస్తుండగా రివెన్యూ అధికార్లు తక్కావీ బకాయీల వసూళ్ళకు పూనుకోవటం అక్రమమని శాఖా మహాసభలు తెలిపాయి

ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దేవరకొండ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించి భూసిస్తులను మాఫీ చేయాలని తక్కావీ వసూళ్ళను వాయిదా వెయ్యాలని. కరువు పనులు ప్రారంభించాలని కోరుతూ ఆయాశాఖల మహాసభలు తీర్మానించాయి.

కాన్పూర్-ఝాన్సీ రైలు దోచివేత

ఝాన్సీ, అక్టోబరు 29

కాన్పూర్-ఝాన్సి రైలును నేడుఉదయం ఒక దొంగలముఠా పామా స్టేషన్ సమీపంలో దోచారు.

పామా స్టేషన్‌లో రైలుబండిని ఎక్కిన ఈ దొంగలగుంపు స్టేషన్ నుండిబండిబయలు దేరిన వెంటనే దోయటం మొదలు పెట్టారు.

తమను ఎదిరించిన ఒక రక్షక భటుని పొడిచి దోపిడి పూర్తి అయిన తరువాత అలారం గొలుసులాగి బండిదిగి వెళ్ళిపోయారు.

పటిష్టవంతమైన ప్రజా సంఘాలు

కమ్యూనిస్టు శాఖల మహాసభల కార్యక్రమం

విజయవాడ, అక్టోబరు 30

రాష్ట్రంలో పటిష్టవంతమైన ప్రజా సంఘాలను నిర్మించాలని కమ్యూనిస్టుపార్టీ శాఖల మహాసభలు కార్యక్రమం గైకొన్నాయి.

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా పెదపాలెం గ్రామశాఖా మహాసభ ఈనెల 25 వ తేదీన శ్రీ కొల్లారు శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తాలూకాపార్టీ నాయకులు శ్రీ ఖాసింఖాన్ హాజరయ్యారు.

కూలిదండు ప్రదర్శనకు ఒకరిని పంపాలి. వ్యవసాయ కార్మికసంఘం సభ్యత్వం 50 చేర్పించాలని. కూలిదండు మహాజరుపై వంద సంతకాలు సేకరించాలని, విశాలాంధ్ర పత్రికను తెప్పించాలని మహాసభ నిర్ణయించింది.

శ్రీ మిక్కిలినేని వెంకటేశ్వరరావును శాఖ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

గొలనుకొండ

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా గొలనుకొండ గ్రామ పార్టీ మహాసభ శ్రీ బందారపు చినవీరయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ బందారపు చిన వీరయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

విశాలాంధ్ర పత్రికకు సంవత్సర చందా కట్టాలని, వ్యవసాయ కార్మిక సంఘంలో 200 మంది సభ్యులను చేర్చాలని తీర్మానించారు.

తాలూకా పార్టీ మహాసభకు 6 గురు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

అదే రాత్రి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన ఊరేగింపు అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభకు శ్రీ బందారపు చిన వీరయ్య అధ్యక్షత వహించారు

సభలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి. జిల్లా నాయకులు శ్రీ కె. రామచంద్రారెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎరెడ్డి చెన్నారెడ్డి ప్రసంగించారు. సభ అనంతరం బేగంపేట దళంవారిచే బుర్రకథచెప్పబడింది.

టంగుటూరు

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా టంగుటూరు గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ ఈనెల 14 వ తేదీన జరిగింది. సమావేశానికి తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కాయితి పీరారెడ్డి హాజరయ్యారు.

శాఖ కార్యదర్శిగా శ్రీ అల్లంపల్లి నారాయణ, సహాయ కార్యదర్శిగా చాకలి లింగయ్యలు ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రిక తెప్పించాలని, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం 200 చేర్పించాలని తీర్మానించారు

తాలూకా మహాసభకు 10 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

పారుపెల్లి

భువనగిరి తాలూకా పారుపెల్లి శాఖా మహాసభ శ్రీ ఎడ్లపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. శాఖ కార్యదర్శిగా శ్రీ పంచ లింగారెడ్డి సహాయ కార్యదర్శిగా శ్రీ భూపతి నరసయ్య ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రిక తెప్పించాలని, వ్యవసాయ కార్మికసంఘం సభ్యత్వం 200 చేర్పించాలని నిర్ణయం గైకొన్నారు.

తాలూకా మహాసభకు 10 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు

కుర్రారం

భువనగిరి తాలూకా కుర్రారం గ్రామ శాఖ మహాసభ శ్రీ వల్లూరి నరసయ్య అధ్యక్షతన జరిగింది.

శాఖ కార్యదర్శిగా శ్రీ వల్లూరి నరసయ్య సహాయ కార్యదర్శిగా శ్రీ వంగా రాజయ్య ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు సంవత్సరంచందా కట్టాలని, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం 100 చేర్పించాలని తీర్మానించారు.

తాలూకా మహాసభకు 10 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

బొందుగుల

భువనగిరి తాలూకా బొందుగుల గ్రామ పార్టీ మహాసభ శ్రీ గాలయ్య అధ్యక్షతన జరిగింది.

శాఖ కార్యదర్శిగా శ్రీ గుండ సాని నందయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ హబీబుద్దీన్ ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు సంవత్సర చందా కట్టాలని, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం 200 చేర్పించాలని తీర్మానించారు.

వ్యవసాయ కార్మికసంఘం కన్వీనరుగా శ్రీ హబిబుద్దీన్‌తో ముగ్గురితో ఉపసంఘాన్ని నియమించారు

తాలూకా మహాసభకు 18 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

నమిలె

భువనగిరి తాలూకానమిలె గ్రామ పార్టీ మహాసభ శ్రీ గవ్వల బిక్షపతి అధ్యక్షతన జరిగింది.

శాఖ కార్యదర్శిగా శ్రీ వేదాటి వీరయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ గవ్వల బిక్షపతి ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు చందాకట్టాలని. వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం 150 చేర్పించాలని నిర్ణయం గైకొన్నారు.

తాలూకా మహాసభకు 14 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

మహాసభలో భువనగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కాయితి పీరారెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీ బొందుగుల నారాయణరెడ్డి పాల్గొని రాజకీయ నివేదిక యిచ్చారు

కంటంగూడెం

భువనగిరి తాలూకా కంటంగూడెం గ్రామ పార్టీ మహాసభ శ్రీ చింతవందు సత్తయ్య అధ్యక్షతన జరిగింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ కె. లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు అర్ధ సంవత్సర చందా కట్టాలని, వ్యవసాయ కార్మిక సంఘంలో 25 మందిని చేర్పించాలని నిర్ణయించారు.

తాలూకా మహాసభకు ఇద్దరు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

ధనురెడ్డి గూడెం

భువనగిరి తాలూకా ధనురెడ్డి గూడెం గ్రామపార్టీ శాఖా మహాసభ శ్రీ వీరమాదయ్య అధ్యక్షతన జరిగింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ గోపాల సిద్దయ్య సహాయ కార్యదర్శిగా శ్రీ కల్లూరు రామిరెడ్డి ఎన్నికైనారు.

విశాలాంధ్ర పత్రికకు అర్ధ సంవత్సర చందా కట్టించాలని, కూలిదండు ప్రదర్శనకు 25మందిని పంపాలని నిర్ణయించారు.

తాలూకా మహాసభకు 13 గ్గురు ప్రతినిధులను ఎన్నుకున్నారు.

తూర్పుగూడెం

భువనగిరి తాలూకా తూర్పుగూడెం గ్రామశాఖ మహాసభ శ్రీ దూసట్టి రాజయ్య అధ్యక్షతన జరిగింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ దూసటి రాజయ్య సహాయ కార్యదర్శిగా శ్రీ గాజరాజు రామస్వామి ఎన్నికయ్యారు.

విశాలాంధ్ర పత్రికకు 3 మాసముల చందా కటాలని, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వం 200 చేర్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

తాలూకా మహాసభకు 10 మంది ప్రతినిధులను ఎన్నుకున్నారు.

బహద్దూర్ పేట

భువనగిరి తాలూకా బహద్దూరుపేట గ్రామశాఖ మహాసభ శ్రీ కోట అయిలయ్య అధ్యక్షతన జరిగింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ జి. మల్లారెడ్డిని ఎన్నుకున్నారు.

విశాలాంధ్ర పత్రికకు 6మాసముల చందా కట్టాలని. తాలూకా మహాసభకు 8 మంది ప్రతినిధులను పంపాలని నిర్ణయించారు.

పై మహాసభలకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వరెడ్డి చెన్నారెడ్డి కార్యవర్గసభ్యులు శ్రీ జి. చంద్రారెడ్డి హాజరయ్యారు

రామచంద్రపురం

వరంగల్ జిల్లా మహబూబాబాద్ తాలూకా రామచంద్రపురం గ్రామ పార్టీ శాఖామహాసభ అక్టోబరు 24 వ తేదీన శ్రీ సోపల్లి అధ్యక్షతన జరిగింది.

శాఖా కార్యదర్శిగా శ్రీ బాణోతు అర్జును ఎన్నుకున్నారు.

శ్రీ యం. వెంకటమల్లు ఈ మహాసభకు హాజరై జిల్లా పార్టీ నిర్ణయాలను వివరించారు.

జయ్యారం

వరంగల్‌జిల్లా మహబూబాబాద్ తాలూకా జయ్యారం గ్రామశాఖ మహాసభ ఈనెల 22 న శ్రీ యెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. శాఖ కార్యదర్శిగా శ్రీ సంగు నర్సయ్య మరి పదిమందితో కార్యవర్గం ఎన్నికైంది. తాలూకా మహాసభకు 20 మంది ప్రతినిధులు ఎన్నికైనారు. కూలిదండు యాత్రకు 17 మందిని పంపాలని మహాసభ నిర్ణయించింది.

తట్టుపల్లి

వరంగల్ జిల్లా మహబూబాబాద్ తాలూకా తట్టుపల్లి గ్రామశాఖ మహాసభ ఈ నెల 23న దొంతు భిక్షం అధ్యక్షతను జరిగింది. శాఖా కార్యదర్శిగా శ్రీ బొమ్మెన వెంకటయ్య మరిముగ్గురితో కార్యవర్గం ఎన్నికైంది.

పై గ్రామ శాఖ లన్నింటికీ తాలూకా సమితి తరపున శ్రీ యం. వెంకటమల్లు హాజరై జిల్లా కమిటీ నిర్ణయాలను వివరించారు.

తమ్మడపల్లి

వరంగల్ తాలూకా తమ్మడపల్లి గ్రామ శాఖ సమావేశం ఈ నెల11 న శ్రీ మారేపల్లి ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి తాలూకా సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె రాజమల్లు,తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మహబూబ్ హాజరై కూలిదండు. విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపు మున్నగు సమస్యలను వివరించారు.

తదనంతరం శ్రీ మారేపల్లి ఎల్లయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీయుతులు యం. మహబూబ్. కె. రాజమల్లు ప్రభృతులు ప్రసంగించారు. శాఖ కన్వీనరుగా శ్రీ మారేపల్లి సోమయ్య సమితి సభ్యులుగా రంగునర్సయ్య. మారేపల్లి ఎల్లయ్య. అన్నెపు దర్గయ్య లోకిని ఎల్లయ్య, కూరపాటి రాములు, పొట్టిచెర్ల నర్సయ్య ఎన్నికైనారు.

మహాసభ నిర్వహణకు కూరపాటి రాయిలు. అన్నెపు దర్గయ్య బాధ్యత తీసుకొని 4 బస్తాలు ధాన్యం సేకరించారు. విశాలాంధ్ర చందాలకు కార్యక్రమం తీసుకొబడింది

బహిరంగసభ అనంతరం గ్రామయువజన మండలి వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసింది.

బెంగాల్లో శాంతిభద్రతలకు భంగంలేదు

మద్రాసులో జ్యోతిబాసు వెల్లడి

మద్రాసు, అక్టోబరు 28

పశ్చిమబెంగాల్లో శాంతి భద్రతల కేమీ లోటులేదని ఎర్చినబెంగాల్ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నేడిక్కడ చెప్పారు.

ఆయన రెవెన్యూమంత్రి హరికిషన్ కోనార్‌తో సహా కలకత్తానుండి మార్క్సిస్టు కేంద్ర కమిటీ సమావేశానికై కాలికట్ వెళ్తూ మధ్యలో ఇక్కడ ఆగారు.

ఆర్థిక తిరోగమనం మూలంగా రాష్ట్రంలోని ఇంజనీరింగ్‌పై ఆధారపడివున్న పరిశ్రమలు దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పరిస్థితులపై గోరంతలు కొండంతలుచేసి రిపోర్టులు వస్తున్నవని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆశయం ఉత్పత్తి హెచ్చింపేగాని సమ్మెలు లాకౌట్లు మాత్రం గావు అని ఆయన అన్నారు.

వచ్చే నెల ఒక సమావేశాన్ని ఏర్పరచి కార్మికులకు మేనేజ్‌మెంటుకు మధ్య వివాద పరిష్కారానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన తెలిపారు.

ప్రధానికి స్వర్ణకారుల వినతి పత్రం

జబల్పూర్ అక్టోబరు 28

తమ 25 కోర్కెలను డిమాండ్ చేస్తూ 12 మందితోకూడిన అఖిలభారత స్వర్ణకారుల ప్రతినిధివర్గం నేడు ప్రధాని ఇందిరా గాంధికి మెమొరాండం సమర్పించారు.

స్వర్ణకారుల పరిశ్రమను కుటీర పరిశ్రమగా గుర్తించాలని. అంతర్జాతీయ ధరపై బంగారం దిగుమతి చేయాలని విదేశాల్లో భారత్‌లోతయారైన బంగారు నగలవిదేశాలలో అమ్ముఏర్పాటుగావించాలని మున్నగు కోర్కెలు ఆమెమొరాండంలో పేర్కొన్నారు.

తమ కోర్కెలను పరిశీలించుతానని ప్రధానమంత్రి హామి యిచ్చారు.

ఈ ఉదయం 3000 స్వర్ణకారులు పెద్ద ప్రదర్శనతో ఎ. ఐ. సి. సి. సమావేశ స్థలానికి పోవుచుండగా పోలీసులు సమావేశ స్థలానికి ఒక ఫర్లాంగు దూరంలో ప్రదర్శనను ఆపివేశారు. ప్రతినిధివర్గం ప్రధానిని కలుసుకొని మెమొరాండం సమర్పించుటకు అనుమతిచ్చారు.

కేరళ పారిశ్రామికీకరణను మార్క్సిస్టు పార్టీ వ్యతిరేకిస్తుందట

మార్క్సిస్టు మంత్రి ఇంబిచ్ బావా ధోరణి

కాలికట్. అక్టోబరు 28

జపాన్ సాయంతోగానీ భాగస్వామ్యంతోగానీ, తమ రాష్ట్రాన్ని పారిశ్రామికీకరణ చేయడానికి తమ పార్టీ వ్యతిరేకం అని మార్క్సిస్టు మంత్రి శ్రీ ఇంబిచ్ బావా నేడిక్కడన్నారు.

జపాన్ అమెరికా తొత్తు అనీ అలాంటి దేశంతో సహకారం అంటే నయావలస వాదాన్ని తెచ్చిపెట్టుకోవడమేనని అన్నారు.

శ్రీ బావా పత్రికలవారితో ప్రసంగిస్తూ, మార్క్సిస్టులు వ్యతిరేకించినా ప్రభుత్వం కేరళ పారిశ్రామిక విధానాన్ని అమలుపరచుతుందని పరిశ్రమల మంత్రి చెప్పారనీ. అది ఎలా అమలు జరుగుతుందో చూస్తాం అని బెదిరించారు

పించనుదారుల భృతి హెచ్చింపు

కేరళరోడ్డు రవాణా సంస్థ ప్రకటన

తిరువనంతపురం. అక్టోబరు 28

కేరళ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ తన పింఛనుదారులకు ఉపకార వేతనం హెచ్చించింది. ఈ హెచ్చింపు వచ్చే జనవరినుండి అమలులోకి వస్తుంది.

నెలకు రు 25 పొందే పింఛనుదారు రు 30 పొందుతారు.

మళయాళ మనోరమపై దుండగుల దాడి

కాలికట్. అక్టోబరు 27

కేరళ ఐక్య సంఘటన సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ ఎ. రామవన్ మళయాళ మనోరమపై దుండగులు జరిపిన దాడిని విమర్శించారు.

వార్తా పత్రికలను కాలిచ్చేయుట విప్లవం కాదు అని ఒక పత్రికాగోష్ఠిలో అన్నారు.

తిరువనంతపురంలో దేవాలయ సిబ్బంది కార్యదర్శి నిరశనం

కేంద్ర కరువుభత్యం కోసం

తిరువనంతపురం. అక్టోబరు 28

తిరువనంతపురంలోని పద్మనాభస్వామి దేవాలయోద్యోగులకు కేంద్ర కరువుభత్యం, తదితర కోర్కెలకోసం మార్క్సిస్టుల నాయకత్వాన పనిచేస్తున్న ఆ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి కరమన్ సోమన్ నేడు యిక్కడ నాల్గవరోజు నిరశన వ్రతం చేస్తున్నారు

కరమన్ సోమన్ ఆందోళన అన్యాయమని తెలియజేస్తూ అదే దేవాలయ ఉద్యోగులకు చెందిన మరో మూడుసంఘాల సంయుక్త ఆధ్వర్యాన యిద్దరు ఉద్యోగులు నిరశన వ్రతం చేస్తున్నారు.

మద్రాసులో హిందీ వ్యతిరేక విద్యార్థుల ప్రదర్శన

మద్రాసు, అక్టోబరు 29

నగరంలోని అన్ని కళాశాలల నుండి 5 వేల మందికిపైగా విద్యార్థులు డి. ఎమ్. కె పతాకాలను చేబూని హింది వ్యతిరేక నినాదాలిస్తూ కొన్ని ముఖ్య వీధులలో ఊరేగింపు జరిపారు.

ఈ విద్యార్థులు ఈ రోజు సాయంత్రం ఒక సభ జరుపనున్నారు. ఆసభలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ప్రసంగిస్తారు.

మిశ్రా రాజీనామావల్ల ఏర్పడిన పరిస్థితులపై కామరాజ్‌తో చర్చ

మిశ్రా అనుకూల, వ్యతిరేక ముఠాలచే

జబల్‌పూర్, అక్టోబరు 28

మధ్యప్రదేశ్ కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి శ్రీ డి పి. మిశ్రా రాజీనామా యిచ్చినందువల్ల ఏర్పడిన పరిస్థితిపై నేటి రాత్రి కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజుతో మధ్యప్రదేశ్‌లోని కాంగ్రెసు సభ్యులు ముఠాలవారీగా వెళ్ళి చర్చలు జరిపారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడితే. కాంగ్రెసు నుండి వైదొలగిన శాసన సభ్యులను తిరిగి కాంగ్రెసుపార్టీలో చేర్చుకోరాదని మిశ్రా అనుకూల ముఠా నాయకుడు, మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ యస్ యన్ ముల్లా చెప్పినట్లు తెలుస్తోంది.

కాంగ్రెసు నుండి వైదొలగిన సభ్యులను కూడా చేర్చుకుని, కొత్తనాయకుణ్ణి ఎన్నుకోవలసిందిగా యస్. సి. శుక్లా నాయకత్వం క్రిందవెళ్ళిన ముఠాకు కామరాజు అనుమతి యిచ్చారు.

చైనా రైతులపై సైనిక వత్తిడి

మాస్కో. అక్టోబరు 28

చైనా రైతులు ధాన్యం పండించేందుకు వత్తిడి చేయవలసిందిగా చైనా సైన్యానికి ఆదేశాలు యివ్వబడ్డాయని టాస్ నేడు ప్రకటించింది.

సాంస్కృతిక విప్లవం తర్వాత రైతులు తమ కోటాలను పూర్తి చేయలేకపోయారని విమర్శిస్తూ రైతులు స్వార్థపరులుగా తయారయ్యారని వార్తాపత్రిక హాంపే జహపాల్ వ్రాసిందని సోవియట్ వార్తా సంస్థ ప్రకటించింది.

సైన్యాలు పొలంలోనికి తరలించబడ్డాయని. ఈ ఉద్యమంలో బలప్రయోగం అవసరమైందని కూడా ఈ పత్రిక వ్రాసింది.

* * *

టర్కీలో పర్యటిస్తున్న పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అక్టోబరు 29 న అంకారాలో 3 గంటలపాటు జరిగిన సైనిక కవాతును పరిశీలించాడు. ఈయనతోపాటు టర్కీ అధ్యక్షుడు సెనిదెట్ సునా కూడా వున్నాడు.



లేఖలు

వినుకొండ పట్టణంలో రివిజన్ ఆఫీసర్ అక్రమాలు

ఆర్యా!

గుంటూరుజిల్లా వినుకొండ పట్టణమునకు యం ఎల్ పహాదు అనునతని రివిజను ఆఫీసరుగా యిళ్ళ పన్నులు సవరించుటకు గాను జిల్లా కలెక్టరు నియమించారు. అతను యిళ్ళపన్నులను తన యిష్టమువచ్చినట్లు పెంపుదల చేశాడు పన్నులను నిర్ణయించుటలో అతను అనేక అక్రమాలు జరిపినాడు

ఒకే ప్రకారంవున్న ఇళ్ళకు పన్నులలో రు. 40నుండి రు.100వరకు వ్యత్యాసంగా నిర్ణయించినాడు తనకు లంచం ఇంటికి రు. 10 లు యిచ్చిన వారి యిళ్ళ పన్నులు పాతపన్నుకు రు. 4 లేక రు 5 లు కలిపినాడు. తనకు లంచం ఇవ్వనివారి ఇళ్ళకు ఒక్కొక్క యింటికి రు. 100 లు పాత పన్నుకు కలిపి వేసినాడు. తను నిర్ణయించిన యిళ్ళకు పన్నులన్నీ అనేక వ్యత్యాసంతో వున్నవి. తనకు లంచం యివ్వని ప్రతియింటికి పాతపన్నుకు నాల్గురెట్లు 5 రెట్ల దగ్గరనుంచి కొన్ని యిళ్ళకు పాతపన్నుకు 10 రెట్లుగూడా పెంచినాడు. అనేకమంది బీదవారియిళ్ళకు ఒకక్రమపద్ధతి లేకుండాతను అడిగినప్పుడులంచంఇవ్వలేదనే సాకుతో పాత పన్నుకు వంద రూపాయల దాకా కలిపినాడు. ఇందుకు వుదాహరణగా ఒక రైతు కూలి యింటికి పాత పన్ను రు. 11.25 పైసలు రివిజను ఆఫీసరు లంచం యివ్వలేదనే సాకుతో ఆ పన్నును రు. 104.50 గా మార్చినాడు. ఈ రైతు కూలి యిల్లు వూరికి చివరగా దొడ్డ దగ్గర కట్టుకున్న మట్టిమిద్దె. అదే రివిజను ఆఫీసరు వూరికి ముఖ్య బజారులో. పట్టణమునకు మధ్యగానున్న రు.40 000లు(నలభైవేలు) ఖరీదు చేయు. పెద్ద బిల్డింగుకు (పైమట్టి మిద్దెకు నలభై రెట్లు వున్న ఈ యింటికి) రు. 60.00 లు పన్నుగా నిర్ణయించినాడు. పై విధంగా అనేకములయిన అక్రమాలు జరిపినాడు, యింటింటికి అనేక వ్యత్యాసాలతో పన్నులు నిర్ణయించినాడు. పైవిధంగా ప్రతి యింటికి తేడాలు వున్నవి.

కనుక జిల్లా కలెక్టరు యితర పంచాయతీ అధికారులు పై అవినీతిని గమనించి రివిజను ఆఫీసరుమీద తగువర్య తీసుకొని, మరల క్రొత్తగా యింకొకరివిజను ఆఫీసరును నియమించి తిరిగి క్రొత్తగా పన్నులన్నీ సవరించవలసిందిగా ప్రజలు కోరుచున్నారు. లేనిచో బీద, మధ్య తరగతి ప్రజలు అనేక విధములయిన కష్ట నష్టములకు గురికావలసి వస్తుంది. వెంటనే జిల్లా కలెక్టరుగారు సహేతుకమయిన చర్య తీసుకొనవలసిందిగా ప్రజలు ప్రార్థిస్తున్నారు.

పెనుగొండ కోటేశ్వరరావు
వినుకొండ గుంటూరుజిల్లా

దశసూత్ర ప్రణాళికపై జనసంఘ్ విమర్శ

కొట్టాయం, అక్టోబరు 28

బ్యాంకింగ్ సంస్థలపైన సామాజిక అజమాయిషీ. రాజభరణాల రద్దు దశసూత్ర ప్రణాళిక అమలు వగైరా అంశాలను కాంగ్రెసు కార్యవర్గం బెదిరించడంకోసం మాత్రమే వినియోగించు కుంటోందని. సోషలిజంపట్ల వారికి ఏమాత్రంఆసక్తివున్నా ఎప్పుడో పై అంశాలను అమలు జరిపేవారనీ భారతీయ జనసంఘ కార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీజగన్నాధరావు జోషీ నేడు వర్ణించారు

సోషలిస్టు సూత్రాలకు రాజభరణాలు వ్యతిరేకమైతే. 1954 లో ఆవడి కాంగ్రెసులో సోషలిజాన్ని అంగీకరించిన కాంగ్రెసు యింతవరకు రాజభరణాలను ఎందుకు కొనసాగించిందని ఆయన ప్రశ్నించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం

రాష్ట్ర సరిహద్దు వివాదాల పరిశీలనకు

జబల్‌పూర్, అక్టోబరు 28

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం నవంబర్ 18 వ తేదీన నాగ్‌పూర్‌లో జరుగుతుంది ఈ సమావేశం మహారాష్ట్ర. మైసూరు సరిహద్దు తగాదాల విషయమై మహాజన్ కమీషన్ యిచ్చిన సలహాలను పరిశీలిస్తుంది.

మహాజన్ కమీషన్ ఇచ్చిన సలహాలను గురించి మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులు శ్రీ చావన్‌తో చర్చించారు. అయితే శ్రీ చావన్ నాగ్‌పూర్ సర్వసభ్య సమావేశానికి హాజరగుట లేదు.

బాలల సంక్షేమంపట్ల ఆచరణాత్మక వైఖరి

కేంద్రమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ. అక్టోబరు 28

బాలల సంక్షేమం విషయంలో ఆచరణాత్మక విధానాన్ని అవలంబించాలని కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పుల్ రేణుగుహా నేడు విజ్ఞప్తి చేశారు.

పునర్నిర్మించబడిన బాలల సంక్షేమసంఘ తొలి సమావేశాన్ని ప్రారంభిస్తూ మంత్రి పై విజ్ఞప్తి చేశారు.

1968 లో పబ్లిక్ రంగంలో తయారైన మందులఅమ్మకం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ప్రభుత్వ రంగంలో మూడు కేంద్రాలలో తయారవుతున్న శస్త్రచికిత్సాపరికరాలు. ఔషధాలు వచ్చే సంవత్సరం మార్కెటుకో అమ్మకానికి వస్తాయనిభారతడ్రగ్స్. ఫార్మాస్యూటికల్స్ అధ్యక్షులు శ్రీ ఇంద్రజిత్‌సింగ్ తెలియజేశారు.

1968 సంవత్సరపు మొదటి భాగంలో ఋషికేశ్‌లోని రసాయనిక ఔషధ తయారీ కేంద్రం ఔషధాలు తయారు చేయుటంతో పరిపూర్ణతను పొందగలదని చెప్పారు.

మార్కెటులో ప్రస్తుతంఉన్న ఔషధాలతో సమానంగా వాటి ధరలు కూడా ఉండగలవని తెల్పారు.

మందుల షాపులపై పోలీసుల దాడి

కాన్‌పూర్, అక్టోబరు 28

నేడుఇక్కడ పోలీసులుమందుల షాపులపై జరిపిన దాడులలో నలుగురు బోగస్ వ్యాపారులను వారికిచెందిన 10మంది రక్షకభటులను అరెస్టు చేశారు. వీరినుండి పోలీసులు మత్తుమందులను వశపరుచుకున్నారు.

బి. ఇ. సప్లిమెంటరీ పరీక్షార్థులకు సూచన

ఉస్మానియావిశ్వవిద్యాలయం ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 27

ఉస్మానియా విశ్వవిద్యాలయం కౌన్సిల్ డిసెంబరు నెలలో జరుగబోవు బి. ఇ. సప్లిమెంటరీ పరీక్షకు హాజరుగుచున్న సంవత్సర విద్యార్థులు క్రింద చూపిన విషయములో పరీక్ష ఇవ్వఅవసరంలేదని నేడు ప్రకటించింది.

బి. ఇ. 1/5 ఇంజనీరింగ్ మెటీరియల్ బి ఇ 2/5 (ఎ) సర్వేయింగ్ 1 (బి) ఎలిమెంట్స్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ మరియు (సి) ఎలిమెంట్స్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్.

విజయనగరంలో శాస్త్రీయ మణిపూరి నృత్య ప్రదర్శనలు

విజయనగరం. అక్టోబరు 17

విజయనగరం హిస్టటల్ హాలులో శ్రీ గీతా నృత్య కళా మందిర్‌వారి సహాయార్థం శాస్త్రీయ మణిపూరి నృత్య ప్రదర్శనములు "జవేరీ సిస్టర్సు" బొంబాయివారిచే ఈ నెల 11 వ తేదీ రాత్రి ప్రదర్శింపబడినవి.

వీరు అమెరికా. రష్యా, బ్రిటన్ తదితర 20 దేశాలలో ప్రదర్శనలిచ్చి భారతీయ కళా సంస్కృతికి ప్రతిబింబమైన. చైతన్య మహాప్రభు సృష్టించి ప్రసాదించిన "మణిపూరి" నృత్య కళా సంప్రదాయ విశిష్టతను తెలియచేసి, విదేశ. స్వదేశ నాయకుల అభినందనలు ప్రపంచ పత్రికల ప్రశంసలందుకొన్న భారతీయ మణిపూరి సోదరమణులు.వారి ప్రదర్శనలు అనేక మందిని ఆనందింపచేసినవి.

(వి. వి.)

పెడనగల్లులో చెడుగుడు పోటీలు సమాప్తి

పెడనగల్లు అక్టోబరు 20

కృష్ణాజిల్లా మొవ్వ పంచాయితి సమితి పెడనగల్లుగ్రామ సర్దార్ పటేల్ యువజన సంఘ ఆధ్వర్యమున జిల్లా యువకులకు చెడుగుడు. బాల్ బాడ్మింటన్ ఆటల పోటీలు గత నాలుగు రోజులుగా నిర్వహించబడ్డాయి ఆఖరు రోజు జరిగిన కార్యక్రమమునకు బ్లాకుస్థాయి యువజన సంఘ అధ్యక్షులు శ్రీ కోనేరు నరసింహారావు అధ్యక్షత వహించారు. సభను ప్రజా సంబంధాల సహాయ అధికారి శ్రీ బి. ఆర్థర్‌పాల్ ప్రారంభించారు. శ్రీయుతులు కోనేరు లోకేశ్వరరావు. లింగం నాగేశ్వరరావు పుపన్యసించారు.

కూచిపూడి పోలీసు యిన్‌స్పెక్టరు శ్రీ ఎస్. హరినారాయణశాస్త్రి బహుమతులను పంచారు. చెడుగుడులో అగిరిపల్లి యువకులు విన్నర్సుగాను, బాల్ బాడ్మింటన్‌లో నిడుమోలు యువకులు విన్నర్సుగాను గెలుపొందారు.

రళ ఐక్య సంఘటన పక్షాలపై మార్క్సిస్టుల దూషణలు

ారి ఐక్యతా విఘాత ప్రకటనలకు రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శివర్గం నిరసన

ి పా. ి నెం. వైఖరిని ప్రజలు ంచబోరని హెచ్చరిక

తిరువనంతపురం, అక్టోబర్ 29

ఐక్యసంఘటన ప్రభుత్వంలోని పక్షాలమధ్య ఐక్యతను పటిష్టంచేస్తూ కేరళప్రజలకు సుఖప్రదమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికిబదులుగా, మార్క్సిస్టుపార్టీ ఐక్యసంఘటన ప్రభుత్వం లోని యితర పక్షాలపై నిరంతరం దుమ్మెత్తిపోస్తున్నదని కేరళ కమ్యూనిస్టు కార్యదర్శివర్గం నేడు విమర్శించింది.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది.

జపాన్ సహకారంతో కేరళలో పరిశ్రమలు యేర్పాటు చేసేందుకు గల అవకాశాలను కనుగొనేందుకు జపాన్ వెళ్ళిన కమ్యూనిస్టు మంత్రి తిరిగి వచ్చీరావడంతోనే జపాన్ భాగస్వామ్యానికి తాము వ్యతిరేకులమని మార్క్సిస్టు నాయకులు బహిరంగంగా ప్రకటనలు ప్రారంభించారు.

పరిశ్రమల మంత్రి జపాన్ వెళ్ళడం మంత్రివర్గానికి తెలుసు మంత్రివర్గం అనుమతి పైనే ఆయన వెళ్ళారు. మంత్రివర్గంలో మార్క్సిస్టు ప్రతినిధులు వున్నారు. పరిశ్రమలమంత్రి మంత్రివర్గానికి సమర్పించనున్న నివేదికను చూసేంత వరకైనా మార్క్సిస్టులకు ఓర్పు లేకపోయింది. ఇలాంటి కుత్సితమైన దాడులు ఐక్యతను కాపాడలేవు.

ఆహార సమస్య

రాష్ట్ర ప్రభుత్వం తన స్వంత విధులను నిర్వర్తించకుండా, ఆహార సమస్యపైగానీ లేక యితరరాష్ట్ర సమస్యలపైగానీ కేంద్రం మీదనే నింద వేయడానికి మార్క్సిస్టుపార్టీ ప్రయత్నించు చున్నది. ఈ సమస్యల పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వానికి ఏ మాత్రం బాధ్యత వున్నదని వారు అంగీకరించరు మార్క్సిస్టుల ఈ వైఖరి మాకు అంగీకార యోగ్యం కాలేదు ప్రజలు దీన్ని అంగీకరించరు.

ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని పచ్ఛిన్నం చేస్తూ తమపై బహిరంగ దాడులు జరుపుతూ కాంగ్రెస్‌కు యితర అభివృద్ధి నిరోధకులకు కమ్యూనిస్టుపార్టీ యస్. యస్. పి. సహాయపడుతున్నాయన్న మార్క్సిస్టుల ఆరోపణలకు కార్యదర్శివర్గం తీవ్ర నిరసన తెలియజేసింది.

సుందరయ్యకు జ్ఞానోదయం?

ప్రజా ఉద్యమాల ద్వారానే పాలకపార్టీని కూల్చదోయ గలమని వెల్లడి

కాలికట్, అక్టోబరు 29

దేశంలో పాలక పార్టీని కూల్చదోయడానికి దగ్గర మార్గాలేమీ పనికిరావు. ప్రజా ఉద్యమాలు, పోరాటాల ద్వారానే యిది సాధించగలము అని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య నేడిక్కడన్నారు.

శ్రీ సుందరయ్య నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ దేశంలోని పాలకపార్టీని కూలద్రోయడానికి యేదో ఒకటి సమ్మోహనమైన మార్పు తేవాలన్నది తమ పార్టీసభ్యులలో సర్వత్రా వ్యాపించివున్న కోర్కె అని అయితే దేశంలో వున్న పరిస్థితులను గమనించాలని అన్నారు.

ఈ ఆతురతవల్లనే ఉత్తరప్రదేశ్‌లోనూ, యితర ప్రాంతాలలోనూ ఉగ్రవాదులు తీవ్రవాద పద్ధతులను అనుసరిస్తున్నారని మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ నిర్ధారణకు వచ్చిందని ఆయన అన్నారు.

దగ్గర మార్గాల ద్వారా దేశంలో విప్లవం తేవాలని యీ దుందుడుకువాదులు అనుకొంటున్నారు. వెంటనే పాలక వర్గాన్ని కూలద్రోయాలని అనుకొంటున్నారు. అని ఆయన అన్నారు.

అయితే పార్టీలో వున్న లొసుగులను వివరిస్తూ విప్లవం అని చెప్పబడే మాటల్లో యిమిడి వున్న రాజకీయ సత్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు.

పార్టీ అనుసరించదలచిన ఈ కొత్త పంథా, రాజ్యాధికారం శాంతియుతంగా పరివర్తనచెందే అంగీకృత కార్యక్రమానికి విరుద్ధంకాదుగదా అన్న ప్రశ్నకు సమాధానంగా, శాంతియుత పరివర్తనా అంశాన్ని పార్టీ వదలి వేయలేదని అన్నారు. పార్టీ ఇంతకుముందు ఆమోదించిన తీర్మానాల్లో ఈ విషయం సుస్పష్టంగా పేర్కొనబడింది అని ఆయన అన్నారు

"ఈ శాంతియుత పరివర్తనా మార్గాన్ని పాలకవర్గం ఉల్లంఘించి, పశ్చిమబెంగాల్‌లో వలె కుట్రలకు పాల్పడితే, అప్పుడు రాజ్యాధికారం శాంతియుత పరివర్తన చెందే సమస్యే ఉండదు" అని శ్రీ సుందరయ్య అన్నారు

'శాంతియుత పరివర్తన అనేదిమార్క్సిస్టు ఆధారపడలేదు. మనదేశంలోని ప్రభుత్వాలు శాంతియుత పద్ధతులను గౌరవిస్తాయని నాకు నమ్మకంలేదు' అని శ్రీ సుందరయ్యఅన్నారు

రివిజనిజంనుండే ప్రధాన ప్రమాదం

పత్రికా విలేకరులడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తమ పార్టీకి 'రివిజనిజం' నుండే ప్రధాన ప్రమాదం ఏర్పడి వున్నట్లు తమ పార్టీ కేంద్ర కమిటీ భావిస్తున్నదని శ్రీ సుందరయ్య అన్నారు. "మన ఆలోచనలలోనూ, అలవాట్లలోను మిళితమైవున్న 'రివిజనిస్టు' ధోరణులను మనం తొలగించుకోకపోతే, మన లక్ష్యాల గురించి పార్టీ సభ్యులలో విశ్వాసాన్ని కల్గించలేము' అని ఆయన అన్నారు.

పార్టీ నిర్మాణంలో ప్రవేశించిన 'రివిజనిస్టు' ఎత్తులు అలవాట్లను గురించి కేంద్ర కమిటీకి ఒక నివేదికను సమర్పించానని, వచ్చే రెండురోజుల్లో ఆ నివేదికపై కేంద్ర కమిటీ సమావేశంలో చర్చ జరుగుతుందని ఆయన అన్నారు.

'పెక్కు ప్రాంతాలలో పార్టీ కార్యకర్తలలో తీవ్ర అసంతృప్తి ఉన్నది. కానిఈఅసంతృప్తి కేంద్ర కమిటీ ఆదేశాలను ఉల్లంఘించే స్థాయికి చేరకూడదు' అని ఆయన అన్నారు

ఉత్తరప్రదేశ్ మార్క్సిస్టు పార్టీలో 'దుస్సాహసిక వాదుల' బలం గణనీయంగా వున్నదా అన ప్రశ్నకు సమాధానంగా 'ఇది ఉత్తరప్రదేశ్ మార్క్సిస్టు పార్టీ కమిటీకిగలబలంపై ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు గత కొలది మాసాలలో పశ్చిమబెంగాల్‌లో ఉగ్రవాదుల బలాన్ని గణనీయంగా తగ్గించటం జరిగిందని ఆయన అన్నారు.

పార్టీ క్రమశిక్షణకు భంగం కానంతవరకు ఏ సభ్యుడైనా, తన స్వంత రాజకీయ సైద్ధాంతిక పంథాను అనుసరించినంత మాత్రాన, అతనిని పార్టీనుండి బహిష్కరించబోమని శ్రీ సుందరయ్య చెప్పారు. ఆయా రాష్ట్రాలలో ఉగ్రవాదులకున్న బలం దృష్ట్యా తామిమినహాయింపు ఇస్తున్నటుగా భావించరాదని ఆయన చెప్పకున్నారు

శ్రీ సుందరయ్య మాటలనుబట్టి ఉగ్రవాదులపట్ల మార్క్సిస్టు పార్టీ పట్టువిడుపుల ధోరణిని ప్రదర్శించనున్నట్లు తెలియవస్తున్నదని పి టి ఐ విలేకరి వ్రాస్తున్నాడు

ఉగ్రవాదుల మోసపుమాటలకు ఉత్తరప్రదేశ్‌లో పెక్కుమంది, ఇంకా మరికొన్ని ప్రాంతాలలో కొంతమంది మోసపోయి, తప్పుడు మార్గాన్ని అనుసరిస్తున్నారని, ఈ పార్టీ కార్యకర్తలపట్ల గట్టివైఖరి ప్రదర్శించేందుకు మారుగా, వారికి నచ్చచెప్పి, వారి వైఖరిని మార్చేందుకు ప్రయత్నించవలసిందిగా పొలిట్‌బ్యూరో ఆదేశించిందని శ్రీ సుందరయ్య అన్నారు.

గౌరీ థామస్ స్థానే మరొక మంత్రి?

కేరళ మంత్రివర్గంలో ఆహార మంత్రిగా వున్న శ్రీమతి గౌరీ థామస్‌స్థానే మరొకరిని నియమించే విషయమై మార్క్సిస్టు పార్టీ కేంద్రకమిటీ పరిశీలించుచున్నదా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య అవునని గాని, కాదనిగాని సమాధానం చెప్పటానికి తిరస్కరించారు.

కేరళ మంత్రివర్గం నుండి కమ్యూనిస్టులను తొలగించే విషయమై కూడా ఆలోచించుతారా? అన్న ప్రశ్నకు కూడా సుందరయ్య సమాధానం చెప్పటానికి తిరస్కరించారు.

శ్రీమతి గౌరి పని మీకు సంతృప్తికరంగా వుందా అన్న ప్రశ్నకు ఏ మంత్రి పనీ సంతృప్తికరంగా లేదని సుందరయ్యజవాబు యిచ్చారు.

కేరళ రాష్ట్రంలో ఆహార క్లిష్ట పరిస్థితికి రాష్ట్ర ముఖ్యమంత్రి-ఆహారమంత్రి-ఇద్దరు. మార్క్సిస్టు మంత్రులే కారణమని కమ్యూనిస్టుపార్టీ ఎస్ ఎస్ పి.లు విమర్శించటం పట్ల ఆయన కోపాన్ని ప్రకటించారు. మా మార్క్సిస్టుమంత్రులనే ఎందుకు వేలుపెట్టి చూపాలి? కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధాన ఫలితమే కేరళలో ఆహార క్లిష్టపరిస్థితి అన్న విషయం ప్రతిఒక్కరికి తెలుసుకదా అని ఆయన అన్నారు.

పశ్చిమబెంగాల్‌లోనూ కేరళలోనూ కేంద్రప్రభుత్వం, అధికార యంత్రాంగాలు ఐక్యసంఘటన ప్రభుత్వాలకు అవరోధాలు కల్పిస్తున్నాయని 'ఈ ధోరణులను ప్రతిఘటించి పోరాడి ప్రజలకు ఈ చిక్కులను గురించి తెలియజేయాలని ఆయన అన్నారు.

ఢిల్లీకి కామరాజ్ పయనం

ఆబిల్పూర్, అక్టోబర్ 30

ఏ. ఐ. సి. సి. సమావేశం నుండి శ్రీ కామరాజ్ నేడు న్యూఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. తిరిగి నవంబర్ 1 వ తేదీ సాయంత్రం మద్రాసు వెళ్తారు.

కేరళ ఆహార మంత్రి మద్రాసు రాక

మద్రాసు, అక్టోబరు 20

కేరళ రాష్ట్ర ఆహార గడ్డుపరిస్థితిదృష్ట్యా మద్రాసు ప్రభుత్వం చేయగల సహాయాన్ని గురించి ఆహారమంత్రి శ్రీ మత్తై జగన్‌తో చర్చించేందుకు కేరళ ఆహార మంత్రి శ్రీమతి గౌరి నేడిక్కడికి వచ్చారు

తమ రాష్ట్రంలో ఐక్యసంఘటన పచ్చిన్న మయ్యే మార్పు తనకు కన్పించుట లేదని, పరస్పర విమర్శలు ఐక్య సంఘటన పటిష్టతకే తోడ్పడగలవని ఆమె చెప్పారు.

కమ్యూనిస్టులను ఐక్య సంఘటనుండి తొలగించాలనే ప్రతిపాదన లేదని, ఈ వార్తలు కేవలం పుకార్లు మాత్రమేనని ఆమె చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవీ స్వీకారం

హైదరాబాద్, అక్టోబరు 29

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శ్రీ యం.టి. రాజు నేడు పదవీస్వీకారం చేశారు. కె. యన్. అనంతరామన్ స్థానే ఈయన నియమింపబడ్డారు. ఇతర సిబ్బందితో పరిచయం తర్వాత గవర్నర్ శ్రీ ఖాండుభాయ్‌ను కల్సుకున్నారు

మద్రాసులో ప్రదర్శనలపై ఆంక్షలు

మద్రాసు, అక్టోబరు 29

అక్టోబరు 29 అర్ధరాత్రినుండి నవంబరు 10 వ తేదీ అర్ధరాత్రి వరకు మద్రాసు నగరంలో సభలు, సమావేశాలు, ప్రదర్శనలు జరపరాదని పోలీసు కమిషనర్ శ్రీ కుప్పుస్వామి నేడు నిషేధాజ్ఞ జారీ చేశారు.

నవంబరు 7 న మద్రాసు దక్షిణ పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నిక జరుగనున్న దృష్ట్యా ఎన్నికల సమరం ఉధృతమవుతున్న కారణంగా ఈ నిషేధాజ్ఞ జారీచేశారు. ఈ ఉద్రిక్తత పరిస్థితిని సంఘవ్యతిరేక శక్తులు వినియోగించుకోవడానికి వీలులేకుండా చేసేందుకు ఈ ఉత్తర్వు ఉద్దేశింపబడిందని ఆయన చెప్పారు.

గన్నవరంలో 954 కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు

విజయవాడ, అక్టోబరు 29

గన్నవరం పంచాయితీ సమితి అధ్యక్ష్యాన గన్నవరంలో నెలకొల్పబడిన కుటుంబనియంత్రణ శిబిరంలో ఇంతవరకు మొత్తం 814 ట్యూబెక్టమీ ఆపరేషన్‌లు, 140 వాసెక్టమీ ఆపరేషన్‌లు చేయబడ్డాయి.

అక్టోబరు 20న ప్రారంభింపబడిన ఈ శిబిరం నెలరోజులపాటు నిర్వహించ బడుతుంది.

నేడు 32 ట్యూబెక్టమీ ఆపరేషన్‌లు చేశారు.

విశాఖ షిప్‌యార్డ్ సిబ్బంది సమ్మె విరమణ

(విశాలాంధ్ర విలేకరి)

విశాఖపట్నం అక్టోబరు 29

హిందూస్తాన్ షిప్ యార్డ్ సిబ్బంది (20) మంది సెప్టెంబరు 4 న ప్రారంభించి 56 రోజులపాటు జయప్రదంగా నిర్వహించిన సమ్మె నేడు విరమించబడింది.

సమ్మెను విరమించి రేపు (30 వ తేదీ) పనులకు హాజరు కావాలని నేడు జరిగిన షిప్‌యార్డ్ సిబ్బంది అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిశ్చయించింది.

కేంద్ర రవాణా మంత్రి శ్రీ వి. కె ఆర్. వి. రావు జోక్యం చేసుకొని షిప్‌యార్డు డైరెక్టరు శ్రీయం. పి. పాయ్‌ను, సిబ్బంది ప్రతినిధులను సమావేశపరచి కొన్ని నిర్ణయాలకు వచ్చినట్లు తెలుస్తున్నది.

సిబ్బందికి కేంద్ర డి. ఎ. అడ్వాన్సుగా ఒక మాసం వేతనం చెల్లింపు, పగ సాధింపు చర్యలు తీసుకోకుండా వుండుట తదితర సమస్యలను బోర్డు సమావేశం ఎదుట వుంచుతారు.

ఇటీవల తొలగించిన ఉద్యోగులను కూడా తిరిగి పనులలో చేర్చుకొనుటకు యాజమాన్యం అంగీకరించినట్లు తెలియవచ్చింది'

షిప్‌యార్డు సిబ్బంది అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఆకెళ్ళ కృష్ణమూర్తి నిన్ననే ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు.

1970-71 నాటికి ఆహార స్వయం సమృద్ధి

ఏ. ఐ. సి. సి. తీర్మానం

జబల్‌పూర్, అక్టోబరు 2

వ్యవసాయ ఉత్పత్తి విషయమై మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి. నాయక్ ప్రతిపాదించిన 9అంశాల అధికారతీర్మానాన్ని ఎ ఐ. సి సి ఏకగ్రీవంగా ఆమోదించింది

1970-71 నాటికి ఆహార స్వయం సమృద్ధిని సాధించేందుకు దృఢసంకల్పంతో కృషి చేయాలని ఈ తీర్మానం దేశ ప్రజలను కోరింది. అనుకున్న తేదీనాటికి వ్యవసాయరంగంలో స్వయం పోషకత్వాన్ని సాధించాలని వక్కాణించింది.

3 గంటలపాటు జరిగిన చర్చకు శ్రీ నాయక్ సమాధానం చెప్పిన అనంతరం సవరణలన్నీ ఉపసంహరించబడినాయి.

వ్యవసాయరంగంలో ప్రస్తుతం వున్న ప్రతిబంధకాలను తొలగించి విప్లవం తీసుకరావలసిన అవసరమున్నదని శ్రీ నాయక్ చెప్పారు.

ప్రభుత్వంరైతులను సకాలంలో విత్తనాలు, ఆర్థిక తదితర సహాయాన్ని అందజేయటం ద్వారానూ, ఆహారోత్పత్తిని పెంపుచేసే ప్రయత్నాలను రైతులనుండిహృదయపూర్వక సహకారం సాధించుటద్వారాను ఇది సాధ్యమని చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో ప్రబలమైన ఇంజనీర్ల నిరుద్యోగం

ఉద్యోగాలుకల్పించాలని ప్రధానికి మెమొరాండంసమర్పణ

జబల్‌పూర్, అక్టోబరు 29

రాష్ట్రంలోని అత్యధిక సంఖ్యాక ఇంజనీర్లు ఉద్యోగాలు లేక నిరుద్యోగం పాలయ్యారని మధ్యప్రదేశ్ నిరుద్యోగఇంజనీర్ల అసోసియేషన్ ప్రధానమంత్రికి నేడిక్కడ మెమొరాండం సమర్పించింది.

తమకు తగు ఉద్యోగాలను చూపుటలో ప్రధానమంత్రి జోక్యాన్ని అర్థించారు. అత్యధిక సంఖ్యలో ఇంజనీర్లు నిరుద్యోగులు కావటంతో భవిష్యత్తుపట్ల తమ మనస్సుల్లో గందరగోళం ఏర్పడిందని ఆ మెమొరాండంలో తెలిపారు.

ఇంజనీరింగ్‌గ్రాడ్యుయేట్స్‌పరీక్షలుపూర్తి అయిన అనంతరం శిక్షణ కొరకు అభ్యర్థులను వివిధ పారిశ్రామిక సంస్థలకు పంపాలని, 13 మాసాల శిక్షణాకాలంలో తమ సర్వీసును పర్మనెంటుచేస్తూ హామీ ఇవ్వాలని వారు కోరారు.

ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అందరికీ దేశంలోనే ఉద్యోగాలు చూపించటం సాధ్యపడకపోతే, ఉద్యోగాల కొరకు తమను అభివృద్ధి చెందుతున్నఇతర దేశాలకు పంపాలని కూడా వారు కోరారు

పారిస్‌లో నేపాల్ రాజ దంపతులు

పారిస్, అక్టోబరు 29

నేపాల్ రాజదంపతులు అనధికార హోదాలో రెండురోజులు గడిపేందుకు నేటి ఉదయం తెహరాన్‌నుండి విమానంలోఇక్కడకు వచ్చారు. వీరు తరువాత అధికార హోదాలో పర్యటన జరిపేందుకు అమెరికాకు వెళ్తారు.

శ్రీ ఎ. సి. చితాభస్మం నిమజ్జనం

కృష్ణానదిలో

విజయవాడ అక్టోబరు 29

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి చితాభస్మాన్ని నేటి ఉదయం ఇక్కడ (10.30) గంటలకు కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

అంతకుముందు శ్రీ రంగా విగ్రహం వద్ద నుండి ఊరేగింపు బయలుదేరి వెళ్ళింది

కీ॥ శే॥ సుబ్బారెడ్డి పెద్ద కుమారుడు ఆయన చితాభస్మాన్ని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

అనంతరం స్థానిక శాసనసభ్యులు శ్రీ మరుపిళ్ళ చిట్టి అధ్యక్షతన జరిగిన సభలో పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు నార్ల వెంకటేశ్వరరావు మద్ది సుదర్శనం కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సాంఘిక సంక్షేమ శాఖ మాజీ మంత్రి శ్రీ అరిగె రామస్వామి తదితర ప్రముఖులు ప్రసంగించారు. (వి. వి.)

శ్రీ గోపాలన్ అస్వస్థత

కొట్టాయం, అక్టోబరు 29

మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ అనారోగ్య కారణంగా కేంద్ర కమిటీ సమావేశానికి హాజరు కావడంలేదు.

ఆయన ఇక్కడి వైద్యశాలాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు విదితమే.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ వి. వెల్లింగ్టన్. కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ అచ్యుత మీనన్‌లు నేడు శ్రీ గోపాలన్‌ను కలుసుకొని పరామర్శించారు.

అమెరికా అండతో కళ్ళుగానని ఇజ్రాయిల్

ప్రావ్దా హెచ్చరిక

మాస్కో, అక్టోబరు 29

సూయజ్ కాలువ పశ్చిమ తీరాన అరబ్ దేశాలు సైన్య సమీకరణ చేస్తున్నాయన్న ఇజ్రాయిల్ ఆరోపణను సోవియట్ కమ్యూనిస్టుపార్టీపత్రిక ప్రావ్దా నేడుఖండించింది.

ఇజ్రాయిల్ రెచ్చగొట్టే బుద్ధితో పూర్తిగా అసత్య ప్రచారం చేస్తున్నదని ప్రావ్దా వ్రాసిందని టాస్ వార్తాసంస్థ తెలిపింది,

మరో దురాక్రమణ చర్యకు ప్రయత్నంగానే ఇజ్రాయిల్ యిలాంటి ప్రచారానికి ఒడిగట్టుతున్నదని తెలిపింది.

టెల్ అవీవ్ దుస్సాహసిక విధానానికి అమెరికా యిస్తున్న సాయంతో ఇజ్రాయిల్ సైనిక నాయకులు దిమ్మెక్కిపోతున్నారని హెచ్చరించింది.

స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం

నవంబరు 25 నుండి

న్యూఢిల్లీ, అక్టోబరు 29

నూతనంగా ఎన్నికయిన స్వతంత్రపార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం నవంబరు 25 నుండి రెండు రోజులపాటు న్యూఢిల్లీలో జరుగుతుంది.

వివిధరాష్ట్రశాఖల నుండి కౌన్సిల్‌కు ఎన్నికయిన 200 మంది సభ్యులు ఆ సమావేశంలో నూతన అధ్యక్షుణి, 4 గురు ఉపాధ్యక్షులను ప్రధాన కార్యదర్శిని, 4గురు సహాయ కార్యదర్శులను, ఇరువురు కోశాధికారులను ఎన్నుకుంటారు. 20 మంది సభ్యులుగల జాతీయ కార్యవర్గాన్ని కూడా ఎన్నుకుంటారు.

ఉత్తర ప్రదేశ్ పార్టీ అధ్యక్ష ఎన్నిక

ఉత్తర ప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడుగా శ్రీ భాను ప్రతాప్ సింగ్ నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా ఆఫీసు బేరర్లుకూడా ఏకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు.

రాష్ట్ర కార్యవర్గానికి 21 మంది సభ్యులను జాతీయ సమితికి 20 మంది సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

డిమాండ్ చేశారు.

అంతకుముందు పి.సి సేన్ అతుల్య ఘోష్ యిద్దరూ ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్‌ను కలుసుకొన్నారు.

అడ్‌హాక్‌కమిటీ సభ్యుడు శ్రీ విజయ కుమార్ సహార్ పత్రికలవారితో మాట్లాడుతూ పార్టీ ఎన్నికలు జరిపేందుకు యీ అడ్‌హాక్ కమిటీ యేర్పాటు చేయబడిందనీ అయితే ఎన్నికలు జరుపడానికి తగిన అధికారాలను మాత్రం యివ్వలేదని అన్నారు.

విస్సాకోడేరు సమితి ఉపాధ్యాయుల బదిలీలు

మంత్రి స్టే అమలుజరగని పరిస్థితి

భీమవరం, అక్టోబరు 29

పశ్చిమగోదావరిజిల్లా భీమవరం తాలూకా విస్సాకోడేరు పంచాయితీ సమితి బి. డి. వో. ఈ నెల 1వ తేదీన సమితిలోని ఉపాధ్యాయులను బదిలీ చేయగా విద్యాశాఖామంత్రి ఆ ఉత్తర్వులపై స్టే యిచ్చారు. అయితే ఇంతవరకు ఆ స్టే అమలుజరగలేదు పైగా తామే బదిలీలు కోరినట్లు బి డి వో. ఉపాధ్యాయుల నుండి బలవంతంగా వ్రాయించుకొన్నట్లు తెలుస్తున్నది

భీమవరం యన్. జి. వో. భవనం ప్రారంభం

భీమవరం, అక్టోబర్ 29

భీమవరం యన్. జి. వో. భవనానికి తహసిల్‌దార్ శ్రీ పి శ్రీరామమూర్తి నేడు ప్రారంభోత్సవం చేశారు జిల్లా సంఘ అధ్యక్షులు శ్రీ బాసెరావుగారు యన్. జి.వో. జెండా ఎగురవేశారు.

సాయంత్రం వార్షిక సమావేశం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకొన్నారు.

తిరుపతి పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కోహియా మృతికి సంతాపసభను జరిపి తమ విచారాన్ని వ్యక్తపరిచారు.

జాతి నిర్మాణంలో మహిళల పాత్ర

బహిరంగసభలో ప్రధాని ప్రసంగం

జబల్‌పూర్, అక్టోబర్ 29

మహాత్మాగాంధీ పిలుపు నందుకొని స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహిళలు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత కాలంలో నూతన బాధ్యతలను యెదుర్కొంటున్నారని ప్రధాని ఇందిరా గాంధి నేడిక్కడన్నారు.

స్థానిక అఖిలభారత మహిళా పరిషత్ శాఖవారు యేర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆమె భారతీయ కుటుంబానికి స్త్రీ ముఖ్యురాలు అనీ, స్త్రీలాగే తనబాధ్యతలు నిర్వర్తిస్తూ జాతి నిర్మాణంలో తోడుగా వుండాలని అన్నారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలపై విమర్శ

హిందుస్థాన్ టైమ్సు సంపాదకునిచే

విజయవాడ అక్టోబరు 29

ప్రభుత్వం రంగ ప్రాజెక్టులలో విపరీతమైన నిర్వహణ ఖర్చులవల్ల లోపభూయిష్ఠమైన పథకాలు, అనుభవంలేకపోవడం ఫలితంగా అనేక పరిశ్రమలలో నష్టాలు సంభవించాయని బొంబాయిలోని హిందుస్థాన్ టైమ్సు పత్రిక సంపాదకులు శ్రీ ఆర్. వి. మూర్తి విమర్శించారు.

అంతర్జాతీయ మార్కెట్టులో పోటీచేసే విధంగా ఉత్పత్తి పెరుగుదల, నాణ్యత అభివృద్ధి, నిర్వహణ ఖర్చులు తగ్గించుకోడం జరిగితేకాని మన దేశానికి భవిష్యత్తు లేదని, చెప్పారు.

విజయవాడలోని స్వేచ్ఛా వాణిజ్యసంస్థలు నేడు ఏర్పాటు చేసిన సభలో శ్రీ మూర్తి ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

ప్రస్తుత కంట్రోల్సు పర్మిట్లు, జాతీయకరణ విధానాలు కొనసాగినన్నాళ్ళు దేశం వృద్ధి చెందదని ఆయన జోశ్యం చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్యంలో వ్యక్తులకు ప్రోత్సాహం యిస్తేనే దేశం వృద్ధి చెందుతుందని చెప్పుకున్నారు.

ఖనిజ, లోహసంస్థల ఉద్యోగుల జాతీయ సమాఖ్య ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 29

న్యూఢిల్లీ, కలకత్తా బొంబాయి, మద్రాసు, విశాఖపట్నంలలోని ఖనిజ,లోహాల వ్యాపారసంస్థ ఉద్యోగుల యూనియన్లు జాతీయ సమాఖ్యను యేర్పాటు చేశాయి. అధ్యక్షుడుగా ఓ పి వర్మ వుంటారు.

పై యూనియన్ల ప్రతినిధుల సమావేశం ఈ రోజు యిక్కడ జరిగింది

కేంద్రానికి కేరళ ప్రభుత్వం నిరసన

ఆహారకోటా విషయమై

తిరువనంతపురం, అక్టోబరు 29

రాష్ట్రంలో మాసూళ్ళు బాగావున్నదృష్ట్యా కేరళకు కేంద్రం ఇచ్చే బియ్యం కోటాను తగ్గించాలని ప్రతిపాదన వున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి కేరళ ప్రభుత్వం కేంద్ర ఆహారమంత్రికి తన తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది.

కేంద్ర కేటాయింపులో ఎటువంటికోతను అనుమతించం అని ఆహార మంత్రి శ్రీమతి కె ఆర్ గౌరి నేడిక్కడ చెప్పారు.

ప్రస్తుత పంట కాలంలో ధాన్యసేకరణ లక్ష్యం 46 803 టన్నులు. అక్టోబరు 27 నాటికి 46 808 టన్నుల ధాన్యాన్ని లెవి ద్వారా సేకరించాము. అందులో రేషన్ దుకాణాలకు 18 వేల టన్నులు విడుదల చేశాము.

ప్రస్తుత నెలలో కేంద్రం కేటాయించిన బియ్యం కోటా దిగుమతుల ద్వారా 36వేల టన్నులు, ఆంధ్రనుండి 2 వేల టన్నులు ఇందులో ఇంతవరకు దిగుమతులద్వారా 47వేల టన్నులు. ఆంధ్రనుండి 2 వేల టన్నులు కేరళకు చేరింది

9, 200 టన్నుల బియ్యంతో ఐక్య అరబ్ రిపబ్లిక్ నుండి వస్తున్న ఒక నౌక రేపు తిరువనంతపురం చేరగలదని భావిస్తున్నామని శ్రీమతి గౌరి చెప్పారు.

జెరూసలెం, అక్టోబరు 29

ఇజ్రాయిల్ డిస్ట్రాయర్ ఐలాత్ ఈజిప్టు ప్రాంతీయ జలాలకు మూడుమైళ్ళ బయట వుండగా ముంచివేయబడినట్లు టెల్‌అవీవ్‌లోని వివిధ రాయబార వర్గాలకు సైనిక నౌకా విభాగాలకు తెలిపిన అధికార్లు తెలియజేసినట్లు ఇజ్రాయిల్ రక్షణ మంత్రి జనరల్ మోషె దయాన్ మంత్రివర్గ సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది.

పై అధికారులు ఆ ప్రాంతానికి వెళ్ళి కొన్ని పరికరాల సహాయంతో పరిశీలన జరిపారని కూడా దయాన్ తెలియజేశారు.

బర్మాలో పెనుతుఫాను

విపరీత నష్టం

రంగూన్, అక్టోబరు 29

మంగళవారంనాడు బంగాళా ఖాతంలో సంభవించిన పెనుతుఫాను తూర్పు పాకిస్తాన్‌లోని టెక్నాఫ్ ప్రాంతం మీదుగా బర్మా వైపు వెళ్ళి విపరీత నష్టం కలిగించింది.

వర్షంలోకూడిన ఈతుఫానువల్ల దాదాపు 100 మంది ప్రజలు 3000 పశువులు బర్మాలోని మొంగా తదితర ప్రాంతంలో చనిపోయినట్లు తెలియవచ్చింది.

4 పట్టణాలు, 100 గ్రామాలకు పైగా 60 000 ఎకరాలలో పంట పూర్తిగా నష్టపోయింది. నదులు ఉప్పొంగుటవల్ల నీటి ప్రవాహంలో నూనె డ్రమ్ములు తదితర వస్తువులు కొట్టుకపోయాయి సహాయ కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నాయి.

50 వ అక్టోబరు విప్లవోత్సవం

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య పిలుపు

హైదరాబాద్, అక్టోబర్ 30

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ జి వి. నారాయణ రాష్ట్రంలో 50 వ అక్టోబరు విప్లవోత్సవం పెద్దఎత్తున జరుపవలసిందిగా ఒక ప్రకటనలో కోరారు.

శాంతి స్వతంత్రం, అభ్యుదయకాముకులకు అక్టోబరు విప్లవదినోత్సవం ఒకపర్వదినమన్నారు.

విప్లవంతర్వాత సర్వతోముఖంగా అభివృద్ధిపొందిన సోవియట్ ప్రపంచం యువజనులకు ఆశాజ్యోతియని పేర్కొన్నారు.

అమెరికా బాంబరు విమానం కూల్చివేత

ఉత్తర వియత్నాం వీరులచే

హాంగ్‌కాంగ్, అక్టోబరు 29

ఉత్తర వియత్నాంలో స్వీన్‌విన్ రాష్ట్ర నిసైనిక మండలంలోనికి చొరబడిన ఒక అమెరికా స్ట్రాటో ఫోర్ట్రెస్ బి.52 బాంబరు విమానాన్ని విమాన విధ్వంసక దళం కూల్చి వేసిందని నేడు హనోయ్ రేడియో తెలిపింది.

ఉత్తరవియత్నాంపై కూల్చివేయబడిన అమెరికా బాంబరు విమానాల్లో ఇది మూడవదని రేడియో పేర్కొంది.

ఉత్తరవియత్నాంలోని ఇతరప్రదేశాలలో నేడు మూడు అమెరికా విమానాలు కూల్చటం జరిగిందని హనోయ్ రేడియో తెలిపింది.

ఈ విమానాలతో కలిపి ఉత్తర వియత్నాంలో కూల్చివేయబడ్డ అమెరికా విమానాలసంఖ్య 2 471 అని రేడియో తెలిపింది



విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ప్రత్యేక సదుపాయం
అంతర్జాతీయ ప్రఖ్యాతి చెందిన అత్యుత్తమ
గ్రంథాలు
20% తగ్గింపు ధరలకు
అక్టోబర్ విప్లవం
50వ
వార్షికోత్సవం
సందర్భంగా
నవంబరు 1 నుండి
15 వరకు
సేల్ సెంటర్లు
1. విశాఖపట్నం
2. రాజమండ్రి
3 తణుకు
4. విజయవాడ
5 గుంటూరు
6. నెల్లూరు
7. తిరుపతి
8. అనంతపురం
9 నల్లగొండ
10. వరంగల్
11. హైదరాబాద్
12. కరీంనగర్



ఎక్కడ
లైఫ్‌బాయ్
వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్‌తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఆరోగ్యప్రదమైన నురుగు వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మాలిన్యంలో దాగిన క్రిములను కడిగివేస్తుంది
హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి
L. 61-40 TL

దులీప్ ట్రోఫీ క్రికెట్ పోటీ

దక్షిణ మండలం 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు

పడమర మండలంచే 423 పరుగులు

బొంబాయి అక్టోబరు 29

ఇక్కడ నిన్నటినుండి జరుగుతున్న దులీప్‌ట్రోఫీ క్రికెట్ పోటీలో ఈరోజు ఆట అఖరయ్యే సమయానికి దక్షిణమండల జట్టు మొదటి ఇన్నింగ్సులో 3 వికెట్ల నష్టానికి 81 పరుగులను చేయగలిగింది. అంతకు ముందు పడమర మండల జట్టు తమ మొదటి ఇన్నింగ్సులో 423 పరుగులను చేసింది. దక్షిణ మండల జట్టులోని ప్రముఖ బాట్స్‌మన్ కుందరన్ 18 పరుగులు, కె. ఆర్. రాజగోపాల్ 6 పరుగులు, అబ్బాస్ అలీబేగ్ 4 పరుగులు చేసి అవుటయ్యారు

పటౌడీ 28 పరుగులతోను, జయసింహ 23 పరుగులతోనూ ఆడుతున్నారు. ఏది ఏమైనా పడమర మండల మొదటి ఇన్నింగ్సు స్కోరు 423 పరుగులను, దక్షిణమండలం అధిగమించటం కొంచెం కష్టసాధ్యమైన విషయమే.

నిన్న భోజన విరామ సమయానికి పడమర మండలం మొదట ఇన్నింగ్సులో 4 వికెట్ల నష్టానికి 386 పరుగులను చేసింది. అయితే భోజన విరామ సమయం తరువాత పడమర మండల బాట్స్‌మన్ వరుసగా అవుటయి పోయారు. అఖరి ఆరు పడమరమండల వికెట్లు 80 నిముషాలలోనే. 37 పరుగులకే పడిపోయాయి.

చంద్రశేఖర్ 37 ఓవర్లలో 83 పరుగులకు 4 వికెట్లు. వెంకట రాఘవన్ 33 ఓవర్లలో 88 పరుగులకు 2 వికెట్లు. ప్రసన్న 43.3 ఓవర్లలో 98 పరుగులకు 2 వికెట్లు సాధించారు. దక్షిణమండల బవులరు గోవిందరాజ్ కొద్ది రోజులలోనే భారతదేశంలోనే ప్రముఖ పాస్ట్‌బవులరుగా తయారవ గలడని భావించబడుతున్నది. ఇతను అద్భుతంగా బవుల్ చేశాడు.

పడమర మండల బాట్స్‌మన్ కంట్రాక్టర్ 130 పరుగులు చేశాడు. నాదికర్ణి 33 పరుగులు చేశాడు.

పడమర మండల బవులర్లలో రమాకాంత దేశాయ్ తన మీడియం పాస్టు బవులింగుతో 10 ఓవర్లలో, 36 పరుగులకు 2 దక్షిణ మండల వికెట్లను సాధించ గలిగాడు సూర్తి 5 ఓవర్లలో 27 పరుగులకు 1 వికెట్ సాధించాడు.

EDUCATIONAL

“Account Test Andhra Pradesh - Questions/Answers & Summaries are Available for Subordinate Officers Parts: I, II; Executixe Officers; P.W.D. & Zillaparishad Test Apply: Account Tests Institute Madras-8”

రు. 20/- లకే
గడియారం పొందండి

మేము ప్రారంభించిన కొత్త స్కీము ప్రకారం రు. 147/- ల ఖరీదు గల ప్రసిద్ధి చెందిన రోమెర్ గడియారం రు. 20/- లకే పొందండి. నేడే ఆర్డరు చేయండి.

రోమెర్ ఏజెన్సీస్, (L. I-15)
బాక్స్: 1441, ఢిల్లీ-6

రు. 10 లక్షలు
మొదటి బహుమతి
ద్వితీయ బహుమతి 3,50,000
మరి యితర 364[illegible] ఆకర్షణీయ
బహుమతులు
సోషల్ వెల్ ఫేర్
లక్కీ టికెట్ కొని పొందండి!
(డ్రాయింగులు 20-11-67, 11-12-67 31-12-67. ఒక డ్రా టికెటు రు. 12/-. రెండు డ్రా టికెట్లు రు. 25/-. మూడు డ్రాలు రు. 33/-.

ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకోండి. టికెటు ఖరీదు మనిఆర్డరు ద్వారా పంపండి

V. S. NEELAKANDAN,
Palluruthy, Cochin-6

చింతలపూడి గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, చింతలపూడి గ్రామ పంచాయితీమొక్క మార్కెట్టు బిల్డింగు కట్టుటకు సీలు వేయబడిన టెండర్లు ది 10-11-67వ తేదీ సా॥ 3.00 గం॥ వరకు చింతలపూడి గ్రామ పంచాయితీ ఆఫీసులో యీ పంచాయితీ కార్యనిర్వహణాధికారిచే గాని, వారిచే నియమింపబడిన మరియొకరిచేగాని తీసుకొనబడును. సదరు టెండర్లు హాజరైన టెండరుదార్ల సమక్షము అదే రోజు సా॥ 4.00 గం॥ లకు తెరువబడును.

సదరు పనికి నిర్ణయింపబడిన డిపాజిటు రు. 500.0.0 లు, చెల్లించి రశీదు జతపర్చి టెండర్లు దాఖలు చెయవలెను ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పని వివరం: చింతలపూడి గ్రామ పంచాయితీ రోజువారీ మార్కెటు షెడ్లు కట్టుట
ఎస్టిమేటు ఖరీదు రు 10 000/
డిపాజిట్టు: రు 500/

(సం) డి. ఇమ్మాన్యుయల్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు

విజయవాడ, అక్టోబరు 29

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి అధ్యక్షులుగా ఈరోజు ఇక్కడ ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు పి. రామకోటేశ్వరరావు కె. ఎస్. సుబ్బయ్య; పిళ్ళె టి. రత్తయ్య, పి. హరినాథబాబు. డాక్టర్. సి. రామదాస్‌లు ఎన్నికయ్యారు.

గౌరవ కార్యదర్శిగా శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

ప్రాంతీయ కార్యదర్శులుగా ఉత్తరమండలానికి శ్రీ జి. ఎస్. ఎస్. రామచంద్రరాజు, మధ్యమండలానికి శ్రీ బి. జగన్నాధరావు. దక్షిణ మండలానికి శ్రీ వి. ఎస్. రామచంద్రరావులు ఎన్నికయ్యారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ ఆటల పోటీలు

హైదరాబాదు. అక్టోబరు 29

ఆంధ్రప్రదేశ్ అవతరణదినోత్సవ సందర్భంగా ఇక్కడ లాల్‌బహదూర్ శాస్త్రి స్టేడియంలో జరుగుతున్న కబాడీ, వాలీబాల్ పోటీల ఫలితాలు ఈ క్రిందివిధంగా వున్నాయి.

కబాడీ సబ్ జూనియర్స్: సూర్యా యూత్ అసోసియేషన్‌పై భారత నవయువక సంఘం గెలుపు (స్కోరు 52—11) రహింపూరా లాల్‌బహదూర్ టీముపై తాళ్ళగడ్డ అసోసియేషన్ గెలుపు (స్కోరు21-17). కారవాన్ యూత్ అసోసియేషన్‌పై జియాగూడా ఆర్. ఎస్. క్లబ్బు గెలుపు (స్కోరు 21-10). భారత నవయువ సంఘం (బ్లూస్)పై వీరాభిమన్యుజట్టు గెలుపు (స్కోరు 30-17).

జూనియర్స్: భారత నవయువక సంఘంపై కారవాన్ యూత్ గెలుపు (స్కోరు 58-38). కారవాన్ యూత్ (బ్లూస్) పై వీరాభిమన్యు (బ్లూస్) గెలుపు (స్కోరు 43-18): వీరాభిమన్యు(రెడ్)పై రహింపూరా లాల్ బహదూర్ జట్టుగెలుపు (స్కోరు22-8) సూర్యాయూత్ అసోసియేషన్‌పై తాళ్ళగడ్డ అసోసియేషన్ గెలుపు (స్కోరు 59-19)

వాలీబాల్: కారవన్‌యూత్ అసోసియేషన్‌పై భారత నవయువక సంఘం (రెడ్) గెలుపు (స్కోరు 15-6. 15-21) భారత నవయువక సంఘం (బ్లూస్)పై రహింపూరా లాల్ బహదూర్ జట్టు గెలుపు (స్కోరు 9-15 15-3. 15-11)

ఇతర క్రీడా వార్తలు

సిమ్లా, అక్టోబరు 29

ఇక్కడ జరుగుతున్న పశ్చిమ మండల అంతరాష్ట్రీయ బాడ్మింటన్ పోటీలలో హిమాచల్ ప్రదేశ్ గెలిచి ఛాంపియన్ షిప్ సాధించింది. హిమాచల్‌ప్రదేశ్‌కు ఈ ఛాంపియన్ షిప్పు రావటం ఇదే మొదటసారి.

• • •

లండన్, అక్టోబరు 28

ఆస్ట్రేలియా టెన్నిస్ ఆటగాడు. మాజీ వింబుల్డన్ ఛాంపియన్ అయిన రాడ్ లెవర్ నిన్న లండన్ ప్రొఫెషనల్ సింగిల్స్ ఛాంపియన్‌షిప్ గెల్చుకున్నాడు.

• • •

మెక్సికోనగరం, అక్టోబరు 29

ఇక్కడ జరిగిన ప్రిఒలింపిక్ ఈత పోటీలలో అమెరికా 15 బంగారు పతకాలతోసహా 38 పతకాలను సాధించింది. డాన్‌స్కాలాండర్ 4 బంగారుపతకాలను సాధించారు.

• • •

పెర్త్, (ఆస్ట్రేలియా) అక్టోబరు 29

వింబుల్డన్ స్త్రీల సింగిల్స్ మాజీఛాంపియన్ మార్గరెట్ స్మిత్ ఈ రాత్రి వివాహం చేసుకున్నది.

• • •

హాలెండ్, అక్టోబరు 29

హాలెండు హాకీ జట్టుకు, పర్యటిస్తున్న పాకిస్తాన్ హాకీ జట్టుకు అమ్‌స్టెల్వీన్ పట్టణంలో జరిగిన హాకీ పోటీ 2-2 గోలుతో డ్రా అయింది.

కార్మికులతో సంప్రదింపులకు ఒప్పందం

మిల్లుయాజమాన్యంసుముఖత

కోయంబత్తూరు, అక్టోబరు 29

ఇక్కడి ఒక బట్టలమిల్లు యాజమాన్యం, కార్మికుల మధ్య చెలరేగిన వివాదంపై నేడు ఒప్పందం కుదిరింది. ఈఒప్పందం ప్రకారం దీపావళి ముందు కార్మికులు రు. 40చొప్పున పొందుతారు.

5 వేలమంది కార్మికులను పనిలోకి తీసుకునే విషయం వచ్చే నవంబర్ 8 వ తేదీ వరకు యాజమాన్యం. కార్మిక ప్రతినిధి వర్గం పరిష్కరించుకోవాలి. కార్మికులకు ఇవ్వవలసిన బకాయిలు, మిల్లుకు కావలసిన కొత్త యంత్రాల విషయం సంప్రదింపుల జరుగుతాయి

నిర్ణయించిన గడువులో వివాదాల పరిష్కారం కానిచో సమస్యను లేబర్‌కమిషనర్ తీర్పుకు వదిలివేయుటకు నిర్ణయించారు.

యాజమాన్యం, కార్మికుల మధ్య వివాదం చెలరేగినందున గతఆగష్టు మొదటి వారంలో మిల్లు మూసివేశారు.

రాష్ట్రపతి జామెమిల్లియా సందర్శనం

న్యూఢిల్లీ, అక్టోబరు 29

జామే మిల్లియా ఇస్లామియా స్నాతకోత్సవంలో డా॥ జాకిర్ హుస్సేన్ నేడు పాల్గొన్నారు. చాలా కాలంగా ఈ సంస్థలో అధ్యాపకులుగా పనిచేసిన డా॥ జాకిర్ హుస్సేన్ రాష్ట్రపతి హోదాలో పాల్గొనటం వల్ల స్నాతకోత్సవంకు ఒక ప్రత్యేకతఏర్పడింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విద్యార్థులు డాక్టరు జాకిర్‌హుస్సేన్ జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ యం. ముజీబ్ 335 మంది విద్యార్థులకు పట్టప్రదానం చేశారు.

ఇదే విశ్వవిద్యాలయానికి చెందిన కె. గణపతి అనే 18 సంవత్సరముల విద్యార్థికి 1000 నెహ్రూ అవార్డును డాక్టరు జాకిర్ హుస్సేన్ ప్రదానం చేశారు.

విజయవాడలో రోటరీ డిస్ట్రిక్ట్ లీడర్‌షిప్ ఫోరం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ. అక్టోబరు 30

నిన్న 29 వ తేదీ ఆదివారంనాడు స్థానిక ప్రైస్ మిల్లర్స్ హాలులో రోటరీ ఇంటర్నేషనల్‌వారి - డిస్ట్రిక్ట్ లీడర్ షిప్ ఫోరం జరిగింది.

దేశంలోని వివిధ క్లబ్బులకు చెందిన వందలాది రొటేరియన్లు ప్రతినిధులుగావిచ్చేసారు

ఉదయం 9-30 గంటలకు జరిగిన ప్లీనరీ సెషన్‌లో డిస్ట్రిక్టు గవర్నర్ శ్రీపాదరావు కిల్పాడి స్వాగతం చెప్పారు. డిస్ట్రిక్టు లీడర్‌షిప్ ఫోరం విధానాన్ని గురించి శ్రీ కె. ఎన్ ముఖర్జీ పరిచయం చేసారు.

తరువాత ప్రతినిధుల సందేహాలకు సమాధానాలివ్వడం జరిగింది.

తదుపరి రొటేరియన్ మెంబర్ ఆశయాలు విధి నిర్వహణను తెలియపరిచే షార్ట్ సినిమా విశాఖపట్టణం రొటేరియన్‌వారి ఆధ్వర్యంలో ప్రదర్శింపబడింది. తరువాత విందు అనంతరం శ్రీయుతులు కె. ఎన్. దల్. సోలిసామీ, రామాచార్, ముఖర్జీ, శ్రీ పాదరావు కిల్పాడీల ఆధ్వర్యంలో చర్చలు జరిగినవి.

మధ్యభారత్ టేబుల్ టెన్నిస్ పోటీలు

హైదరాబాదులో నవంబరు 29 నుండి

హైదరాబాదు, అక్టోబరు 30

అఖిల భారత టేబుల్ టెన్నిస్ సమాఖ్య ఆధ్వర్యాన దక్షిణమండల రైల్వే స్పోర్ట్సు కౌన్సిల్ వారు మధ్యభారత్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలను నవంబరు 29 నుండి డిసెంబరు 3 వరకు జరుపుతారు.

ఈ పోటీలలో పాల్గొనదలచినవారు సౌత్ సెంట్రల్ రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ రతినాం నవంబరు 26 వ తేదీలోపుగా టీం పేర్లను పంపాలి. డ్రా నవంబరు 27 న జరుగుతుంది.

హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజియంవారు నవంబరు పదను [illegible] మ్యూజియం వారం జరుపుతారు ఆరోజుల్లో ప్రవేశరుసుము సగంకు తగ్గించబడుతుంది.

భారత్ తీర్మానమే కనీస ప్రాతిపదిక

పశ్చిమాసియా విషయంలో అరబ్ రిపబ్లిక్ వైఖరి: అల్ అహ్రాం వెల్లడి

కైరో. అక్టోబరు 30

పశ్చిమాసియా రాజకీయ పరిష్కారానికి ఐ.రా.స. భద్రతా సంఘంలో భారతదేశం ప్రవేశపెట్టిన తీర్మానం ఐక్య అరబ్ రిపబ్లిక్ ఆమోదించడానికి కనీస ప్రాతిపదిక మాత్రమే కాగలదని కైరో వార్తాపత్రిక అల్ అహ్రాం రాజకీయ వ్యాఖ్యాత నేడు తెలియజేశారు. ఐక్య అరబ్ రిపబ్లిక్ ఎంత మూల్యం చెల్లించవలసి వచ్చినా. అంతకు మినహా ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా లేదని కూడా స్పష్టంచేశారు.

భారత ప్రతిపాదన పట్ల అమెరికా వైఖరి ఏమిటో తెలుస్తే భద్రతాసంఘ చర్చలు నూతన దశలో ప్రవేశిస్తాయని అన్నారు.

ఫ్రాన్సుమినహా. అన్ని పాశ్చాత్య దేశాలపైన, లాటిన్ అమెరికా దేశాలపైన అమెరికా పలుకుబడి వున్నందువల్ల అమెరికా వోటు ముఖ్యమనికూడా ఆయన వ్రాశారు.

కడుపు కాల్చుకుని దేశాభివృద్ధికి త్యాగాలు చెయ్యాలట

ప్రధాని ప్రసంగం

జబల్‌పూర్ అక్టోబరు 29

భారతదేశం అభివృద్ధికి మనం చేపట్టిన మార్గం కష్టతరమైనదనీ. అందుకు ప్రజలు శ్రమపడి పని చెయ్యాలనీ, త్యాగాలు చెయ్యాలనీ భారత ప్రధాని ఇందిరాగాంధీ నేడు ప్రజలకు గుర్తు చేశారు.

కష్టాలను అధిగమించగల శక్తి ప్రజలలో కలదనే విశ్వాసం తనకు గలదని. గతంలో అటువంటి కష్టాలను అధిగమించామనీ, యికముందు కూడా అధిగమించగలమనీ ఆమె అన్నారు.

కష్టించి పనిచెయ్యడం, త్యాగాలు చెయ్యడం వల్లనే అభివృద్ధి. అవకాశాలు కలుగుతాయని అన్నారు.

జనాభా పెరిగిపోవడం వల్ల దేశం బలహీనపడుతోందనీ, ప్రజలు విద్యావంతులై ఉద్యోగాలలో నియమింపబడినప్పుడే వారు పటిష్ఠతకు వనరుగా వుంటారనీ అన్నారు.

అందుకోసమే సోషలిజాన్ని చేపట్టడం జరిగిందని చెప్పుకున్నారు.

సోషలిజంపట్ల భారతదేశానికి ప్రత్యేకమైన అవగాహనకలదనీ. హరిజనుల, ఆదివాసీ ప్రజల అభివృద్ధికి సోషలిజం వినియోగపడుతుందని అన్నారు, ఉత్పత్తిని హెచ్చు చేసి, ఫలితాన్ని సమానంగా పంచుకోడానికి అది సాధనం అని చెప్పారు.

శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని సముపార్జించుకుని జాతీయ నిర్మాణ కార్యక్రమంలో యువకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పాశ్చాత్యదేశాల శాస్త్రవేత్తలతోను. సాంకేతిక నిపుణులతోను తులతూగే విధంగా కొంతమంది భారత విద్యార్థులు విజయాలు సాధించారని ఆమె ప్రశంసించారు.

ఉద్యోగాలకోసం ప్రజలు ప్రభుత్వంవైపు చూడరాదనీ, ప్రజలకు ఉద్యోగ కల్పనలో ప్రభుత్వానికి కొన్ని పరిమితులున్నాయనీ. యితరదేశాల పరిస్థితి కూడా అదేఅనీ చెప్పారు. వాణిజ్యం. పరిశ్రమలలో ప్రజలు పాల్గొనడానికి అనేక మార్గాలు కలవనీ. జాతీయ ఆర్థిక వ్యవస్థ ఆ మార్గంలో విస్తృతమైందని అన్నారు.

అభివృద్ధి మార్గంలోను. పునర్నిర్మాణ కృషిలోను దేశాన్ని తీసుకువెళ్ళడంలో ప్రభుత్వం తప్పులు చేసిందని విమర్శిస్తున్నారనీ. కష్టపరిస్థితుల్లో పెద్ద పెద్ద పనులు చేబట్టినపుడు తప్పనిసరిగా తప్పులు జరుగుతాయనీ ఆమె అంగీకరించారు. తొలిసంవత్సరాల్లో భారతదేశానికి సహాయపడవలసినదిగా కొంతమంది విదేశీ నిపుణులను ఆహ్వానించడం జరిగిందనీ. భారతదేశ పరిస్థితులలో కృషిచేయడంలో తమకు కూడా కొన్ని పరిమితులు గలవని వారు చెప్పారనీ తమ తప్పులను సమర్థించుకున్నారు.

భారతదేశం బలప్రయోగాన్ని బలప్రయోగంతోనే ఎదుర్కొంగలస్థితిలో నేడు వుందనీ, కాని సరిహద్దు దేశాలతో మనకుగల అభిప్రాయ భేదాలను శాంతియుత పద్ధతుల ద్వారానే పరిష్కరించుకోవాలని వాంఛిస్తున్నామని ఆమె చెప్పారు.

లోగడ చైనా ప్రమాదాన్ని ఎదుర్కొడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రజలు విమర్శించారనీ, చైనా చేతిలో భారత్ దెబ్బ తినడం జరిగిందనీ, అంతమాత్రం చేత మనం సిగ్గుపడవలసినపనిలేదని. ప్రతిదురాక్రమణదారు ప్రారంభంలో లబ్ధిపొందుతాడుగాని, చివరకు తనుచేసిన తప్పును గుర్తించడం జరుగుతుందనీ అన్నారు.

ప్రభుత్వం ఎంతో డబ్బు వెచ్చించి మన సైన్యాలకు ఆధునాతన ఆయుధాలు సమకూర్చిపెట్టిందనీ, భారతదేశ సరిహద్దుల్లో కొండలపైన, మైదానాల్లోను జాగ్రత్త వహించవలసిందిగా సైనికులకు ఆదేశాలు యిచ్చిందని చెప్పారు. దురాక్రమణదారు ఎవరైనా తిప్పికొట్టడానికి మన సైన్యాలు నేడు సన్నద్ధంగా వున్నాయన్నారు.

బెంగాల్ లో భారతీయ క్రాంతిదళ్ ప్రధాన కార్యదర్శి

కలకత్తా, అక్టోబరు 29

భారతీయ క్రాంతిదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. కె. కుంటే నేడు బెంగాల్ రాజకీయ పరిస్థితిని బంగ్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీఅజయకుమార్ ముఖర్జీ. రాష్ట్ర పరిశ్రమలమంత్రి తదితరులు హాజరైనారు.

శ్రీ కుంటే. బంగ్లా కాంగ్రెస్‌నుండి విడిపోయినవారిని కలసి మాట్లాడారు.

తాను "టైమ్స్ ఆఫ్ ఇండియా" డైరెక్టర్ల సమావేశానికివచ్చినట్లు తరువాత పత్రికా విలేకరులగోష్టిలో శ్రీ కుంటే చెప్పారు. మరి యొక ప్రశ్నకు సమాధానంగా శ్రీ కుంటే భారతీయ క్రాంతిదళ్‌శాఖను యింతవరకు రాష్ట్రంలో ఏర్పాటు చేయలేదని చెప్పారు.

పోప్ పాల్ కు స్వల్ప అనారోగ్యం

వాటికన్ పట్టణం అక్టోబరు 29

పోప్‌పాల్‌కు నిన్న రాత్రి మరలా జ్వరం రావటంతో నేడు పాల్గొనవలసిన ఒక ముఖ్యమైన కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు.

ఆయన వయస్సు 70 సంవత్సరాలు. ఆయన మూత్ర పిండాలకు సంబంధించిన ఒక జబ్బుతో గత కొన్ని నెలలుగా బాధపడుతున్నారు, నవంబరు మొదటి రెండు వారాలలో ఆయనకు శస్త్రచికిత్స జరుగ గలదని వాటికన్ వర్గాల ద్వారా విశ్వాసనీయంగా తెలియ వస్తోంది. నిన్న రాత్రి జ్వరం తగలడంతో పూర్తి విశ్రాంతి తీసుకోవలసిందిగా పోప్‌పాల్ వైద్యుడు సలహా ఇచ్చారు.

ఆసియా చలన చిత్రోత్సవాలలో యాదేఁకు బహుమతి

ఫ్రాంక్‌ఫర్ట్ పశ్చిమ జర్మనీ. అక్టోబరు 29

ఇక్కడ జరిగిన ఆసియా చలన చిత్రోత్సవాలలో భారతీయ హిందీ చిత్రం యాదేఁ (స్మృతులు) గ్రాండ్‌ప్రిక్స్ బహుమతిని సాధించింది.

ఈ పోటీలో 15 ఆసియాదేశాలు పాల్గొన్నాయి. 22 ఫీచర్ చిత్రాలు, 22 పొట్టిచిత్రాలు పోటీకి వచ్చినవి. వీటిలో భారత్ 5 ఫీచర్ చిత్రాలు 4 పొట్టిచిత్రాలు పంపింది.

'యాదేఁ' ప్రత్యేక ప్రయోగాత్మక చిత్రం. ఇందులో సునీల్‌దత్ ఏకపాత్రాభినయం మాత్రమేఉంటుంది. ఈ చిత్రానికి ఇప్పటికే గణనీయమైన అంతర్జాతీయఖ్యాతి విమర్శ లభించినాయి.

సోవియట్‌కుచెందిన ఉజ్బెకిస్తాన్. కిర్గిస్తాన్ రాజ్యాలకు ద్వితీయ, తృతీయస్థానాలు లభించాయి. ఇరాన్ పొట్టిచిత్రానికి ప్రత్యేక బహుమతి లభించింది.

కర్నూల్ ప్రెస్ కార్మిక ఆందోళన

విశాలాంధ్ర కార్మికుల సంఘీభావం

విజయవాడ, అక్టోబరు 28

ఈరోజు సాయంత్రం విశాలాంధ్ర ప్రెస్‌వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం పి. కనకయ్యగారి అధ్యక్షతను జరుపబడింది.

కర్నూలు గవర్నమెంటు ప్రెస్‌లోని యిద్దరు కార్మికులను అక్రమ కారణాంతో ప్రెస్ అధికారు డిస్‌మిస్ చేయడం సరియైన పద్ధతికాదని. బేషరతుగా వారిని పనిలో పెట్టుకోవల్సిందిగా కోరుతూ. ప్రెస్‌మేనేజిమెంటు నిరంకుశ విధానాలను ఖండించుచూ రాష్ట్రంలోని ప్రెస్‌కార్మికుల సంస్థలు ఆందోళన చేయవలసినదిగా కార్యదర్శి శ్రీ గుడివాడ సుబ్బారావు ప్రసంగించారు.

బియ్యం కోటా హెచ్చింపు

కమ్యూనిస్టు నాయకుల ఉపవాసదీక్ష విరమణ

జోర్హాట్, అక్టోబరు 28

నాలుగురోజులనుండిఉపవాసదీక్ష చేస్తున్న 12 మంది కమ్యూనిస్టు నాయకులు, 42 మంది విద్యార్థులు గతరాత్రి తమ ఉపవాస దీక్షను విరమించారు,

బియ్యం కోటా పెంచవలసిందిగా ఇక్కడి విద్యార్థులు. కమ్యూనిస్టు నాయకులు నాలుగు రోజులుగా ఆందోళన ప్రారంభించిన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

అధికారులు తమ కోరిక మన్నించినందున ఉపవాసదీక్ష విరమించినట్లు వారు తెలియజేశారు.

కేరళ, మద్రాసు ముఖ్యమంత్రులకు క్రాంతిదళ్ ఆహ్వానం

ఇండోర్ మహాసభలో పాల్గొనవలసిందిగా

న్యూఢిల్లీ. (ఐ.పి.ఎ.) అక్టోబరు 29

ఇండోర్‌లో జరుగబోయే భారతీయ క్రాంతిదళ్ మహాసభలో పాల్గొనవలసిందిగా మద్రాసు. కేరళ ముఖ్యమంత్రులను భారతీయ క్రాంతిదళ్ కార్యనిర్వాహకవర్గం ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

ఈ మహాసభ సందర్భంలో ప్రచురింపబడుతున్న సావనీర్‌లో ప్రచురించటానికి శ్రీ నంబూద్రిపాద్ ఒక వ్యాసాన్ని కార్యనిర్వాహక సంఘానికి పంపినట్లు తెలుస్తున్నది. ఈ వ్యాసంలో కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వం ఎదుర్కొంటున్న చిక్కులను గురించి ప్రస్తావించినట్లు తెలుస్తున్నది. మద్రాసు ముఖ్యమంత్రి మాత్రం ఒక సందేశాన్ని పంపటానికి అంగీకరించారు.

పంజాబ్, హర్యానా. బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాల ముఖ్యమంత్రులు ఈ మహాసభలో పాల్గొంటారు, అయితే మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మాత్రం ఇంకా ఏ అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు

ప్రధానితో మిశ్రా భేటి

పార్టీ నాయకత్వానికి రాజీనామా ఇచ్చిన తర్వాత

జబల్‌పూర్. అక్టోబరు 29

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి శ్రీ డి. పి. మిశ్రా రాజీనామా లేఖను విడుదలచేసిన కొద్దిసేపటికే ఆయన ప్రధానిని కలుసుకున్నారు.

మధ్యప్రదేశ్ శాసనసభ కాంగ్రెసుపార్టీలోని అత్యధిక సంఖ్యాకుల వాంఛలకు అనుగుణంగా మిశ్రా తన నాయకత్వానికి రాజీనామా యిచ్చినందుకు తాము హర్షం తెలియచేస్తున్నామని మాజీమంత్రి శ్రీ శ్యామచరణ్ శుక్లా తెలియజేశారు. శుక్లా మిశ్రా వ్యతిరేకముఠా నాయకుడు.

మిశ్రా రాజీనామా అనంతరం, ఇందిరాగాంధీని శుక్లా కూడా కలుసుకున్నారు.

కాంగ్రెసు శాసనసభా పార్టీ నుండి బయటికి వెళ్ళిపోయిన వారిని తిరిగి పార్టీలోకి తీసుకు రావటం విషయంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ సింగ్‌తో కలిసి తాను ఎట్టి ప్రయత్నం చెయ్యడంలేదని శుక్లా పత్రికా విలేకరులలో చెప్పారు.

స్విట్జర్లాండులో ఎన్నికలు పూర్తి

బెర్నే, స్విట్జర్లాండు అక్టోబరు 29

స్విట్జర్లెండు పార్లమెంటు దిగువ సభ జాతీయ సమితికి 200 మంది ప్రతినిధులను ఎన్నుకొనటానికి నేడు ఎన్నికలు జరిగాయి. పోలింగ్ పూర్తయింది.

ఈ ప్రతినిధులు నాల్గుసంవత్సరాలపాటు అధికారంలో ఉంటారు.

ప్రస్తుతం పరిపాలిస్తున్న నాలుగుపక్షాల ఐక్యసంఘటన ప్రభుత్వం కొనసాగుతుందనీ ఈసార్వత్రిక ఎన్నికల పరిణామం అందుకు వ్యతిరేకంగా ఉండదనీ తెలుస్తోంది.

గిరిజన ప్రాంతంలో విల్లంబులపై నిషేధం

దుమ్కా (బీహార్) అక్టోబరు 29

సంతాల్ పరగణాలజిల్లాలోని గిరిజన ప్రాంతంలో విల్లంబులు తదితర ఆయుధ ధారణను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గిరిజనులు విల్లంబుల సాయంతో ఇతరుల పంటలను బలవంతంగా కాజేస్తున్నారని ప్రభుత్వం తెలియజేసింది. గిరిజనులను ఈ చర్యలకు స్థానిక కమ్యూనిస్టు పార్టీ ప్రోత్సాహిస్తోందని ప్రభుత్వం ఆరోపించింది.

ఈ సందర్భంలో ముగ్గురు కమ్యూనిస్టు నాయకులపై అరెస్టు వారెంటు జారీచేసినట్లు తెలియవచ్చింది.

పండరిపురికి అదనం రైళ్ళు

హైదరాబాద్, అక్టోబరు 29

పండరిపురం యాత్రికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే అదనంగా కొన్ని రైళ్లను నడిపిస్తోంది. ఈ ఉత్సవం నవంబర్ 9 నుండి 18 వ తేదీ వరకు జరుగుతుంది.

పండరిపురం, లాతూర్, బార్సీ, మిర్జా స్టేషన్లలో 24 గంటలు ప్రయాణీకులకు రైలు టికెట్లు అమ్మే ఏర్పాట్లు చేశారు.

పాకిస్థాన్ లో పెద్ద ఎత్తున ఆదాయపు పన్ను బకాయిలు

కలకత్తా, (ఐ. పి. ఎ) అక్టోబరు 29

పాకిస్తాన్‌లో చాలామంది పెద్ద పారిశ్రామిక వేత్తలు తమ ఆదాయపు పన్నును చెల్లించటంలేదని పాకిస్తాన్ ఆర్థిక మంత్రి ప్రకటించినట్లు ఢక్కానుండి వెలువడుతున్న ఒక బెంగాలీ పత్రిక ప్రచురించింది.

పాకిస్తాన్ ఆర్థికమంత్రి ఇటీవల రేడియో ప్రసంగంలో, ఆదాయపుపన్ను చెల్లించని వారిపైన ప్రభుత్వం తీవ్రమైన చర్యలను తీసుకోవాలని అనుకుంటున్నదని ప్రకటించారు.

ఖమ్మంలో అరాచకశక్తుల దుండగాలు

విద్యార్థుల సమ్మెకు అంటగట్టేందుకు యత్నం

ఖమ్మం, అక్టోబరు 29

స్కూలు ఫీజుల హెచ్చింపును నిరసనగా ఖమ్మం పట్టణంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు 27 వ తేదీ నుండి నిరవధిక సమ్మెను ప్రశాంతంగా కొనసాగిస్తున్నారు.

అక్టోబరు 27వ తేదీన విద్యార్థులు ప్రశాంతంగా ఊరేగింపు ప్రదర్శన జరుపుతుండగా అరాచక శక్తులకు చెందిన కొందరు దుండగులు ఇదే సమయంలో పట్టణంలో అల్లకల్లోలం ప్రారంభించారు. సంఘం హోటల్ 'శ్రీనివాస వస్త్రాలయం' తదితర షాపుల పైబడి అద్దాలు ట్యూబ్‌లైట్లు పగులగొట్టారని తెలుస్తోంది 3 ఆర్. టి. సి బస్సులు 2 లారీలు ఒక జీపుపై రాళ్లు రువ్వారు. విద్యుత్ ఛీఫ్ ఇంజనీరు కారుపై గూడా రాళ్లురువ్వారు. ఈ సందర్భంలో 5 గురు పోలీసులకు ఇద్దరు పోలీసు అధికార్లకు దెబ్బలు తగిలినవి. ఈ అరాచకానికి విద్యార్థులే కారణమని 8 మంది విద్యార్థులను పోలీసులు నిర్బంధించారు, కాని సాయంత్రం అది నిరాధారమని తేలడంతో వదలిపెట్టారు. 27 వ తేదీ నుండి నవంబరు 2 వ తేదీ మధ్యాహ్నం వరకు పట్టణంలో 144 వ సెక్షను విధించడమైనది.

ఈ సమ్మెలో గోకినేపల్లి కొండపల్లి మాణిక్‌పురం, లెబ్బవరం, వైరా ఇంకా అనేక ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారు.

పట్టణంలోని వివిధ సెంటర్లలో సైనిక, పోలీసు బలగాలు ఉంచబడినాయి. అధికార్లు పట్టణమంతా తిరుగుతున్నారు.

పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సంఘీభావం

న్యాయమైన కోర్కెలకై పోరాటం సాగిస్తోన్న మల్టీపర్పస్ స్కూలు విద్యార్థుల సమ్మెపట్ల ఖమ్మం పట్టణవిద్యార్థి ఫెడరేషన్ సానుభూతిని ప్రకటిస్తోంది. సమ్మెను ఐక్యతతో జయప్రదంగా శాంతియుతంగా కొనసాగించాల్సిందని విద్యార్థు లందరకు విజ్ఞప్తి చేస్తోంది.

“మనోహరమైన మరణం” నోబుల్ బహుమతికి ఆంగ్ల రచయిత [illegible]

సిడ్నీ, అక్టోబరు [illegible]

సాహిత్య రంగంలో 'నోబుల్ బహుమతి'ని పొందటం రచయితకు 'మనోహరమైన మరణంగా' ప్రఖ్యాత ఆంగ్లకవి రాబర్ట్ గ్రేవ్స్ వర్ణించాడు.

నోబుల్ బహుమతి పొందిన [illegible], తరువాత చదవదగిన సాహిత్యాన్ని వ్రాయలేదని ఆయన అన్నారు.

ఇక్కడ ఒక రేడియో కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఆయన, నోబుల్ బహుమతి రానందుకు సంతోషిస్తున్నానని కూడా అన్నారు.

చిత్తలూరు గ్రామ కమ్యూనిస్టు మహాసభ

చిత్తలూరు, అక్టోబరు 28

నల్లగొండ తాలూకా చిత్తలూరు గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ నేడు జరిగింది. నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ ధర్మభిక్షం హాజరైనారు. శ్రీ బి. రంగారావు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సమావేశంలో శ్రీ ధర్మభిక్షం దేశంలోని రాజకీయ పరిస్థితిని వివరించారు.

కూలిసంఘం యాత్రకు 25 మందిని పంపుటకు ఈ సభ నిశ్చయించింది. విశాలాంధ్రకు మూడునెలల చందా కట్టుటకు నిర్ణయించారు.

వరంగల్ మహబూబాబాద్ జిల్లాలలో సమ్మె

వరంగల్‌జిల్లా, మహబూబాబాద్‌జిల్లా పరిషత్ హైస్కూళ్ళ విద్యార్థులు ఫీజుల హెచ్చింపు నిరసనగా ఈ నెల 27వతేదీ నుండి సమ్మెను శాంతియుతంగా కొనసాగిస్తున్నారు.



ఏషియన్ పెయింట్స్
ట్రాక్టర్ సింథెటిక్
వాషబుల్ డిస్టెంపర్
• సులభంగా కడుగదగినది
• మన్నికైన సొగసగు మసకైన ముగింపు
• 30 ముదురు మరియు లేత రంగులలో గలదు
• రోలర్‌తోగాని లేక బ్రష్‌తోగాని పూయవచ్చును
• గోడలకు, ఇటుక కట్టడములకు, కాంక్రీట్ మరియు ఎస్‌బెస్టస్ ఉపరితలములకు దివ్యమైనది
సులభంగా కడుగదగినది

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొటగడ్డ రాజగోపాలరావు. ప్రధాన సంపాదకులు: ఏటుకూరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.